WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం, జూన్ 1, 2024 | సంపుటి - 20 | సంచిక 261 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## గోవుల గోస ఘోరం ఎట్టకేలకు తీరం

- ఆనిమల్ అక్రమ రవాణాలో ఓ ప్రజా ప్రతినిధి పైరవీ
- మానవత్వం మరిచి మాఫియాకు మద్దతు

02



**రామగుండం, మే 31 (నినాదం):**

ప్రజలతోపాటు తన పరిధిలోని జీవమున్న ప్రతీ పాణికీ రక్షణగా నిలవాల్సిన ఓ ప్రజాప్రతినిధి పూర్తి బాధ్యతను విస్మరించారు. హిందువులు దేవతగా పూజించే గోవుల ప్రాణాల పట్ల అత్యంత కర్కషంగా వ్యవహరించారు. సంరక్షించిన గోవులను తిరిగి భక్షకుల చేతికి అప్పగించేందుకు సర్వశక్తుల్ని ఒడ్డారు.

# ప్రాణదాతలకు పైసల రోగం



## భయమే పెట్టుబడిగా పెద్దాస్పత్రులు

## తక్కువ ఖర్చు పేరిట ఆర్ఎంపిలు

- వైద్యం పేరిట ఇష్టారాజ్యం
- ఫక్తు వ్యాపారంగా మారిన సేవా రంగం
- గల్లీ గల్లీకో సంచి డాక్టర్
- టీఎస్ఎంసీ, ఎన్ఎంసీ దాడుల్లో విస్తుపోయే నిజాలు..

కనిపించే దేవుడిగా ప్రజలందరూ కొలిచే వైద్యులకు పైసల రోగం పట్టుకుంది. ఆర్ఎంపి మొదలుకొని ఎండి స్థాయి వైద్యుల వరకు కూడా ఎంత సంపాదించాలని ధ్యేయం తోనే వైద్యం చేస్తున్నట్లు తెలుస్తున్నది. అత్యవసర వైద్యం పేరిట రోగుల కుటుంబీకుల భయమే పెట్టుబడిగా పెద్దాస్పత్రులను నిర్వహిస్తుండగా.., తక్కువ ఖర్చు పేరిట ఆర్ఎంపీలు పెద్ద వైద్యం కూడా చేస్తున్నారు. పాతికేళ్ల క్రితం ఇలాగే మెడికల్ వ్యవస్థపై అప్పటి అధికారులు కొరడా ఝులిపించి ప్రక్షాళన చేశారు. ఆ తర్వాత ఇప్పటివరకు ఇలాంటి ప్రక్షాళనలు జరగలేదు. గడిచిన పదేళ్లలో గల్లీ గల్లీ కో సంచి వైద్యుడు పుట్టుకొచ్చి, ఇల్లిల్లూ తిరుగుతూ ఇష్టారీతిన ఇంజక్షన్ లు వేస్తూ యాంటీబయటిక్ గోలీలతో పాటు గైనకాలజిస్ట్ లు ఇచ్చే మందులు కూడా ఇస్తూ సంపాదనే ధ్యేయంగా బతుకుతున్నారు. కొన్ని రోజులు గా ఎన్ ఎం సి, టి ఎస్ ఎం సి ఆధ్వర్యంలో వీరిపై దాడులు జరుగుతున్న క్రమంలో విస్తుపోయే నిజాలు బయటికి వస్తున్నాయి. ఎలాంటి అర్హత లేని ఆర్ఎంపీలు డెలివరీ లు చేస్తుండగా, నకిలీలు కొంతమంది ఏకంగా ఎంబిబిఎస్ ఎండి బోర్డులు సైతం తగిలించుకున్నారు. పెద్ద పెద్ద ఆసుపత్రులు నిర్వహిస్తూ రోగుల జేబులు ఖాళీ చేస్తున్నారు. ప్రాణదాతలకు పట్టిన ఈ పైసల రోగం పై ప్రత్యేక కథనాలు నేటి నుండి.. మన నినాదం లో...

### సంచి వైద్యుల వల్లనే...

ఇల్లిల్లూ తిరిగి వైద్యం పేరిట ఇంజక్షన్లు, గోళీలు ఇస్తున్న సంచి వైద్యుల వల్ల అధిక శాతం పరిస్థితి అదుపు తప్పిందని తెలుస్తున్నది. ఏ మాత్రం శుభ్రత లేని బ్యాగులలో మందులు, సెలైన్లు, టానిక్కులు వేసుకొని ఊళ్ళలో తిరుగుతూ మహిళలకు, పిల్లలకు అందిస్తున్నారని, ఇది చాలా ప్రమాదకరమని వైద్యాధికారులు అంటున్నారు. ఇంటి వద్దకే ఆర్ఎంపీలు వచ్చి చవకగా వైద్యం చేస్తున్నారంటూ ప్రజలు వారిచ్చిన నాసిరకం మందులు వాడుతున్నారని, దీంతో ఆరోగ్యం చాలా వరకు దెబ్బతిని పెద్దాస్పత్రులకు వచ్చేసరికి తీవ్ర అనారోగ్యం పాలవుతున్నారని వారు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా బ్యాగులలో సెలైన్లు పెట్టుకొని ఐ వి సెట్ లు కూడా నాసిరకం వాడుతూ డబ్బులు దండుకుంటున్నారని అధికారులు గుర్తించారు. వీరిని జైలుకు పంపడం ఖాయమని వారు అంటున్నారు. కాగా గ్రామాల్లో షటర్లు తీసుకుని ప్రాథమిక వైద్యం చేసుకుంటూ జీవనం సాగించే కొంతమంది ఆర్ఎంపీలు వారి పరిధి మేరకే వైద్యం చేస్తున్నారని అధికారులు గుర్తించారు. ఇదిలా ఉండగా..., బ్యాగులు పట్టుకొని తిరిగే వారిని 'నినాదం' ప్రశ్నించగా, స్థానిక సంఘాల నాయకులకు తాము డబ్బులు ఇచ్చామని, అందుకే ఇలా తిరుగుతూ వైద్యం చేస్తున్నామని చెప్పడం కోసం కొసమెరుపు.

దుస్స శివప్రసాద్
(నినాదం స్టేట్‌బ్యూరో)

తెలంగాణ వ్యాప్తంగా టీఎస్ఎంసీ, ఎన్ఎంసీ చేస్తున్న దాడులు భయంకర నిజాలను బయటపెడుతున్నాయి. ఏమాత్రం అర్హత లేకుండా డాక్టర్ల పేరిట పలువురు వ్యక్తులు ప్రజలకు ఇష్టారీతిన వైద్యం చేస్తున్నారు. గ్రామాల్లో ప్రాణదాతలుగా ముద్రపడ్డ ఆర్ఎంపీలు ప్రాథమిక చికిత్స పక్కనపెట్టి శస్త్ర చికిత్సలు సైతం చేస్తున్నట్టు వెల్లడవుతున్నది. రాష్ట్రవ్యాప్తంగా ఎంతమంది ఆర్ఎంపీలు ఉన్నారో ఎవరికీ తెలియదు. ఇదే అదునుగా ప్రతి ఒక్కరు ఆర్ఎంపీ పేరిట గ్రామాలలో వైద్యం అందిస్తున్నారు. నొప్పి నివారణ ఇంజక్షన్లు, మాత్రలు పెద్ద సంఖ్యలో అందిస్తున్నారు.



గ్రామాలు, పట్టణాలలోని మహిళలే ధ్యేయంగా ఆర్ఎంపి ల పేరిట ఇల్లిల్లూ తిరుగుతూ వైద్యం చేస్తున్నారు. ఒకానొక సందర్భంలో గర్భవిచ్ఛితిమాత్రలు సైతం ఇస్తున్నట్లు తెలుస్తుంది. ఇక కొంతమంది ఆసుపత్రి నిర్వాహకులతో చేతులు కలిపి ఇండ్ల వద్దనే గర్భిణీ లకు డెలివరీలు కూడా చేస్తున్నట్లు సమాచారం. ఆర్ఎంపీలకు తోడు కొంతమంది ప్రముఖులు ఎంబిబిఎస్, ఎండి ల పేరిట ఆసుపత్రులు నెలకొల్పి నడుపుతున్నారు. ఒక్క హైదరాబాదులోనే వేల సంఖ్యలో ఆసుపత్రులు ఉన్నాయి.

2లో..

## నేటితో ముగియనున్న కేజ్రీవాల్ బెయిల్

02

మళ్లీ జైలుకు వెళుతున్నా

వీడియో విడుదల చేసిన కేజ్రీ



## నేటి సాయంత్రం 6.30 తరవాతే ఎగ్జిట్ పోల్స్

కీలక ఆదేశాలు జారీ చేసిన ఎన్నికల సంఘం

02

**న్యూఢిల్లీ, నినాదం:**

దేశవ్యాప్తంగా శనివారం వెలువడబోయే ఎగ్జిట్ పోల్స్ అంచనాలపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఈ తరుణంలో శుక్రవారం సాయంత్రం కేంద్ర ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు జారీ చేసింది. నేటితో లోక్‌సభ ఎన్నికల చివరిదశ పోలింగ్ ముగియనుంది. దీంతో శనివారం సాయంత్రం ఎగ్జిట్ పోల్స్ వెలువడాల్సి ఉంది. అయితే.. నిర్ణీత సమయం కంటే ముందు ఫలితాలను ఇవ్వకూడదని ఈసీ తాజాగా ఆదేశాలు విడుదల చేసింది. జూన్ 1వ తేదీ శనివారం సాయంత్రం 6:30 తరువాతే ఎగ్జిట్ పోల్స్ విడుదల చేయాలని తెలిపింది.

## అట్టహాసంగా దశాబ్ది వేడుకల ఏర్పాట్లు

2లో..

- ట్యాంక్‌బండ్, పరేడ్ గ్రౌండ్స్‌లో ముమ్మరంగా పనులు
- నేటి సాయంత్రమే ట్యాంక్‌బండ్‌పై ఫుడ్ కోర్టులు
- అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించిన సిఎస్

## నిరుద్యోగ యువతకు ఆర్టీసీ ఆఫర్

ఐటిఐల్లో శిక్షణ..

ఆ తరవాత ఉద్యోగాలు




2లో..

## ఎసిబి వలలో లంచావతారులు

### నలుగురు నీటిపారుదల శాఖ అధికారుల అరెస్ట్

ఓ అధికారి కోసం రాత్రంతా గాలించి పట్టివేత

**హైదరాబాద్, నినాదం:**




నీటిపారుదల శాఖలో నలుగురు అధికారులు అవినీతి నిరోధక శాఖకు పట్టుబడ్డారు. ఓ దస్త్రం ఆమోదానికి సంబంధించి రంగారెడ్డి జిల్లా ఎస్ఈ కార్యాలయంలో రూ.లక్ష లంచం తీసుకుంటుండగా రంగారెడ్డి జిల్లా ఈఈ భన్సీలాల్, ఏఈలు కార్తీక్, నిఖేశ్‌లను అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఇదే సమయంలో లంచం డిమాండ్‌కు సంబంధించి కీలక అధికారి ఒకరు త్రుటిలో తప్పించుకోవడంతో అర్ధరాత్రి వరకు హైడ్రామా కొనసాగింది.

తరువాయి 2లో..



# ఢిల్లీలో నీటి సంక్షోభం..

## నీటిపై పడిన ఎండల ప్రభావం

- నీటి చుక్కను ఒడిసి పట్టుకోవడానికి నానాప్రయత్నాలు
- వాటర్ ట్యాంకులపై ఎగబడుతున్న జనం
- సుప్రీంకోర్టు తలుపు తట్టిన కేజ్రీవాల్ సర్కార్
- హర్యానా, యూపీ ప్రభుత్వాల నుండి అదనపు నీళ్లకై ప్రయత్నం
- చేతులు జోడించి ఇరురాష్ట్రాలకు సీఎం అభ్యర్థన

**న్యూఢిల్లీ, నినాదం:**

నీటి కోసం యుద్ధాలు మొదలవుతున్నాయా? భవిష్యత్తులో నీటి కోసం యుద్ధాలు తప్పవని చాలా మంది మేధావులు చెప్పారు. ఇప్పటికే ఆఫ్రికాను వాటర్ క్రైసిస్ వెంటాడుతోంది. ఇదంతా ఇప్పట్లో కాదని దేశంలోని పలు ప్రభుత్వాలు లైట్‌గా తీసుకున్నాయి. మేధావులు చేసిన హెచ్చరికలను పెద్దగా పట్టించుకోలేదు. దాని ఫలితమే.. నిన్న కోల్‌కత్తా, బెంగళూరు.. నేడు ఢిల్లీ. ఉత్తరాదిలో ఈసారి ఎండలు ఠాకెత్తించాయి. ఎప్పుడూ లేని విధంగా రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ముఖ్యంగా ఢిల్లీ, హర్యానా, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో 45 డిగ్రీల పైగానే ఉష్ణోగ్రతలు నమోదయ్యాయంటే పరిస్థితి ఏ రేంజ్‌లో ఉందో అర్థమవుతుంది. రోడ్డు మీదకు ప్రజల రాలేక నానావస్థలు పడ్డారు. ఎండల ప్రభావం నీటిపై పడిరది. దేశ రాజధాని ఢిల్లీలో నీటి కొరత తీవ్రమైంది.


తరువాయి 2లో..

# మండిపోతున్న ఎండలు

## తెలంగాణలో 47 డిగ్రీలకు పైనే నమోదు

**హైదరాబాద్, నినాదం:**

తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి. ఒకవైపు మాడు పగిలే ఎండ, వడగాల్పులు.. మరోవైపు చెమటలు కారేలా ఉక్కపోతతో ప్రజలు విలవిలలాడిపోతున్నారు. ఎప్పుడూ లేని విధంగా ఈ సారి రాష్ట్రంలో ఎండలు భగ్గుమంటున్నాయి. రికార్డు స్థాయిలో పగటి పూట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఎండల తీవ్రత కారణంగా జనాలు ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే హడలిపోతున్నారు. దీంతో ప్రధాన రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. పగటి పూట జన సంచారం తగ్గింది. అత్యవసరం అయితే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావొద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు. పగటి పూట బయటకు రావాల్సి వస్తే.. వడదెబ్బకు గురి కాకుండా కచ్చితంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. మంచిర్యాల జిల్లా భీమారంలో, పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్‌లో 47.1 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గరిమెలపాడు, మంచిర్యాల జిల్లా నస్పూర్‌లో 46.9 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కాగా.. నల్గొండ జిల్లా కేతెపల్లి, ఖమ్మం జిల్లా ఖానాపూర్ హవేలీలో 46.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. పలు జిల్లాల్లోని చాలా ప్రాంతాల్లో 46 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.



## ఉత్తరప్రదేశ్‌లో విపరీతమైన వేడి

02

- వేడి ధాటికి పేలుతున్న ట్రాన్స్ ఫార్మర్లు
- వడగాలులకు రెండ్రోజుల్లో 166మంది మృతి




# ప్రాణదాతలకు పైసల రోగం

(మొదటిపేజీ తరువాయి)

## ఎందుకీ దాడులు..

ఎన్ఎంసి, టిఎస్ఎంసి వారు మూడు రోజులు చేసిన దాడులలో దాదాపు 100కు పైగా నకిలీ వైద్యుల నిర్వహిస్తున్న ఆసుపత్రులు ఉన్నట్లు వెల్లడైంది. చాలామంది నర్సింగ్ హోములు, స్పెషలిస్ట్ ఆసుపత్రులు కూడా నిర్వహిస్తున్నట్లు టి ఎస్ ఎం సి గుర్తించింది ఖచ్చితంగా ఇలాంటి వారందరినీ ఏరేయడమే ధ్యేయంగా జాతీయ మెడికల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహిస్తున్నట్లు టి ఎస్ ఎం సి (తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్) చెబుతున్నది.ఉన్నట్టుండి హఠాత్తుగా ఆసుపత్రులపై, ఆర్ఎంపీ లపై దాడులు ఎందుకు జరుగుతున్నాయనేదానిపై టి ఎస్ ఎం సి అధికారులు మీడియాకు కొన్ని వివరాలు అందించారు. కొంతకాలంగా జాతీయ వ్యాప్తంగా ప్రజల యొక్క రోగనిరోధక శక్తి తగ్గుతున్నట్లుగా పరిశీలన లో తేలిందని ఎందుకని సర్వే చేయగా.., ఆస్పత్రులలో, ఇళ్ల వద్ద ప్రతి చిన్న జబ్బుకు సైతం యాంటీబయాటిక్స్ మాత్రలు, ఇంజక్షన్లు ఎక్కువగా వాడుతున్నట్లు కేంద్రం గుర్తించిందని వారు అంటున్నారు. ఇదే పరిస్థితి ఇలాగే కొనసాగితే కొంతకాలం తర్వాత యాంటీబయోటిక్స్ వాడినప్పటికీ ప్రజలు రోగం నుండి కోలుకోలేరని వారు అంటున్నారు. అందుకని సుమోటోగా నేషనల్ మెడికల్ కౌన్సిల్ కొన్ని నిర్ణయాలు తీసుకుందని, ఎన్ఎంసి ఆక్ట్ 34 , ఆక్ట్ 54 ల నిబంధనల ప్రకారం కచ్చితంగా ఖ్వాఖ్స్(నకిలీ వైద్యులు) ను జైలుకు పంపిస్తామని వారు స్పష్టం చేస్తున్నారు. మహిళల ఆరోగ్యం తీవ్ర ప్రమాదంలో ఉందని వారు హెచ్చరిస్తున్నారు. ఇళ్ల వద్ద ఉండే మహిళలు టార్గెట్గా చాలామంది ఇల్లిల్లూ తిరుగుతూ నాసిరకం నొప్పి నివారణ మాత్రలు, ఇతర మాత్రలు ఇస్తూ వారి జీవనాన్ని దెబ్బతీస్తున్నారని వారంటున్నారు.

నెక్స్ట : మార్కెటింగ్ ఏజెంట్లే ఆర్ఎంపీ లు.

# నేటితో ముగియనున్న కేజ్రీవాల్ బెయిల్

మొదటిపేజీ తరువాయి



ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ ఓ వీడియో రిలీజ్‌చేశారు. ఢల్లీ లిక్కర్ కేసులో బెయిల్ మీద బయటకు వచ్చిన ఆయన.. జూన్ రెండో తేదీన సరెండర్ కానున్నట్లు చెప్పారు. మళ్లీ తీహార్ జైలుకు వెళ్లనున్నట్లు పేర్కొన్నారు. లిక్కర్ స్కామ్‌తో లింకున్న మనీ ల్యాండరింగ్ కేసులో కేజ్రీని ఈడీ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అయితే లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో తమ పార్టీ తరఫున ప్రచారం నిర్వహించేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ సుప్రీంలో పిటీషన్ పెట్టుకున్నారు. ఆయనకు 21 రోజుల తాత్కాలిక బెయిల్‌ను సుప్రీం జారీ చేసింది. ఆ బెయిల్ గడువు జూన్ ఒకటో తేదీతో ముగియనున్నది.బెయిల్‌ను పొడిగించాలని పెట్టుకున్న అభ్యర్థనను సుప్రీంకోర్టు రిజిస్ట్రీ స్వీకరించలేదు. దీంతో దారులు మూసుకుపోయాయి. దేశాన్ని నియంతృత్వం నుంచి రక్షించేందుకు మళ్లీ జైలుకు వెళ్లనున్నట్లు కేజ్రీవాల్ వెల్లడిరచారు. మళ్లీ జైలుకు వెళ్తే తనను ఎన్ని రోజులు బంధిస్తారో తెలియదన్నారు. జైలులో ఉన్నప్పుడు తనను ఎన్నో విధాలుగా వేధించినట్లు ఆరోపించారు. తనకు మెడిసిన్ ఇవ్వడం ఆపేశారన్నారు. జైలుకు వెళ్లేముందు తన బరువు 70 కేజీలు అని, ఇప్పుడు 64 కేజీలకు చేరుకున్నట్లు వెల్లడిరచాడు. జైలు నుంచి రిలీజైన తర్వాత కూడా ఇంకా బరువు పెరగలేదన్నాడు. తమ సర్కారు అమలు చేస్తున్న అన్ని స్కీమ్‌లు యధాతథంగా ఉంటాయని, మళ్లీ వచ్చిన తర్వాత ప్రతి మహిళకు వెయ్యి ఇస్తానన్నారు.

# నేటి సాయంత్రం 6.30 తరవాతే ఎగ్జిట్ పోల్స్

మొదటిపేజీ తరువాయి

ప్రజా ప్రాతినిధ్య చట్టం సెక్షన్ 126ఏ(1) ప్రకారం నిబంధనలు పాటించాల్సిందేనని తాజా ఆదేశాల్లో ఈసీ పేర్కొంది. లోక్‌సభ ఎన్నికలతో పాటు ఒడిషా, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు,అలాగే దేశవ్యాప్తంగా 12 రాష్ట్రాల్లోని 25 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఉప ఎన్నికలు జరిగాయి. అయితే వీటన్నింటికి ఎగ్జిట్ పోల్స్ ఫలితాలను ఈసీ బ్యాన్ చేసింది. పూర్తి స్థాయిలో అంతటా పోలింగ్ ముగిసిన తర్వాతే వెల్లడిరచాలని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్లకు మార్చి 28వ తేదీ జారీ చేసిన నోటిఫికేషన్‌లో ఈసీ స్పష్టంగా పేర్కొంది.

# ఢిల్లీలో నీటి సంక్షోభం..

మొదటిపేజీ తరువాయి



వీధుల్లోకి వాటర్ ట్యాంకులు వస్తే చాలు నీటి చుక్కను ఒడిసి పట్టుకోవడానికి నానాప్రయత్నాలు చేస్తున్నారు. ఈ సమయంలో ప్రజలు కొట్టుకుంటున్న సందర్భాలు లేక పోలేదు. ప్రస్తుతం ఢల్లీ అంతటా ఇదే పరిస్థితి నెలకొంది. పరిస్థితి గమనించిన ఆప్ సర్కార్, నీటి వృధాను అరికట్టేందుకు చర్యలు చేపట్టింది. ముఖ్యంగా వాహనాలు కడిగితే భారీ మొత్తం జరిమానా వేసేందుకు వెనుకాడ లేదు. నీటిని వాణిజ్యం కోసం ఉపయోగించే ఊరుకునేది లేదని హెచ్చరించింది. ముఖ్యంగా నిర్మాణాలు జరిగే ప్రాంతాలు, వాణిజ్య కేంద్రాలు వంటి ప్రాంతాల్లో అక్రమంగా ఉన్న నీటి కనెక్షన్లను నిలిపివేయాలని ఢల్లీ మంత్రి అధికారులను ఆదేశించారు. ఎండల తీవ్రత కారణంగా ఢల్లీకి హర్యానా నుంచి రావాల్సిన నీటి సరఫరా ఆగిపోవడంతో ఈ సమస్య తలెత్తిందని అధికారులు చెబుతున్నమాట. ఢల్లీలో తలెత్తిన నీటి సంక్షోభంపై కేజ్రీవాల్ సర్కార్ సుప్రీంకోర్టు తలుపు తట్టింది. హర్యానా, యూపీ ప్రభుత్వాలు తమకు అదనపు నీళ్లు కేటాయించేలా ఆదేశాలివ్వాలని అందులో ప్రస్తావించింది. మరోవైపు ప్రస్తుత పరిస్థితిపై సీఎం కేజ్రీవాల్ రియాక్ట్ అయ్యారు. ఎండల కారణంగా ఢల్లీలో విద్యుత్ వినియోగం పెరిగిందని, అయినా ఎక్కడా కొరత లేదన్నారు. అధిక ఎండల కారణంగా నిటి వినియోగం పెరిగింది. సరిహద్దు రాష్ట్రాల నుంచి ఢల్లీకి రావాల్సిన నీటి సరఫరా తగ్గిపోయింది. దీనిపై అందరూ కలిసి నీటి సమస్యను పరిష్కరించుకోవాలని పిలుపు ఇచ్చారు. రాజకీయాలు పక్కనబెట్టి నీటి సమస్య నుంచి ఢల్లీ ప్రజలకు ఉపశమనం కలిగించాలని చేతులు జోడిరచి కోరారు. అందరం కలిసి పనిచేస్తే హస్తిన వాసుల కష్టాలు తగ్గుతాయని పేర్కొన్నారు. గత ఏప్రిల్ నెలలో బెంగుళూరు, కోల్‌కత్తాలో ఇదే పరిస్థితి నెలకొంది. కాస్త వర్షాలు పడడంతో కొంత ఉపశమనం కలిగింది.

# మండిపోతున్న ఎండలు



మొదటిపేజీ తరువాయి

నిర్మల్ జిల్లా బుట్టాపూర్‌లో 46, ఆదిలాబాద్ జిల్లా అర్లీ టీలో 45.7, కొమురం భీం జిల్లా కుంచవెల్లి లో 45.9 డిగ్రీలుగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. జనాలు బయటకు వెళ్లాలంటేనే జంకుతున్నారు. అత్యవసరమైతే తప్ప వెళ్లలేని పరిస్థితి నెలకొంది. జగిత్యాల జిల్లాలో భానుడి ప్రతాపానికి 20 ద్విచక్ర వాహనాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. జగిత్యాల జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్ లో గల ద్విచక్ర వాహన మెకానిక్ అన్వేష్‌కు సంబంధించిన ఇంటి ఆవరణలో ఎండ వేడితో దాదాపుగా 20 ద్విచక్ర వాహనాలు పూర్తిగా దగ్ధం కాగా.. ద్విచక్ర వాహనాలతో పాటు ఇంటిలోని సామాగ్రి మంటల్లో కాలిపోయింది. సుమారు పది లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లింది. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. అధికారులు స్పందించి ఆదుకోవాలని బాధితుడు అన్వేష్ వేడుకుంటున్నారు.

## ఉత్తరప్రదేశ్‌లో విపరీతమైన వేడి వాతావరణం

బులంద్‌షహర్ :

ఉత్తరప్రదేశ్‌లో విపరీతమైన వేడి వాతావరణం నెలకొంది. బులంద్‌షహర్‌లో గురువారం 48 డిగ్రీల సెల్సియస్‌తో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అదే సమయంలో రాష్ట్రంలోని పలు చోట్ల కరెంటు కోతలతో గందరగోళం నెలకొంది. రానున్న వారం రోజుల పాటు ఎండ వేడిమి నుంచి విముక్తి ఉండదని వాతావరణ శాఖ తెలిపింది. గురువారం కరెంటు కోత కారణంగా విద్యుత్ శాఖపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్నో, రaాన్సీ, లఖింపూర్ సహా పలు జిల్లాల్లో ప్రజలు బీభత్సం సృష్టించారు. రాయ్‌బరేలీలో కరెంటు కోతతో వ్యాపారులు ఆందోళనకు దిగారు. అయోధ్య, గోండాలో కూడా అలజడి చెలరేగింది. విద్యుత్ కోతకు గల కారణాలను వినియోగదారులకు తెలియజేయాలని పవర్ కార్పొరేషన్ చైర్మన్ ఆశిష్ గోయల్ అధికారులను ఆదేశించారు. గత రెండు రోజుల్లో యూపీలో వేడి 166 మంది ప్రాణాలను తీసింది. సెంట్రల్ యూపీలో వేడి, వేడిగాలుల కారణంగా 47 మంది చనిపోయారు. సెక్టార్ మేజిస్ట్రేట్, హెడ్ కానిస్టేబుల్, ముగ్గురు రైల్వే కార్మికులు, హోంగార్డు, ఇంజనీర్‌తో సహా వారణాసి, పరిసర జిల్లాల్లో 72 మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రయాగ్‌రాజ్‌లో 11 మంది, కౌశాంబిలో తొమ్మిది మంది, ప్రతాప్‌గఢ్‌లో ఒకరు, గోరఖ్‌పూర్‌లో ఒక బాలికతో సహా ముగ్గురు మరణించారు. అంబేద్కర్ నగర్‌లో నలుగురు, శ్రావస్తి, గోండాలో ఒక్కొక్కరు వడదెబ్బకు మృతి చెందారు. రaాన్సీలో వడదెబ్బ తగిలి ఆరుగురు చనిపోయారు. ఘజియాబాద్‌లో ఒక శిశువుతో సహా నలుగురు, ఆగ్రాలో ముగ్గురు, రాంపూర్, లఖింపూర్ ఖేరీ, పిలిభిత్, షాజహాన్‌పూర్‌లో ఒక్కొక్కరు మరణించారు. అయితే మరణాలపై ప్రభుత్వం నుంచి ఎలాంటి అధికారిక సమాచారం రాలేదు. సహరాన్‌పూర్‌లోని శివాలిక్ కొండల్లో కూడా వేడి ప్రభావం చూపడం ప్రారంభించింది. బెహత్ ప్రాంతంలోని శివాలిక్ కొండలపై ఉన్న అడవిలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. గురువారం రోజంతా అగ్నిప్రమాదం కొనసాగింది. స్థానిక పోలీసులు, అగ్నిమాపక శాఖ సిబ్బంది మంటలను ఆర్పే పనిలో నిమగ్నమై ఉన్నారు. ఘాజీపూర్‌లో ఎండ వేడిమి కారణంగా పవర్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌కు ఎప్పటికప్పుడు నీళ్లు పోస్తూ చల్లబరుస్తున్నారు. ప్రయాగ్‌రాజ్ రైల్వే స్టేషన్ సమీపంలో ట్రాన్స్‌ఫార్మర్‌లో మంటలు చెలరేగాయి. ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవడంతో ఆ ప్రాంతంలో కొన్ని గంటలపాటు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అదే సమయంలో రాష్ట్రంలో వేడిగాలులు వీస్తున్న నేపథ్యంలో ఆసుపత్రుల వైద్యులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. ఆసుపత్రుల్లో శీతలీకరణ ఏర్పాట్లు చేయాలని, వడదెబ్బకు సంబంధించిన అన్ని మందులను సరిపడా నిల్వ ఉంచుకోవాలని సూచనలు చేశారు. వచ్చే ఏడు రోజుల పాటు యూపీలో వేడిగాలులు వీచే అవకాశం లేదని వాతావరణ శాఖ తెలిపింది. ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో నేడు కనిష్ట ఉష్ణోగ్రత 31 డిగ్రీల సెల్సియస్‌గా ఉండి, గరిష్ట ఉష్ణోగ్రత 45 డిగ్రీల సెల్సియస్‌గా ఉండే అవకాశం ఉంది. వారణాసిలో ఈరోజు గరిష్ట ఉష్ణోగ్రత 44 డిగ్రీల సెల్సియస్‌కు చేరుకుంటుంది.



# గోవుల గోస ఘోరం ఎట్టకేలకు తీరం

రామగుండం, మే 31 (నినాదం):

ప్రజలతోపాటు తన పరిధిలోని జీవమున్న ప్రతీ పాణికీ రక్షణగా నిలవాల్సిన ఓ ప్రజాప్రతినిధి పూర్తి బాధ్యతను విస్మరించారు. హిందువులు దేవతగా పూజించే గోవుల ప్రాణాల పట్ల అత్యంత కర్కశంగా వ్యవహరించారు. సంరక్షించిన గోవులను తిరిగి భక్షకుల చేతికి అప్పగించేందుకు సర్వశక్తుల్ని ఒడ్డారు.

జిల్లాలోని బసంత్ నగర్ టోల్ గేట్ వద్ద శుక్రవారం తెల్లవారు జామున పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఆ సమయం లో 67 పశువులతో ఉన్న రెండు డీసీఎం వ్యాన్లను పోలీసులు పట్టుకున్నారు. వీటిలో 14 ఆవులు, ఆరు దూడలు, 40 ఎద్దులు, 3 లేగ దూడలు, 2 గేదెలు కబేళాకు తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. పశువులను తరలిస్తున్న చంద్రపూర్ , వాంకిడి , వరంగల్, కరీంనగర్ లకు చెందిన డ్రైవర్లు ధర్మేంద్ర రతన్కర్, లాలా షేక్, నాగరాజు, ఎండి ఇర్ఫాన్, ఇమ్రాన్లను పోలీసులు పట్టుకున్నారు. పశువులను గోశాలకు పంపినట్టు పోలీసులు తెలిపారు. ఇదిలా ఉంటే శుక్రవారం ఈ కేసు విషయంలో పెద్ద హైడ్రామా సాగినట్లు సమాచారం. ఇదే దందా సాగించే స్థానికుడైన ఓ వ్యక్తి ఓ ప్రజాప్రతినిధిని రంగంలోకి దింపాడు. ఆయన ద్వారా పోలీసు అధికారులను ఇరకాటంలో పెట్టించినట్లు తెలిసింది. ఆకారణంగానే పోలీసులు రాత్రి వరకు ఈ కేసు విషయంలో ఎటు తేల్చుకోలేకపోయారని తెలిసింది. మరోవైపు మత్తు ఇవ్వడం వల్ల అస్వస్థత పాలైన కొన్ని పశువులకు గోశాలకు తరలించిన తరువాత చికిత్స అందించారని సమాచారం.

**కఠిన చట్టాన్ని గోవుల రక్షణ కోసం తీసుకురావాలి**

చట్టాలు ఎన్ని చేసినా గోవులకు రక్షణ లేకుండా పోతుంది. కేంద్ర ప్రభుత్వం మరింత కఠిన చట్టాన్ని గోవుల రక్షణ కోసం తీసుకురావాలి. గోవులను తరలిస్తున్న వారి వెనుక ఉన్న బడా వ్యాపారులను కట్టడి చేయాలి. వారెంతటివారైనా కేసులు నమోదు చేయాలి.

**-గో రక్షణ సమితి విభాగ్ ప్రముఖ్ ఊట్కూరు రాధాకృష్ణారెడ్డి**



# జూనియర్ కాలేజీలకు ముగిసిన సెలవులు

## నేటినుంచి ఇంటర్ తరగతులు పునఃప్రారంభం

హైదరాబాద్:

వేసవి సెలవులు ముగియడంతో జూన్ 1 నుంచి జూనియర్ కాలేజీలు ప్రారంభం కానున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో 2024`25 విద్యాసంవత్సరానికిగాను జూన్ 1 నుంచి ఇంటర్ తరగతులు పునఃప్రారంభం కానున్నాయి. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా మండలి వార్షిక అకడమిక్ క్యాలెండర్‌ను విడుదల చేసింది. వేసవి సెలవుల నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీలకు మార్చి 31 నుంచి సెలవులు ప్రకటించిన సంగతి తెలిసిందే. మే 31తో సెలవులు ముగియనున్నాయి. దీంతో శనివారం నుంచి జూనియర్ కాలేజీల్లో ఇంటర్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ విద్యార్థులకు తరగతులు పునఃప్రారంభం కానున్నాయి. జూనియర్ కాలేజీల పునఃప్రారంభ తేదీ: జూన్ 1గా నిర్ణయించారు. దసరా సెలవులు అక్టోబర్ 10 నుంచి 13 వరకు ఉంటాయి. ఆసరా అనంతరం అక్టోబర్ 13 నుంచి తరగతులు ప్రారంభం అవుతాయి. హాప్ ఇయర్ పరీక్షలు: నవంబర్ 18 నుంచి 23 వరకు జరుగుతాయి. సంక్రాంతి సెలవులు జనవరి 11, 2025 నుంచి జనవరి 16 వరకు ఇస్తారు. సంక్రాంతి సెలవుల అనంతరం జనవరి 17 నుంచి తరగతులు ప్రారంభం అవుతాయి. ప్రీ ఫైనల్ పరీక్షలు వచ్చే జనవరి 20 నుంచి 25 వరకు కొనసాగుతాయి. ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి మొదటి వారంలో, థియరీ పరీక్షలు మార్చి మొదటి వారంలో ప్రారంభం అవుతాయి. 2024`25 విద్యా సంవత్సరానికి చివరి పని దినం మార్చి 29గా నిర్ణయించారు. వేసవి సెలవులు మార్చి 30 నుంచి జూన్ 1, 2025 వరకు కొనసాగుతాయి. ఇంటర్మీడియట్ అడ్వాన్సడ్ సప్లిమెంటరీ పరీక్షలు మే చివరి వారంలో ఉంటాయి.

# నిరుద్యోగ యువతకు ఆర్టీసీ ఆఫర్

హైదరాబాద్:

పెద్దగా చదువు లేకపోవడంతో నిరుద్యోగంతో నానా అవస్థలు పడుతున్న వారి కోసం తాజాగా తెలంగాణ ఆర్టీసీ ఓ గుడ్ న్యూస్ తెలిపింది. ఈ సందర్భంగా తెలంగాణ ఆర్టీసీ ఎండి సజ్జనార్ ఓ కీలక ప్రకటనను చేశారు. హైదరాబాద్, వరంగల్ నగరాలలో ఆర్టీసీ సంస్థ ఐటిఐ కాలేజీలలో యువతకు వివిధ ట్రేడ్లలో శిక్షణ ఇస్తూ వారికి ఉపాధి అవకాశాలను చూపుతోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా మెకానిక్ డీజిల్, వెల్డర్, మోటార్ మెకానిక్ వెహికల్, పెయింటర్ లాంటి వివిధ ట్రేడులలో ప్రవేశం కల్పించబోతున్నారు. ఈ కాలేజీలో ప్రవేశం కోసం జూన్ 10 చివరి తేదీ కానుంది. అంతలోపు దరఖాస్తు చేసుకున్న వారికి తెలంగాణ ఆర్టీసీ ఐటిఐ కాలేజ్లలో శిక్షణ పొందే అవకాశాన్ని కల్పించడం జరుగుతుంది. ఈ ట్రేడ్స్ లో చేరేందుకు అర్హత ఉన్నవారికి ప్రవేశం కల్పిస్తోంది టీజీఎస్ఆర్టీసీ. ఇక శిక్షణ కొరకు వెబ్ సైట్ ను ఉపయోగించి అప్లికేషన్ పెట్టాలి. ఈ కోర్సులలో మోటార్ మెకానిక్ వెహికల్ రెండు సంవత్సరాల వ్యవధి, మెకానిక్ డీజిల్ ఏడాది శిక్షణను కలిగి ఉంటుంది. ఈ రెండు ట్రేడ్స్ చదవాలన్నవారు కచ్చితంగా పదవ తరగతి పాసై ఉండాలి. అలాగే పెయింటింగ్ శిక్షణకు రెండు సంవత్సరాలు, వెల్డింగ్ అయితే ఏడాదికాలం శిక్షణను కలిగి ఉంటుంది. వీటికి కేవలం ఎనిమిదో తరగతి పాస్ అయితే చాలు. ఇందులో కేవలం కొన్ని పరిమిత సీట్లు మాత్రమే ఉంటాయి కాబట్టి అర్హులైన వారు వీటికి దరఖాస్తు తొందరగా చేసుకుంటే మేలు. వీరు శిక్షణ పూర్తి కాగానే ఆర్టీసీలోనే ఉద్యోగాలు పొందుతున్నారు.


# అట్టహాసంగా దశాబ్ది వేడుకల ఏర్పాట్లు

హైదరాబాద్:

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ట్యాంక్‌బండ్‌తో పాటు సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. జూన్2వ తేదీన రాష్ట్ర దశాబ్ది వేడుకలను వైభవంగా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. ఉదయం, సాయంత్రం ఈ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే పోలీసులు రిహార్సల్స్ కూడా చేశారు. ముఖ్య అతిథులు, ప్రజా ప్రతినిధులు, ఆహ్వానితులకు ప్రత్యేక లాంజ్ ఏర్పాటు చేశారు. రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను అట్టహాసంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందని సీఎస్ శాంతి కుమారి అన్నారు. శుక్రవారం సీఎస్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ..జూన్ 1వ తేదీ సాయంత్రం నుంచే ట్యాంక్ బండ్ పై స్టాళ్లను ఏర్పాటు చేస్తామని అన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. జూన్2న రాత్రి 11 వరకు ఉత్సవాలు కొనసాగుతాయని చెప్పారు. 2వ తేదీ సాయంత్రం ఏడు గంటలకు ట్యాంక్ బండ్ పై వెలుగులు విరజిమ్మే క్రాకర్స్, పటాకులు కాల్చుతారని, కార్నివాల్ ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు. ఈ క్రమంలో పరేడ్ గ్రౌండ్ మొత్తం డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్‌లతో ముమ్మర తనిఖీలు చేశారు. ఈ వేడుకల ఏర్పాట్లను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, కలెక్టర్ అనుదీప్, పోలీస్ ఉన్నతాధికారులు పరిశీలించారు. ఆవిర్భావ వేడుకలకు భారీ ఏర్పాట్లు చేస్తున్నామని సీఎస్ శాంతి కుమారి తెలిపారు. జూన్2న ఉదయం 10 గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని సీఎస్ చెప్పారు. ట్యాంక్‌బండ్‌పై 5వేల మందితో ఎ`లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్నామని ప్రజలంతా ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొనాలని సీఎస్ కోరారు. శనివారం సాయంత్రం 5 గంట నుంచి ప్రజలను ట్యాంక్ బండ్‌కు అనుమతిస్తారని తెలిపారు. వేడుకలకు భారీగా ఏర్పాట్లు చేశామని, ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఫైర్‌వర్క్స్, కార్నివాల్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కొత్తగా నియామక పత్రాలు తీసుకున్న వారితో ఓ కార్యక్రమానికి ప్లాన్ చేసినట్లు సీఎస్ శాంతి కుమారి తెలిపారు.

# ఎసిబి వలలో లంచావతారులు

మొదటిపేజీ తరువాయి




ఆయన్ని అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించిన అధికారులు పొద్దుపోయే వరకు సోదాలు కొనసాగించారు. సుమారు 4 గంటలు శ్రమించి నాలుగో వ్యక్తిని ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. నలుగురిని అదుపులోకి తీసుకుని నాంపల్లి ఏసీబీ కార్యాలయానికి తరలించారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం... నీటిపారుదల శాఖ రంగారెడ్డి జిల్లా ఎస్ఈ కార్యాలయం అధికారుల్ని ఓ దస్త్రం ఆమోదం కోసం ఓ వ్యక్తి ఆశ్రయించారు. ఇక్కడే ఈఈగా పని చేస్తున్న భన్సీలాల్, ఏఈలు కార్తీక్, నిఖేశ్ ముగ్గురూ రూ.2.5 లక్షలు లంచం ఇస్తే ఆమోదిస్తామని డిమాండ్ చేసినట్లు తెలిసింది. అంగీకరించిన వ్యక్తి తొలుత రూ.1.5 లక్షలు ముట్టజెప్పారు. ఇంకో రూ.లక్ష ఇవ్వాల్సి ఉంది. దీన్ని గురువారం సాయంత్రం ఈఈ కార్యాలయంలోనే తీసుకుంటామని అధికారులు చెప్పారు. ఈలోపు బాధితుడు ఏసీబీకి ఫిర్యాదు చేయడంతో వారు నిఘా పెట్టారు. నీటిపారుదల శాఖ అధికారులు రాత్రి 8 గంటల సమయంలో రూ.లక్ష లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. ఇదే సమయంలో లంచం తీసుకోవడంలో కీలకపాత్ర పోషించిన అధికారి అప్పుడే అక్కడి నుంచి వెళ్లిపోయారు. సుమారు 4 గంటల పాటు ఆయన ఆచూకీ కోసం శ్రమించిన ఏసీబీ అధికారులు ఎట్టకేలకు పట్టుకున్నారు. అలాగే నాంపల్లిలోని నీటిపారుదల శాఖలో ఏసీబీ సోదాలు ముగిశాయి. నలుగురు నిందితులను అధికారులు అదుపులోకి తీసుకున్నారు. వారిని నాంపల్లి ఏసీబీ కార్యాలయానికి తరలించారు. నాంపల్లిలోని రెడ్‌హిల్స్ ఉన్న నీటిపారుదల శాఖ ఆఫీసులో గురువారం రాత్రి ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో రంగారెడ్డి జిల్లా ఈఈ భన్సీలాల్, ఏఈలు కార్తీక్, నికేశ్‌లు లంచం తీసుకుంటుంగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అదే సమయంలో లంచం డిమాండ్‌కు సంబంధించిన కీలక అధికారి పరారీ కావడంతో అర్ధరాత్రి వరకు హైడ్రామా కొనసాగుతున్నది. రాత్రి నాలుగు గంటలపాటు శ్రమించి నాలుగో వ్యక్తిని అధికారులు పట్టుకున్నారు.

## సంపాదకీయం

# అఖిలపక్షంతో చర్చలు ఎల్లవేళలా అవసరమే!

రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడ్డ తెలంగాణ ప్రభుత్వం గత ఆరు నెలల పనితీరును పరిశీలిస్తే.. ప్రజా స్వామ్యయుతంగా ముందుకు సాగుతున్నదనే చెప్పాలి. కలిసి చర్చించిడం, ఉమ్మడిగా నిర్ణయాలు తీసుకోవడం ఆహ్వానించదగ్గ పరిణామం. తాజాగా తెలంగాణ గీతాన్ని ఆమోదించే క్రమంలోనూ అఖిల పక్షాన్ని పిలిచి, వారితో చర్చించి, వారు ఆమోదించిన తరవాత గీతాన్ని ఆమోదించారు. తెలంగాన అవతరణ దినోత్సవాన జూన్ 2న దీని ఆవిష్కరణ జరుగనుంది.ఇలాంటి నిర్ణయాలు మంచి సంప్రాదాయన్ని తెలియ చేస్తాయి. తెలంగాణ ఏర్పడ్డ తొమ్మిదన్నరేళ్ల కెసిఆర్ పాలనలో అఖిలపక్షాలు లేవు. సంప్రదింపులు లేవు. చర్చలు లేవు. ఏదైనా ఏకపక్ష నిర్ణయాలు... ఫామ్‌హౌజ్ చర్చలు అన్నచందంగా మారింది. ప్రజాస్వా మ్యాన్ని పాతరేసిన కల్వకుంట్ల వారు ఇప్పుడు ప్రజల గురించి మాట్లాడడం ప్రజలు కూడా జీర్ణించుకోలేక పోతున్నారు. అయితే ఎన్నికలు జరగడం.. ఫలితాల్లో ఓ పార్టీ అధికారంలోకి రావడంతో మిగతా ఎన్నికైన వారిని పాలనకు దూరంగా పెట్టడం సరికాదు. వారు కూడా ప్రజలు ఎన్నుకుంటేనే ఎమ్మెల్యేలు, ఎంపిలుగా ఎన్నికయ్యారు. కాబట్టి ప్రభుత్వం తీసుకున్న ప్రతి నిర్ణయాన్ని చర్చించాలి. ప్రజలకు తెలియచేయాలి. ఏకపక్ష నిర్ణయాలు సరికాదని గుర్తించాలి. సిఎం రేవంత్ రెడ్డి కూడా మున్ముందు మరింత పారదర్శకంగా, ప్రజాస్వామ్యయుతంగా నిర్ణయాలు తీసుకుని ఆదర్శ పాలనకు శ్రీకారం చుట్టాలి. దశాబ్ది ఉత్సవాల వేళ అందెశ్రీ గీతాన్ని రాష్ట్ర గీతంగా ఆమోదించడం, అఖిలపక్షంలో చర్చించడం ఆహ్వానించదగ్గ నిర్ణయం. మాజీ సిఎం కెసిఆర్‌ను కూడా ఉత్సవాలకు ఆహ్వానించడం రేవంత్ నాయకత్వంతో పాటు, ఆయన హుందాతనానికి ప్రతీకగా నిలుస్తుంది. ఇక పాలనా పరంగా ఉన్న అనేకానేక సమస్యలను కూడా ప్రజా ప్రతినిధుల, క్షేత్రస్థాయి నాయకులతో చర్చించి నిర్ణయాలు తీసుకుని ప్రజలకు మేలు జరిగేలా చేయాలి. ఏయే అంశాలపై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారో వాటిని ముందుకు చర్చించాలి. తెలంగాణ ఏర్పడ్డ తరవాత గత దశాబ్ద కాలం పరిశీలిస్తే సిఎం కెసిఆర్ కీలక నిర్ణయాలు తీసుకుని ప్రజలకు సంబంధం లేకుండా పాలన చేశారు. దీంతో అప్పులు చేసి తెలంగాణను అథఃపాతాళానికి నెట్టారు. దీనిపై మాట్లాడితే.. తెలంగాణ పరువు తీస్తున్నారని కెటిఆర్, హరీష్ రావులు అంటున్నారు. అప్పులు చేసినట్లు చెబితే తప్పెలా అవుతుందో చెప్పాలి. ప్రధానంగా సాగునీటి రంగంలోనూ, విద్యుత్ రంగంలోనూ కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు చెప్పి, ఆయా రంగాల్లో పెద్ద ఎత్తున అప్పులను చేశారు. ఆర్థిక పరమైన నిర్ణయాల్లో విచ్చలవిడి కారణంగా రాష్ట్రంలో మరిన్ని సమస్యలకు దారితీసింది. ఇప్పుడు అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వానికి గుదిబండగా మారింది. ఈ సమస్యలపై రేవంత్ ప్రత్యేక దృష్టి సారించాల్సి అవసరం ఉంది. ఇక రైతు రుణమాఫీ అన్నది కూడా నిరంతరాయంగా కొనసాగించడం సరికాదు. రైతులకు కావాల్సింది మాఫీలు కాదు.. పంటలు పండగానే కొనుగోలుచేసి వారు రోడ్డెక్కకుండా చేయగలగాలి. విత్తనాలు, ఎరువుల అందుబాటులో ఉంచాలి. ఏ పొలంలో ఏ పంట వేయాలన్నది క్షేత్రస్థాయిలో వ్యవసాయాధికారుల ద్వారా చెప్పించాలి. అదేపనిగా వరి వేయడం కాకుండా డిమాండ్ ఉన్న పంటలను పండిరచేలా..వాటిని కొనుగోలు చేస్తామన్న భరోసాను రైతులకు కలిగించాలి. మార్కెట్ యార్డులు, రైతు సంఘాలను బలోపేతం చేయాలి. కెసిఆర్ హయాంలో రైతుబంధు సమితి నేతలు ఏనాడూ క్షేత్రస్థాయిలోకి వెళ్లి రైతుల సమస్యలపై ఆరా తీయలేదు. అలాకాకుండా రైతులు ఏం కోరుకుంటున్నారో చేయగలగాలి. పత్తివిత్తనాల కోసం ఆదిలాబాద్‌లో రైతులు చేస్తున్న ధర్నాలను సీరియస్‌గా తీసుకుని అక్కడి నేతలు నేరుగా వెళ్లి పరిష్కరించే చొరవ చూపాలి. ఉత్సవ విగ్రహం లాంటి నేతలను పక్కన పెట్టాలి. అలాగే ఉచిత విద్యుత్‌పైనా నియంత్రణ ఉండాలి.వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టి విద్యుత్ వినియోగాన్ని అంచనా వేయాలి. అలాగే వ్యవసాయా నికి నిజంగానే ఎంత కరెంట్ అవసరమో అంతే ఉచితంగా ఇవ్వాలి. దుబారాకు కళ్లెం వేయకపోతే దాని ప్రభావం కూడా ఆర్థిక వ్యవస్థపై తీవ్రంగా ఉంటుంది. ఉచిత బస్సులను కూడా తాహతును బట్టి, పేద,బడుగు మహిళలకే పరిమితం చేయాలి. జూన్ 2న అవతరణ దశాబ్ది దినోత్సవాలు జరుపుకుంటున్న వేళ కఠిన నిర్ణయాలతో తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి ముందుకు సాగాలి. వివిధ రంగాల్లో గట్టి నిర్ణయాలు తీసుకోవడం ద్వారా తెలంగాణ పురోగమనంలో కీలక అడుగులు వేయాలి. గతంలో జరిగిన తప్పులను సరిదిద్దుకుంటూనే తెలంగాణ ముఖచిత్రం మార్చేలా నిర్ణయాలకు శ్రీకారం చుట్టాలి. బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఆచరించిన, అనుసరించిన, అవలంబించిన అన్ని విధానాలను సమీక్షించుకుని ముందుకు సాగడం అలవర్చుకోవాలి. సిఎం రేవంత్‌పై ప్రజలు విశ్వాసాన్ని ఉంచినందున.. అందుకు తగ్గట్లుగా హామీలను నెరవేర్చే బాధ్యతలను చిత్తశుద్ధితో అమలు చేయాలి. తెలంగాణ కోటి రతనాల వీణగా భాసిల్లా లంటే అందుకు కావలసిన సంకల్పబలాన్న చాటాలి. సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలి. ఉచిత విద్యుత్ పథకం మంచిదే అయినా సమీక్షించుకుని పక్కాగా అమలు చేయాల్సి ఉంది. ఉచిత విద్యుత్‌కు విఘాతం కలిగించకుండా మీటర్లు పెట్టి విద్యుత్ వాడకాన్ని లెక్కించుకోవడం అన్నది అకౌంటబులిటీని తెలియ చేస్తుంది. ఇదే తరహాలో తెలంగాణలో మీటర్లు పెట్టి ఏ రైతులకు ఎంత పొలం ఉంది.. వారు ఏ పంటలు వేస్తున్నారో లెక్కలు తీయాలి. ఏ పంటకు ఎంత విద్యుత్ అసవరమో అన్నది గుణించాలి. అన్నింటికి మించి పాతబస్తీలో అక్రంగా వాడుతున్న కరెంట్‌పై కన్నేయాలి. ఇలా దౌర్జన్యం చేస్తున్న వారిని పట్టుకుని కేసులు పెట్టాలి. దొంగ కరెంట్ వాడకం అన్నది నేరంగా గుర్తించి, దీనిని అరికట్టగలగాలి. లేకుంటే బిల్లులు కట్టే వారిపైనే అధిక భారం పడుతూ పోతోంది. ఇదే సందర్భంలో ఖజనాకు భారంగాను, ప్రజలకు భారంగానూ మారుతున్న పథకాలను సమీక్షించుకోవడంలో తప్పులేదు. విద్యుత్ వాడకంపై నియంత్రణ లేకుంటే ఉచిత పథకాలు మెడకు చుట్టుకుంటాయి. ఇదే సందర్భంలో దుబారాను అరికట్టకపోతే మరింత భారం తప్పదు. ఇది ఉభయ తెలుగు రాష్ట్రాలకు వర్తిస్తుంది. దశాబ్ది ఉత్సవాల వేళ రేవంత్ సర్కార్ మంచి నిర్ణయాలతో ప్రజలకు మరింత చేరువ కావడానికి ముందుకు సాగాలని ఆశిద్దాం.

# గుదిబండ పథకాలను సమీక్షించాలి

**ఆర్థికంగా దెబ్బతీస్తున్న వాటిని సంస్కరించాలి**

హైదరాబాద్:

ఆర్థికంగా రాష్ట్రం దివాళా తీసిన క్రమంలో ఇప్పటికే జీతాలకు, పెన్షన్లకు కష్టంగా మారింది. పథకాల అమలు కూడా భారంగా మారబోతున్నది. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెటీలు కూడా ఆర్థికంగా ఇరుకున పెట్టేవే. ఈ క్రమంలో దుబారా పథకాలను పక్కన పెట్టే నిర్ణయాలను రేవంత్ సర్కార్ తీసుకోవాలి. ఈ క్రమంలో పథకాలను సమీక్షించుకుని కఠిన నిర్ణయాలతో ముందుకు సాగాలి. ప్రధానంగా జిల్లాల విభజన, కొత్త జిల్లాల ఏర్పాటు ఆర్థికంగా భారంగా మారింది. అలాగే అడ్డదిడ్డంగ ఆమారింది. 10 జిల్లాలు ఉన్న తెలంగాణను పాలనా వికేంద్రీకరణలో భాగంగా 33 జిల్లాలో చేశారు. దేశంలో ఇంతటి అరుదైన నిర్ణయం తెలంగాణలో మాత్రమే జరిగింది. ఆశలను కల్పించడం వేరు.. వాటిని సాకారం చేయడం వేరు. తెలంగాణ కలను సాకారం అయిన సందర్భంలో జిల్లాల విభజన అన్నది పద్దతి ప్రకారం జరగలేదు.ఇలా అనేక విషయాలను సమీక్షించుకుంటే తప్ప ముందుకు సాగడం కష్టం. ఒక్కో మెట్టు ఎక్కుతూ ఒక్కో హామీని సాకారం చేసే దిశగా అడుగులు వేస్తూనే, ఆర్థికంగా నిలదొక్కుకోగలగాలి. ప్రజలు భాగస్వాములైతే తెలంగాణ పురోభివృద్ధి లో కీలకం కానుంది. ఇక మరో విశేషమేమంటే సమైక్య రాష్ట్రం అవసరాలకు అనుగుణంగా రూపొందించిన అనేక పథకాలను, చట్టలాను మార్పు చేసుకుంటే తెలంగాణ అస్తిత్వానికి అనుగుణంగా సాగగలదు. పేదలు కూడా గౌరవంగా బతికేలా అందరికీ ఇళ్లు కట్టించే ఆలోచన మంచిదే. అయితే ప్రజలు స్వయం సమృద్ధితో ఎదిగిలే పథకాలు రూపొందించాలి. రెండు పడకగదుల ఇళ్లు రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మందిలో కొత్త ఆశలు చిగురింపజేశాయి. అయితే అది సాకారం కాలేదు. ఇప్పుడు ఇందిరమ్మ ఇల్లు అలా కాకుండా చూసుకోవాలి. ఇదే సందర్భంలో గత తొమ్మిదిన్నరేళ్లలో తీసుకున్న నిర్ణయాలను సమీక్షించుకునే తరుణం ఇది. అనేక పథకాలు గుదిబండగా ఉన్నాయి. ఆర్థికంగా దెబ్బ తీస్తున్న పథకాలను సమీక్షించుకోవాలి. లేకుంటా ఖజానాపై తీవ్ర ప్రభావం పడనుంది. అలాగే దండగ మారి పథకాలను సమీక్షించుకోవాలి. కిలో రూపాయి బియ్యం పథకం తక్షణం సవరించాలి. కొత్త కార్డుఉల ఇచ్చే ముందు పాతకార్డుల్లో ఎంతమంది అర్హులో తేల్చాలి. అలాగే కిలో బియ్యం పథకాన్ని సమీక్షించి కనీసం కిలో ఐదుతో ప్రారంభించాలి. అలాగే రైతుబంధునుంచి అనర్హులను కూడా తొలగించాలి. పెన్షన్ స్కీమ్‌ను 60 ఏళ్లనుంచే మొదలు పెట్టేలా కొనసాగించాలి. అందులోనూ అనర్హులను గుర్తించే ప్రక్రియ చేపట్టాలి. లేకుంటే ఇవన్నీ కూడా ఖజానాపై తీవ్ర ప్రభావం చూపుతాయి. పేదలకు ఉచిత విద్యను అందించే క్రమంలో ఆరోగ్యశ్రీ ని అందుబాటులోకి తేవడం మంచిదే అయినా..క్షేత్రస్థాయిలో ఆస్పత్రులను కూడా బలోపేతం చేయాలి. గతంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పునరుద్ధరించి పటిష్ఠం చేయాలి. చేపట్టిన పనిని చివరి వరకు వదలకుండా చేసే ధైర్యం, స్థయిర్యం ఉన్న సిఎంగా రేవంత్ పేరు తెచ్చు కోవాలి. ఆర్థిక సంస్కరణల్లోనూ ముందుండాలి. ఈ సారి కూడా రికార్డు స్థాయిలో ధాన్యం దిగుబడి వచ్చింది. అందుకు తగ్గట్టుగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. అయితే పంటల కొనుగోళ్లలో జాప్యం కారణంగా రైతులు నష్టపోతున్నారు. ఇవన్నీ సమీక్షించుకుంటేనే ప్రజలకు మేలు చేసిన వారు అవుతారు. విత్తనాల కోసం పోరాడుతున్న వారికి స్వాంతన కలిగేలా తక్షణ చర్యలకు దిగాలి.

# ఎన్నికల కౌంటింగ్‌కు కౌంట్‌డౌన్

**ఫలితాల కోసం భారీగా ఏర్పాట్లు**

**ఆసక్తిగా ఎదురు చూస్తున్న జనాలు**


**నరాలు తెగే ఉత్కంఠలో పోటీచేసిన నేతలు**

**తొలుత కొవ్వూరు..**

**తరవాత నరసాపురం ఫలితం**

న్యూఢిల్లీ:

కౌంట్‌డౌన్ మొదలయ్యింది. 4న ఫలితాల లెక్కింపుపైనే ప్రజలంతా ఆసక్తిగా ఉన్నారు. రాజకీయా నాయకులు మాత్రం నరాలు తెగే ఉత్కంఠలో ఉన్నారు. యావత్తు దేశం ఏపీ ఫలితాలపై ఆసక్తిగా ఎదురుచూస్తోంది. గతంలో ఎన్నడూ లేనంత ఉత్కంఠను రేకెత్తిస్తున్న ఓట్ల లెక్కింపు జూన్ 4న మొదలుకానుంది. ఇప్పటికే ఎన్నికల సంఘం పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. ఓట్లలెక్కింపు ఎలా సాగుతుంది. ఏయే ఫలితాలు ఎప్పుడొస్తాయన్నది ఆసక్తిగా మారింది. గతంలో ఎప్పుడూ లేనంతగా పోలింగ్ శాతం పెరగడంతో ఎవరికి వారు తమకే అనుకూలమని నిర్ణయించుకున్నారు. సిఎంజగన్ మరోమారు అధికారం చేపడతారని, 9న విశాఖలో ప్రమాణ స్వీకారం ఉంటుందని ప్రకటించారు. ఈ క్రమంలో ఇటీవలి ఎన్నికల హింస నేపథ్యంలో కట్టుదిట్టమైన భద్రత నడుమ సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపునకు ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేసింది. ఓట్ల లెక్కింపు పక్రియ జూన్ 4న ఉదయం 8 గంటలకు ప్రారంభం కానుంది. ఓట్ల లెక్కింపు విధులకు హాజరయ్యే ఉద్యోగులు ఉదయం 4 గంటలకల్లా పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాల్సి ఉంటుంది. ఆ తర్వాత 5 గంటలకు వారికి ఏయే టేబుళ్లు కేటాయించారన్న సమాచారం అందిస్తారు. ఆ తర్వాత ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు పక్రియ ప్రారంభం కానుండగా.... తొలుత ఆర్మీ సర్వీస్ ఉద్యోగుల ఓట్లు ఆ తర్వాత పోస్టల్ బ్యాలెట్ ఓట్లు లెక్కించనున్నారు. ఈ పక్రియ పూర్తికావడానికి అరగంట సమయం పట్టనుంది. ఆ తర్వాత ఉదయం 8.30 గంటలకు ఈవీఎంల ను తెరిచి ఓట్లు లెక్కించనున్నారు. ఓట్ల లెక్కింపు కోసం ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి 14 టేబుళ్లను సిద్ధం చేశారు. పోలింగ్ బూత్ సీరియల్ నెంబర్లు ఆధారంగా వరుస క్రమంలో ఈవీఎంలు తెరిచి ఓట్లు లెక్కించనున్నారు. అంటే 14 టేబుళ్లపై తొలుత 1 నుంచి 14 పోలింగ్ బూత్‌లకు సంబంధించిన ఈవీఎంలు తెచ్చి పెట్టనున్నారు. అభ్యర్థులు ఏజెంట్ల సమక్షంలో వాటిని తెరిచి లెక్కించనున్నారు. దీంతో తొలి రౌండ్ పూర్తవుతుంద న్నమాట... ఆ తర్వాత రెండో రౌండ్‌లో 15 నుంచి 29 పోలింగ్ బూత్‌ల ఈవీఎంలు తెచ్చి పెట్టనున్నారు. ఈ విధంగా ఒక్కో రౌండ్ పూర్తి చేసుకుంటూ వెళ్లనున్నారు. ఏదైనా ఈవీఎంలో సమస్య తలెత్తినపుడు ఆ పోలింగ్ బూత్ ఈవీఎం పక్కనపెట్టి ఆ తర్వాత వరుస సంఖ్యలో ఉన్న బూత్ నుంచి లెక్కించుకుంటూ వెళ్తారు. పక్కన పెట్టేసిన ఈవీఎంను చివరిలో మరోసారి చెక్ చేయనున్నారు. అప్పటికీ వీలుకాకుంటే ఆ పోలింగ్ బూత్‌లోని వీవీప్యాట్ స్లిప్‌లు లెక్కించి వాటినే ఓట్లుగా పరిగణించనున్నారు. అలాగే ఈవీఎంల లెక్కింపు పూర్తయినా తుది ఫలితాలు ప్రకటించరు. పోలింగ్ బూత్‌ల సీరియల్ నెంబర్లన్నీ చిట్‌లపై రాసి ఓ బాక్స్‌లో వేయనున్నారు. లాటరీ ద్వారా ఐదు పోలింగ్ కేంద్రాలను ఎన్నుకుని వాటి వీవీప్యాట్ స్లిప్‌లు లెక్కించనున్నారు. ఈవీఎంల్లో వచ్చిన ఓట్లకు, వీవీప్యాట్ ఓట్లకు సరిపోలితే సరి లేకుంటే మూడుసార్లు లెక్కించనున్నారు. ఈ మూడుసార్లు కూడా రెండు ఫలితాలు సరిపోకపోతే....వీవీపీ ప్యాట్ స్లిప్‌లనే అసలైన ఓట్లుగా భావించి వాటినే పరిగణలోకి తీసుకోనున్నారు. రాష్ట్రంలోని మొత్తం 175 నియోజకవర్గాల్లో అత్యధికంగా 111 నియోజకవర్గాల్లో 20కంటే తక్కువ రౌండ్లలోనే లెక్కింపు పూర్తికానుంది. ఈ నియోజకవర్గాల ఫలితాలను మధ్యాహ్నం 2 గంటల్లోగా పూర్తిచేయనున్నారు. మరో 60 నియోజకవర్గాల్లో 21 నుంచి 25 రౌండ్ల వరకు ఓట్ల లెక్కింపు జరగనుంది. ఈ ఫలితాలు సాయంత్రానికి అందుబాటులోకి రానున్నాయి. మరో 4 నియోజకవర్గాలు మాత్రమే రాత్రి వరకు లెక్కింపు సాగనుంది. ఎట్టి పరిస్థితుల్లోనూ రాత్రి 9 గంటల కల్లా మొత్తం పక్రియ ముగించేలా ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది. అయితే ఉదయం 11 గంటల కల్లా ఫలితాల ట్రెండ్ వెలువడే అవకాశం ఉంది. అయితే తొలి ఫలితం కొవ్వూరు, నరసాపురంలో వెలువడనుంది. ఎందుకంటే ఈ రెండు నియోజకవర్గాల్లో కేవలం 13 రౌండ్లు మాత్రమే ఉన్నాయి. కాబట్టి అన్నిటికన్నా ముందు ఈ రెండు నియోజకవర్గాల ఫలితాలు వెలువడనున్నాయి. ఒక్కో రౌండు పూర్తవడానికి గరిష్ఠంగా 20 నిమిషాల నుంచి 30 నిమిషాల లోపు మాత్రమే పట్టే అవకాశం ఉంది. కాబట్టి..ఈ రెండు ఫలితాలు త్వరగా వచ్చే అవకాశం ఉంది. రంపచోడవరం, చంద్రగిరి నియోజకవర్గాల్లో మొత్తం 29 రౌండ్లలో ఓట్లు లెక్కించాల్సి ఉన్నందున...అన్నింటికన్నా చివర ఈ రెండు నియోజకవర్గాల ఫలితాలు వెలువడే అవకాశం ఉంది. అలాగే భీమిలి, పాణ్యం నియోజకవర్గాల ఫలితా కోసం కూడా రాత్రి వరకు వేచి చూడాల్సి ఉంటుంది. ఇక్కడ కూడా 25 రౌండ్లు చొప్పున ఓట్లు లెక్కించాల్సి ఉంటుంది.



# ఐదేళ్లు పూర్తి చేసుకున్న జగన్ పాలన



**ఫ్యాన్ గాలికి కకావికలం అయిన టిడిపి**

**రెండుచోట్లా ఓటమి చెందిన పవన్ కళ్యాణ్**

**అడ్రస్ లేకుండా పోయిన కాంగ్రెస్, బిజెపి**

**మరో ఐదేళ్లకు అవకాశం దక్కిందా లేదా అన్న ఉత్కంఠ**

**4న ఫలితాలతో తేలనున్న జగన్ భవితవ్యం**

అమరావతి:

విభజిత ఆంధ్రప్రదేశ్‌కు 2019 మే 30న రెండో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రమాణం చేశారు. ఆయన ప్రమాణం చేసిన నేటికి సరిగ్గా ఐదేళ్లు పూర్తి అయ్యాయి. 2019 ఎన్నికల్లో అఖండ మెజార్టీతో విజయం సాధించి దేశమంతా ఆంధ్రప్రదేశ్‌వైపు చూసేలా చేశారు. 50 శాతానికిపైగా ఓటు శాతంతో 151 ఎమ్మెల్యే సీట్లు, 22 లోక్‌సభ స్థానాల్లో ఫ్యాన్ గిరగిరా తిరిగేలా చేశారు. వైఎస్ తరవాత ఆయన తనయుడు సిఎం కావడంతో చరిత్రకెక్కింది. ఈ ఐదేళ్లలో ఎన్నో సంచలనాత్మక నిర్ణయాలతోపాటు కొన్ని వివాదాస్పద నిర్ణయాలు కూడా జగన్ సర్కారు తీసుకుంది. విద్యుత్, బస్ చార్జీలు పెంపు, చెత్తపై పన్ను, ప్రభుత్వ బిల్డింగ్‌లకు వైసీపీ రంగులు వేయడం, దిశ పేరుతో తీసుకొచ్చిన చట్టం అమలు కాకపోవడం, పాస్‌బుక్‌లపై జగన్ ఫొటో, ఇలాంటి నిర్ణయాలు చాలా వరకు విమర్శలపాలు అయ్యాయి. అలాగే అమరావతిని అడ్రస్ లేకుండా చేశారు. ఇసుక, మట్టి, మైనింగ్, లిక్కర్ మాఫియాలు రాజ్యమేలాయి. జగన్ అనుయాయులు వీటితో అందినకాడికి దోచుకున్నారు. ఎదురుతిరిగిన వారిని మట్టుబెట్టారు. ఈక్రమంలో పలు సందర్భాల్లో కోర్టు మొట్టికాయలు కూడా వేసింది. అయితే ఇవన్నీ ఎలా ఉన్నా ప్రజలు మరో ఐదేళ్ల కోసం ఆశీర్వదించారా లేదా అన్నది జూన్ నాలుగున జరిగే ఓట్ల లెక్కింపులో తేలనుంది. వైసిపి మాత్రం తిరిగి తమదే ప్రభుత్వం అని ధీమాగా ఉంది. గత ఎన్నికల్లో జగన్ ప్రభంజనంలో తెలుగుదేశం 23 అసెంబ్లీ సీట్లు, కేవలం మూడంటే మూడే లోక్‌సభ స్థానాలతో ప్రాణాలు నిలుపుకోగా... ఒక్కస్థానంతో సరిపెట్టుకుంది. రెండు జాతీయ పార్టీలకు డిపాజిట్లు కూడా రాలేదు. ఒక్క ఛాన్స్ అంటూ ఇచ్చిన పిలుపును ప్రజలు సాకారం చేశారు. ఒక్క ఛాన్స్ అంటూ జగన్ చేసిన ప్రచారం, నవ రత్నాలు పేరుతో తీసుకొచ్చిన మేనిఫెస్టో ప్రజలను బాగా ఆకర్షించింది. ఆనాటి ఎన్నికల్లో అద్భుతాలే జరిగాయి. 23 ఎమ్మెల్యే, 3 ఎంపీ స్థానాలతో టీడీపీ బిక్కచచ్చిపోతే... లోకేష్ పరాజయం, పవన్ కల్యాణ్ రెండుచోట్ల ఓడిపోవడం ఆ పార్టీలను మరింత కుంగదీసింది. ఈ ఫ్యాన్ హోరుగాలిలో బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులు కనీసం పోటీ ఇవ్వలేకపోయారు. ఇంత భారీ మెజార్టీతో విజయం సాధించిన జగన్ మోహన్ రెడ్డి 2019 మే 30 విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో రెండో ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు. అప్పటి ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా ఉన్న ఈఎస్ఎల్ నరసింహన్ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి వైసీపీ శ్రేణులు, తెలంగాణ సీఎం కేసీఆర్, తమిళ నాడు నుంచి స్టాలిన్ ఇలా చాలా మంది హేమాహేమీలు వచ్చారు. అలా అధికారంలోకి వచ్చిన జగన్.. కీలకమైన నిర్ణయాలతో సంచలనం రేపారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేనిఫెస్టోనే భగవద్గీత, బైబిల్, ఖురాన్ అని చెప్పుకొచ్చి అది అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఉండాలని ఆదేశాలు ఇచ్చారు. అమరావతి పేరుతో భూదందా జరిగిందని దానిని ప క్కన పెట్టారు. మూడు రాజధానులంటూ.. రాజధాని లేకుండా పాలన సాగించారు. పోలవరం కాంట్రాక్టర్‌ను మార్చినా ఐదేళ్లలో దానిని పూర్తిచేయలేక పోయారు. ఖాతాదారులకు నేరుగా డబ్బులు పంపిణీ చేయడం అన్న కొత్త పాలసీతో ఐదేళ్లు పూర్తి చేసుకున్నారు. ఇకపోతే మొన్నటి ఎన్నికల్లో తన మేనిఫెస్టోనే ప్రచార అస్త్రంగా మార్చుకున్నారు. అందులోని 99 శాతం హామీలు అమలు చేశామని 95 శాతం హామీలు మొదటి ఏడాదిలోనే పూర్తి చేశామని చెప్పుకొచ్చారు. ప్రతి ఎన్నికల ప్రచార సభల్లో కూడా 2019 నాటి వైసీపీ మేనిఫెస్టో, 2014 నాటి టీడీపీ మేనిఫెస్టోను చూపించి విమర్శలు చేశారు. రెండిరటికీ తేడాను గమనించిన 2024 ఎన్నికల్లో ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అమరావతికి జై కొట్టిన జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే మూడు రాజధానుల ప్రస్తావన తీసుకొచ్చారు. లెజిస్లేటివ్ క్యాపిటల్‌గా అమరావతి, ఎగ్జక్యూటివ్ క్యాపిటల్‌గా విశాఖ, జ్యుడీషియల్ క్యాపిటల్‌గా కర్నూలు ఉంటుందని సభలో ప్రకటించి సంచలనం సృష్టించారు. అప్పటి వరకు అమరావతే రాజధానిగా ఉంటుందని భావించిన వారందరికీ షాక్ ఇచ్చారు. దీనిపై రాష్ట్రంలో రాజకీయ ప్రకంపనలు రేగాయి. న్యాయస్థానాల్లో వాదనలు జరుగుతున్నాయి. 2024 ఎన్నికల్లో కూడా దీన్ని ప్రధానంగా పార్టీలు ప్రచారం చేశాయి. గెలిచిన వెంటనే విశాఖ కేంద్రంగా తాను ప్రమాణం చేస్తానంటూ జగన్ ప్రకటిస్తే... అమరావతిలోనే ప్రమాణం చేస్తామంటూ టీడీపీ నేతలు చెప్పుకొచ్చారు. జగన్ మోహన్ రెడ్డి తీసుకున్న కీలక నిర్ణయాల్లో జిల్లా వికేంద్రీకరణ ఒకటి. 13 జిల్లాలుగా ఉన్న విభజిత ఆంధ్రప్రదేశ్‌ను 26 జిల్లాలుగా మార్చారు. 25 పార్లమెంట్ నియోజకవర్గాలను బేస్ చేసుకొని 26 జిల్లాలు ఏర్పాటు చేశారు. మన్యం ప్రజల కోసం ప్రత్యేకంగా అల్లూరిసీతారామరాజు, పార్వతీపురం అనే రెండు జిల్లాలను ఏర్పాటు చేశారు. ఏడాదిలో ఏ నెల ఏ పథకానికి డబ్బులు విడుదల చేయబోతున్నారో ముందుగానే సంక్షేమ క్యాలెండర్ విడుదల చేశారు. ఇలా ప్రతి నెలకో పదిహేను రోజులకో ఒకసారి బటన్ నొక్కి నేరుగా లబ్దిదారుల ఖాతాల్లోనే నిధులు జమ చేసే విధానానికి శ్రీకారం చుట్టారు. ఇలా ఈ డీబీటీ ద్వారా రూ.2.70 లక్షల కోట్లు లబ్దిదారుల ఖాతాల్లో జమ చేశామని ప్రభుత్వం లెక్కలు చెబుతోంది. జగన్ సర్కారు తీసుకున్న మరో నిర్ణయం మహిళకు ఇళ్ల స్థలాల పంపిణీ. ఇళ్ల పథకంలో భాగంగా జగన్ సర్కారు భారీగా భూములు కొనుగోలు చేసింది. ఊరి సమీపంలో ఈ స్థలాలు కొనుగోలు చేసి అందులో లబ్దిదారులకు ఇల్లు కట్టించి ఇచ్చింది. చాలా మంది ఇల్లు కట్టుకోగా మరికొన్ని నిర్మాణ దశలోఉన్నాయి. ఇలా తాను అన్నీ పనులు చేసానని మరోమారు ఆశీర్వదించాలని జగన్ ఎన్నికల్లో కోరారు. వారు ఏ మేరకు స్పందించారన్నది 4న తెలియనుంది.

# బ్రిటన్‌లో సార్వత్రిక ఎన్నికల సందడి

**జూలై 4న ముందస్తు ఎన్నికలకు రెడీ**

**పార్లమెంట్ రద్దుతో మొదలైన ప్రచారం**

బ్రిటన్ :

బ్రిటన్‌లో త్వరలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. జులై 4న ముందస్తు ఎన్నికలకు వెళ్లనున్నట్లు ఆ దేశ ప్రధాన మంత్రి రిషి సునాక్ ఇటీవలే ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఎన్నికలకు ముందు బ్రిటన్ పార్లమెంట్ రద్దయ్యింది. ఎన్నికల షెడ్యూల్‌కు అనుగుణంగా పార్లమెంట్‌ను గురువారం రద్దు చేశారు. ఇక బ్రిటన్ పార్లమెంట్‌లో మొత్తం 650 మంది సభ్యులు ఉంటారు. పార్లమెంట్ రద్దుతో ఐదు వారాల ఎన్నికల ప్రచారం అధికారికంగా ప్రారంభమైంది. జులై 4న బ్రిటన్‌లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నందున అందుకు తగ్గట్లుగా ఏర్పాటు చేస్తున్నారు. గత 14 ఏళ్లుగా బ్రిటన్‌లో కన్జర్వేటివ్ పార్టీ అధికారంలో ఉంది. రెండేళ్ల క్రితం ఆ దేశ ప్రధానిగా భారత సంతతికి చెందిన రిషి సునాక్ బాధ్యతలు చేపట్టి చరిత్ర సృష్టించారు. అయితే, ప్రధానిగా సునాక్ తీసుకున్న నిర్ణయాలపై సొంత పార్టీ నేతల నుంచే విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పుడు జరగబోయే ఎన్నికలు ఆసక్తికరంగా మారాయి. ఈ ఎన్నికల్లో అధికార కన్జర్వేటివ్ పార్టీకి ఓటమి ఖాయమంటూ అత్యధిక ఒపీనియన్ పోల్స్ అంచనా వేస్తున్నాయి. ఈ ఎన్నికల్లో విపక్ష లేబర్ పార్టీ మెరుగైన ఫలితాలు సాధిస్తుందని అంచనాలు వెలువడు తున్నాయి. నెల 23న ప్రధాని అధికారిక నివాసం '10 డౌనింగ్ స్ట్రీట్' వద్ద వర్షంలో తడుస్తూనే సునాక్ ఎన్నికల తేదీలపై ప్రకటన చేశారు. దేశ ప్రజల రక్షణ కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని మీకు హామీ ఇస్తున్నా. దేశాధినేత కింగ్ చార్లెస్‌తో మాట్లాడాను. పార్లమెంట్‌ను రద్దు చేయమని అభ్యర్థించాను. ఇందుకు రాజు కూడా అనుమతించారు. జూలై 4న దేశంలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి' అని రిషి సునాక్ వెల్లడించారు.

# బడీడు పిల్లలను బడిలో చేర్పించాలి : జిల్లా కలెక్టర్



మెదక్ ప్రతినిధి మే 31 (నినాదం న్యూస్): బడి బాట కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారులు పంచాయతీ కార్యదర్శులు భాగస్వామ్యంతో విజయవంతం చేయాలి. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి పగడ్బందీగా చర్యలు. ప్రతి విద్యార్థి బడి బయట ఉండదు బడిబాట పట్టాలి. కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన. విద్యా ప్రమాణాలు మెరుగుపరచడానికి రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తుంది.పంచాయతీ సెక్రటరీలు, మండల అభివృద్ధి అధికారులు ప్రభుత్వ పాఠశాలలోనే విద్యాభ్యాసం చేసి ఉన్నత స్థాయికి చేరుకున్నారు. వచ్చేనెల 03 తేదీ నుండి 19 తేదీ వరకు పండగ వాతావరణం లో బడిబాట కార్యక్రమం నిర్వహణ. బడిబాట కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి సంబంధిత శాఖల సమన్వయం చాలా అవసరం అని జిల్లా కలెక్టర్ రాహుల్రాజ్ పేర్కొన్నారు శుక్రవారం సమీకృత కలెక్టరేట్ సమావేశ హాలులో జిల్లాలోని మండల అభివృద్ధి అధికారులు పంచాయితీ సెక్రటరీలతో బడిబాట కార్యక్రమం పై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యమైన గుణాత్మక విద్యను అందించాలని కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చి మౌలిక వసతులు కల్పించి విద్యార్థిని విద్యార్థులు భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉన్నదని దానికి అనుగుణంగా మనం పని చేయాలని చెప్పారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు వారి వారి గ్రామాల్లో ఉన్న పాఠశాలలను సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా చేపడుతున్న మౌలిక వసతులను పరిశీలన చేసుకోవాలన్నారు. ప్రతి పాఠశాలకు త్రాగునీరు ఎలక్ట్రిసిటీ పెయింటింగ్ మరుగుదొడ్ల మరమ్మతులు, మైనర్ రిపేర్లు, బాలికల పాఠశాలలో నూతన టాయిలెట్స్ నిర్మించడం జరుగుతుందన్నారు బడిబాట కార్యక్రమంలో ముఖ్యంగా 05 సంవత్సరాల పైబడిన పిల్లలను పాఠశాలలో జాయిన్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వీటన్నిటికీ ప్రణాళికల రూపొందించి క్షేత్రస్థాయిలో అమలుపరచాలని జిల్లా స్థాయి కమిటీ మండల స్థాయి గ్రామస్థాయి కమిటీల ద్వారా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి బడి బయట ఉండడానికి వీలులేదని ప్రభుత్వ పాఠశాలలో వారిని జాయిన్ చేయించాలని చెప్పారు. అవకాశాలు అందిపుచ్చుకున్న వాళ్ళు ప్రతిభావంతులుగా విద్యాభ్యాసం కొనసాగించి భావి భారత పౌరులుగాసమాజంలో పేరందుతారని వీరందరికీ ప్రోత్సాహం అందించడానికి మనం విశేష కృషి చేయాలని చెప్పారు వివో లతో మీటింగ్, హౌస్ టు హౌస్ సర్వే గ్రామ సభలు నిర్వహించడం పాఠశాలల వారీగా ప్రణాళిక రూపొందించడం రోజువారిగా కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల యొక్క గొప్పదనాన్ని విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులకు ఇంటింట ప్రచారంలో భాగంగా వివరించి విద్యార్థుల నమోదు పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు బడి బయట పిల్లలను పాఠశాలల్లో చేర్పించేందుకు అవగాహన కార్యక్రమాలు దశలవారీగా అమలు చేయాలన్నారు. బడిబాట ఇంటింట సర్వేలో భాగంగా పదవ తరగతి పూర్తి చేసుకున్న పిల్లలపై దృష్టి సారించాలని వెంటనే వారిని ఇంటర్మీడియట్ లో జాయిన్ చేయించే విధంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. పోటీ ప్రపంచాన్ని తట్టుకునే విధంగాఉన్నత విద్యను అభ్యసించకపోతే భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మిగిలిపోతుందని విద్య యొక్క గొప్పతనాన్ని వివరించాలన్నారు పదవ తరగతి పూర్తి చేయగానే ఆడపిల్లలకు తల్లిదండ్రులు అవగాహన లేక బాల్య వివాహాలు చేస్తారని వీటన్నింటినీ అరికట్టాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. బడి బాటతో పాటు రానున్న వర్షాకాలంలో నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో దోమల వలన వచ్చే వ్యాధులు గురించి మలేరియా డెంగ్యూ విష జ్వరాల నుంచి ప్రజలను కాపాడేందుకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో %గజూ% సీఈఓ ఎల్లయ్య,జిల్లా విద్యాధికారి రాధాకిషన్ , జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి,సుదర్శన మూర్తి,%వీజూ% లు, పంచాయతీ కార్యదర్శులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## సీఎం సహాయనిధి ఎల్వోసీ అందజేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి



కాప్రా, మే 30(నినాదం న్యూస్): రామాంతపూర్ డివిజన్ బాలాజీ నగర్ కు చెందిన మల్లేష్ యాదవ్కు మెరుగైన వైద్యం కోసం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 1 లక్ష 50 వేల రూపాయల ఎల్ఓసిని బుధవారం సైనిక్ పురిలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బాధితు నికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న పేదలు సీఎం రిలీఫ్ ఫండ్ కు అప్లై చేసుకొని, మెరుగైన వైద్య చేయించుకోవడానికి భరోసాగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉప్పల్ నియొజకవర్గ బిఆర్ఎస్ నాయకులు గంథం నాగేశ్వరావు, బొసాని పవన్, చాంద్ పాషా, సురం శంకర్, పాపి రెడ్డి, అనంద్, టోనీ, తదితరులు పాల్గోన్నారు.

## ఎన్నికల నియమావళి లోబడి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

### - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ ప్రతినిధి మే 31 ( నినాదం న్యూస్) స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల జూన్ 2 న ఉన్నందున శుక్రవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజున సిబ్బంది విధులకు తుచ తప్పకుండా హాజరుకావాలని , తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించి అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం కు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. స్టేజి ఏర్పాటు , లైటింగ్ ,మైకు ఎన్నికల కోడ్ ఉన్నందున రాజకీయ ఉపన్యాసాలు లేవని చెప్పారు.ఈ కార్యక్రమం %ణ=ా% పద్మ శ్రీ,%ూూ% యునాస్ , మెదక్ ఆర్డిఓ రమాదేవి, మెదక్ తాహాసిల్దార్ శ్రీనివాస్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మెదక్ కలెక్టర్ కార్యాలయంలో ... ఉదయం 8:55 నిమిషాలకు అమర వీరుల స్మారక స్థూపనికి సమీకృత జిల్లా కార్యాలయ సముదాయము లో తెలంగాణ అమర వీరులకు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అధికారులు శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పిస్తారు.ఉదయం 9 గంటలకు జాతీయ పతాకవిష్కరణ 9 :1 గౌరవ వందనం స్వీకరణ లాంటి కార్యక్రమాలు జరుగుతాయన్నారు.



## విత్తనాలను అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

### వ్యవసాయ, పోలీసు, రెవెన్యూ శాఖలతో తనిఖీలు



చేవెళ్ల మే 31 (నినాదంన్యూస్): విత్తనాల విక్రయాల్లో నకిలీ విత్తనాలు అమ్మిన, అధిక ధరలకు విక్రయించిన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని చేవెళ్ల మండల అధికారిక బృందం హెచ్చరిచ్చింది. శుక్రవారం చేవెళ్ల ప్రత్యేక బృందం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో విత్తనాలు ఎరువులు ఫిట్ సైడ్ డీలర్ షాపులలో ఎమ్మార్వో కృష్ణయ్య, మండల వ్యవసాయ అధికారి జీ తులసి, ఎస్సై వీరభద్రం, విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సందర్భంగా మాట్లాడారు వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులకు కావలసిన అన్ని రకాల నాణ్యమైన విత్తనాలు అందించాలని , ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి క్రయవిక్రయాలు జరపాలని దుకాణ నిర్వాహకులను ఆదేశించారు. అదేవిధంగా నకిలీ విత్తనాలు అమ్మి రైతులను మోసం చేయాలని చుసిన, అధిక ధరలకు విత్తనాలను విరులను అమ్మిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బ్లాక్ మార్కెట్లోకి విత్తనాలను తరలించి అధిక ధరలకు అమ్మితే దుకాణం యొక్క లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మండల ప్రతీక అధికారిక బృందం, పాల్గొన్నారు.

## సెమ్స్ జాతీయ ఒలంపియడ్ పరీక్షలో నవీన ఆదర్శ విద్యార్థుల ప్రతిభ



కోడంగల్ మే 31 నినాదం న్యూస్: సెమ్స్ జాతీయ ఒలంపియడ్ పోటీ పరీక్షలో కోడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనపర్చినట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ డివి నరేష్ రాజ్ తెలిపారు. జాతీయ స్థాయిలో నిర్వహించిన ఒలంపియడ్ పరీక్షల్లో తమ పాఠశాల విద్యార్థులు పదవ తరగతి విద్యార్థి కె.రాజు రాష్ట్ర స్థాయి ఎనమిదో ర్యాంకు సాధిం చారని, ఇది తమ పాఠశాలకు గర్వకారణమని పేర్కొన్నారు. పదవ తరగతి కి చెందిన మరో విద్యార్థి శివరాం, తొమ్మిదో తరగతి కి చెందిన సాయిశ్రీ, ఎనమిదో తరగతి కి చెందిన రుచిత, ఆరోతరగతికి చెందిన సాహితి, ఐదోతరగతి కి చెందిన దీపిక లు జోనల్ స్థాయి ర్యాంకులు సాధించినట్లు ఆయన తెలిపారు. ఈసందర్భంగా వారిని ఘనంగా సత్కరించారు.ఒలంపియడ్ పరీక్షలో ప్రతిభ కనబరచిన వీరికి జూన్ మాసంలో హైదరాబాద్ లో అవార్డులు అందుతాయన్నారు.

**గురుకుల కళాశాలకు ఎంపికైన విద్యార్థులు...** ఇటీవల గురుకుల కళాశాల ప్రవేశ పరీక్షలు రాసిన విద్యార్థులు తమ పాఠశాల నుండి గురుకుల కళాశాల కు ఎంపికైనట్లు ఆయన అన్నారు. పదోతరగతిలో ఉత్తీర్ణత పొందిన తమ పాఠశాల విద్యార్థులు చరణ్ తేజ్, రాకేష్, అజయ్, లు గురుకుల కళాశాల కు ఎంపికయ్యారని వారిని అభినందించారు. విద్యార్థులు ఉన్నత విద్యలు అభ్యసించి తమ లక్ష్యం చేరుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకుడు వెంకటయ్య, వైస్ ప్రిన్సిపాల్ సంతోష, మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అండర్గ్రౌండ్ డ్రైనేజీ సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి పత్రం

### అందచేసిన ఈసిఐఎల్ ఎంప్లాయ్ హౌజ్ కన్ స్ట్రక్షన్ సొసైటి సభ్యులు



కాప్రా, మే 31(నినాదం న్యూస్) ఏఎస్ రావు నగర్ డివిజన్ లో అండర్గ్రౌండ్ డ్రైనేజీ సమస్యల పై ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని ఈసిఐఎల్ ఎంప్లాయ్ హౌజ్ కన్ స్ట్రక్షన్ సొసైటి మర్యాదపరంగా కలిసి వినతి పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని పలు సమస్యలపై స్పందిస్తూ వీలైనంత త్వరలో సంబందిత అధికారులతో చర్చించి, అండర్గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను తప్పకుండా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి, ఈసిఐఎల్ ఎంప్లాయిస్ అధ్యక్షులు బాలగంగాధర్ తిలక్, ఉపాధ్యక్షులు నాగయ్య ఎర్రం, కార్యదర్శి సోమయ్య చారి, సహాయ కార్యదర్శి బసవేశ్వరరావు పాల్గోన్నారు.

## స్పార్క్ గేమింగ్ జోన్ ని ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా, మే 31(నినాదం న్యూస్): కాప్రా డివిజన్ పరిధిలోని నేతానగర్లో గల హై టెన్షన్ రోడ్ లో నూతంగా ఏర్పాటు చేసిన స్పార్క్ గేమింగ్ జోన్ ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి మాట్లాడుతూ తేలికపాటి నుండి మితమైన మాంద్యం, ఒత్తిడి లేదా ఆందోళనతో బాధపడుతున్న యువకులకు సహాయం చేయడానికి ఈ గేమ్స్ ఉపయోగపడుతాయని అన్నారు. స్పార్క్ గేమింగ్ జోన్ నీ ఏర్పాటు చేసిన నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, నవీన్ గౌడ్, గంధం నాగేశ్వర్ రావు, ఇంద్రయ్య, బంక వెంకటేష్, కాసం మహిపాల్ రెడ్డి, మహేష్ గౌడ్, కొండల్ రెడ్డి, జంపాల్ రెడ్డి, నరేష్ , శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

### : మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



మల్కాజిగిరి, మే 31(నినాదం న్యూస్): సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని సంజయ్ నగర్ కు చెందిన వేణుమాధవ్ కు అనారోగ్యంతో బాధపడుతూ ట్రీట్మెంట్ నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్ఓసికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన 2 లక్షల 50 వేల రూపాయల ఎల్ వో సి పత్రాన్ని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరా వు అందజేశారు. ఈ సందర్భంగా మైనంపల్లి మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న పేదవారు సీఎం రిలీఫ్ ఫండ్ తో మెరుగైన వైద్య సదుపాయం అందుతుందని, ఈ అవకాశాన్ని అనారోగ్యంతో బాధపడుతున్న పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జి ఎన్ వి సతీష్ కుమార్, శ్రీరామ్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న నరసాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి : ఆవుల రాజిరెడ్డి



కౌల్చారం మే 31(నినాదం న్యూస్): కౌల్చారం మండలం చిన్న గణపురం గ్రామానికి చెందిన ఎరుకల రత్నయ్య గుండెకు సంబంధించిన వ్యాధితో బాధపడుతూ నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న సందర్భంలో అతని ఆర్థిక పరిస్థితి బాగా లేనందున ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చందాపురం మధుసూదన్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ నాగయ్య గార్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్ ద్వారా నర్సాపూర్ ఇన్చార్జి శ్రీ ఆవుల రాజిరెడ్డి గారికి తెలపడంతో చికిత్స పొందుతున్న వ్యక్తి టిఆర్ఎస్ పార్టీ నాయకుడైన చికిత్స సమయంలో తన తలుపు తట్టినడంతో పార్టీలకతీతంగా వెంటనే స్పందించి 1,75,000 %ూాజ% ని ఈరోజు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేశం గౌడ్ ఉపాధ్యక్షులు ముత్యం గారి గోవర్ధన్ మరియు చిన్నగన్పూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నర్సాపూర్ ఏ ఆర్ ఆర్ క్యాంప్ కార్యాలయంలో రత్నయ్య కుమారుడికి ప్రసాద్ కి అందించడం జరిగింది. ఈ సందర్భంగా రత్నయ్యకుమారుడు మాట్లాడుతూ ఆపద సమయంలో మా పరిస్థితి గమనించి అడిగిన వెంటనే 1,75 వేల రూపాయల ఎల్ఓసిని అందించిన నర్సాపూర్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి గారికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్నగర్పు మాజీ సర్పంచ్ లక్ష్మీపతి. కాంగ్రెస్ పార్టీ నాయకులు మోర శేఖర్ మెదక్ జిల్లా నాయకులు హరీష్ వర్ధన్ దౌల్తాబాద్ మాజీ సర్పంచ్ కొన్యాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ కళాశాలలు టెక్నో స్కూళ్లలో అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తే చర్యలు తప్పవు : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి






కాప్రా, మే 31 (నినాదం న్యూస్): ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని ఈసీఐఎల్, ఏఎస్ రావు నగర్ ప్రాంతంలోని నారాయణ శ్రీ చైతన్య టెక్నో స్కూల్స్ తదితర కాలేజీలలో విద్యార్థుల నుంచి అడ్డగోలుగా ఫీజులను వసూలు చేస్తే చర్యలు తప్పవని కార్పొరేట్ యాజమాన్యాలను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హెచ్చరించారు. కార్పొరేట్ కళాశాలలు స్కూళ్లలో చదివే విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి శుక్రవారం ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి నారాయణ శ్రీ చైతన్య కళాశాలలు టెక్నో స్కూల్ల ప్రిన్సిపాల్ లను కలిసి సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్పొరేట్ కళాశాలలు స్కూళ్ల యాజమాన్యాల దోపిడీపై మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ దృష్టికి అదే విధంగా జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకెళ్తానని స్పష్టం చేశారు. ఉప్పల్ నియోజకవర్గం పరిధిలో ముఖ్యంగా ఈసీఐఎల్, ఏఎస్ రావు నగర్ ప్రాంతంలోని కార్పొరేట్ కళాశాలలు స్కూళ్లలో పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులే చదువుతున్నారని ఆయన గుర్తు చేశారు. ట్యూషన్ ఫీజు లంటూ పుస్తకాలు షూస్ కంప్యూటర్ తదితరాలంటూ అడ్డగోలుగా వసూలు చేస్తున్న ఫీజులలో తప్పనిసరిగా కన్సేషన్ రాయితీ కల్పించాలని సంబంధిత యాజమాన్యాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చర్లపల్లి కాలనీల సమాఖ్య సీసీఎస్ ప్రతినిధులు కాసం మైపాల్ రెడ్డి, ఎంపల్లి పద్మా రెడ్డి, నేమూరి మహేష్ గౌడ్, నవీన్ గౌడ్, నాగేశ్వరరావు, రాజేశ్వర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, జంపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## అధిక ధరలకు ఎరువులు విత్తనాలను విక్రయిస్తే లైసెన్సు రద్దు చేస్తాం

### మొయినాబాద్లో ఎరువులు, విత్తన విక్రయ దుకాణాలను తనిఖీ చేసిన కలెక్టర్ శశాంక



చేవెళ్ల మే 31 (నినాదం న్యూస్): నకిలీ విత్తనాలు అమ్మిన, అధిక ధరలకు విక్రయించిన కఠిన చర్యలు తీసుకుంటామని %శ్రీ%అలాగే వారి డీలర్ షిప్ లైసెన్స్ రద్దు చేస్తామని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక హెచ్చరించారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండల కేంద్రంలో గల ఎరువులు, విత్తన విక్రయ దుకాణాన్ని కలెక్టర్ శశాంక శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా వ్యాప్తంగా గల అన్ని ఎరువులు, విత్తన విక్రయ దుకాణాలలో వ్యవసాయ, రెవెన్యూ, పోలీసు అధికారులతో కూడిన బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. నకిలీ, నాసిరకం విత్తనాలు, ఎరువుల కారణంగా ఎక్కడ కూడా ఏ ఒక్క రైతు నష్టపోకుండా క్షేత్రస్థాయిలో పకడ్బందీ పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. పోలీసు, రెవెన్యూ అధికారులను సమన్వయము చేసుకుని అన్ని దుకాణాలలో క్షుణ్ణంగా తనిఖీలు పూర్తిచేసి తనకు నివేదిక అందించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. స్టాక్ రిజిస్టర్, ఇన్వాయిస్ బుక్, బిల్ బుక్ లను, విత్తన బస్తాలపై లాట్ నంబర్, ఎం.ఆర్.పీ రేటు, బ్యాచ్ నెంబర్, గడువు తేదీ తదితర వివరాలను పరిశీలించారు. ఎరువులు, విత్తన అమ్మకాలకు తగిన అనుమతులు పొందిన పత్రాలను పరిశీలించి, దుకాణదారులకు పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. నకిలీ ఎరువులు, విత్తన విక్రయాలను ఎంతమాత్రం సహించేది లేదని, రైతులను నష్టపరిచే చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి గీత రెడ్డి, మొయినాబాద్ తహశీల్దార్ గౌతం, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

## ఉద్యోగ విరమణ పొందిన ఏఆర్ఎస్ఐను ఘనంగా సన్మానించిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం ప్రతినిధి మే 31(నినాదం న్యూస్):**
ఉద్యోగ విరమణ పొందిన ఏ ఆర్ ఎస్ ఐ ను ఘనంగా సన్మానించిన పోలీస్ కమిషనర్ఉద్యోగ విరమణ పొందిన ఎఆర్ఎస్ఐ యండీ.గౌష్ పాషా ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. శుక్రవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలతో పోలీస్ అధికారుల మన్ననలు పొందారని కొనియాడారు. రిటైర్ మెంట్ తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదని, మీ విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. శాఖపరంగా రావలసిన బెన్ఫిట్స్ త్వరితగతిన అందిచేలా చర్యలు తీసుకుంటమన్నారు. ఈ కార్యక్రమంలో ఎ అర్ ఐ కామరాజు, పోలీస్ అసోసియేషన్ వేంకటేశ్వర్లు,మోహన్ రావు, పంతులు, ఆర్ ఎస్ ఐ సంగయ్య పాల్గొన్నారు.

## వృథాగా మిషన్ భగీరథ నీరు

- భగీరథ పనుల్లో లోపాలు..
- మిషన్ భగీరథ నీరు నేల పాలవుతున్న వైనం



**ఆళ్లపల్లి మే 31 నినాదం న్యూస్:**
మండలంలోని పలు గ్రామాలకు మిషన్ భగీరథ నీటిని సరఫరా చేసే పైపులైన్ బండారుగూడెం గ్రామ చివరలోని మిషన్ భగీరథ పైప్ లీకేజై వృధాగా మిషన్ భగీరథ నీరు కాలువను తలపిస్తుంది. నిత్యం గంటల తరబడి నీరు ఎగిసిపడుతుండగా అటువైపు వెళుతున్న వారు ఆ పైపు లీకేజీ కాడ పెద్ద బండ రాయిని పెట్టి లీకేజిని కప్పిపుచ్చారు. ఇప్పటికైనా భగీరథ అధికారులు లీకవుతున్న నీటి వృధాను అరికట్టాలని పలువురు కోరుతున్నారు.

## దందా తీరు మారలే

- అధికారులకు అంత నిర్లక్ష్యమా..?
- మట్టి తోలకాలు మూడు పువ్వులు ఆరు కాయల సాగుతుంది



**కారేపల్లి, మే 31 (నినాదం న్యూస్):**
కంచె చేను మేస్తుంది అన్న చందంగా తయారయింది కారేపల్లి మండలంలో అక్రమ మట్టి దందా తోలకాలు. మెయిన్ రోడ్ల వెంట పట్టా పగలే తోలకాలు కోకొల్లలు గా సాగుతున్న అధికారులకు తెలిసి జరుగుతుందా..? తెలియక జరుగుతుందా..? అధికారులకు తెలిసిన తెలియనట్లు ఉంటున్నారా అనేది ప్రశ్నార్థకం.

**అధికారులకు ఎందుకు ఇంత నిర్లక్ష్యం**
కారేపల్లి మండల కేంద్రం మొదలుకొని చుట్టుపక్కన ప్రాంతాలలో అక్రమంగా మట్టి తోలకాలు ప్రతిరోజు సాగుతున్నాయి. అక్రమ మట్టి దందా దారులు ఇదో పెద్ద వ్యాపారంగా కొనసాగిస్తున్నారు. అందుబాటులో లేని మైనింగ్ అధికారులు విషయం తెలియదు. మట్టి తోలకాల విషయం తెలిసిన కారేపల్లి రెవిన్యూ అధికారులకు పట్టదు. మరి ఈ అక్రమ దందాకు అడ్డుకట్ట ఎవరు వేస్తారో జిల్లా కలెక్టర్ కి తెలియాలి మరి..

## చేవెళ్లలో అమానుషం


- మైనర్ బాలికపై లైంగిక దాడి
- యువకుడు పై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించిన పోలీసులు

**చేవెళ్ల మే 31 (నినాదం న్యూస్):-**



ఓ మైనర్ బాలికను 35 ఏళ్ల యువకుడు లైంగిక దాడి చేసిన అమానుష ఘటన రంగారెడ్డి జిల్లా చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. చేవెళ్ల గ్రామానికి చెందిన కొజ్జంకి సుదర్శన్ వయసు 35 సంవత్సరాలు,అదే గ్రామానికి చెందిన బాలిక 9వ తరగతి చదువుతోంది. బాలిక రోజు స్కూలుకు వెళ్లే క్రమంలో తన కారులో స్కూల్లో దింపుతానని బాలికను ఎక్కించుకొని చేవెళ్ల పరిధిలోగల నిర్మానుషా ప్రదేశంలోకి తీసుకెళ్లి బలవంతంగా లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ విషయం ఎవరికి చెప్పకూడదని బాలికను బెదిరించి పలుమార్లు కారులో ఎక్కించుకొని లైంగిక దాడికి పాడ్పడ్డాడు. ఈ విషయాన్ని ఎవరికీ చెప్పకుండా బాలికగా మౌనంగాఉండగా, బాలిక ఆరోగ్య విషయంలో ఇబ్బందులు ఎదురవగా, బాలికను తల్లిదండ్రులు నిలదీశారు. దీంతో తనపై జరిగిన లైంగిక దాడి గురించి తల్లిదండ్రులకు చెప్పి బోరున విలపించింది. బాలిక తల్లిదండ్రులు 28, 05,2024,చేవెళ్ల పోలీసులను ఆశ్రయించగా, పోలీసులు పొక్స్ చట్టం కింద కేసు నమోదు చేసుకుని, 31, 05,2024 కోజ్జంకి సుదర్శన్ ను అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం, జైలుకు తరలించామని సీఐ లక్ష్మారెడ్డి తెలిపారు.

# శ్రీరామ భక్తులకు వరప్రసాదం హనుమాన్ జయంతి




**మణుగూరు మే 31( నినాదం న్యూస్) :**
శ్రీరామ భక్తులకు మాల ధారణ ఇరుముళ్ళు అనంతరం వరప్రసాదం గా మారుతుంది హనుమాన్ జయంతి, నేడే పవిత్ర హనుమాన్ జయంతి త్రీ లోకాల్లో ఉండే రామభక్తులకు అతి పవిత్రమైన దినం హనుమాన్ జయంతి. ఏడాదికి మూడుసార్లు వస్తుంది హనుమాన్ జయంతి. తెలంగాణలో చైత్ర పౌర్ణమి రోజు ఆంధ్రప్రదేశ్లో వైశాఖ దశమి రోజు తమిళనాడు కేరళలో మార్గశిర మాసంలో జరుపుకుంటారు. హనుమాన్ జయంతి రామభక్తులు కష్టాల్లో ఉన్నప్పుడు మనోభాలానికి జ్ఞానానికి సంకేతకంగా హనుమంతుడు నీ పరాక్రమశాలి అయినా హనుమంతుడిని స్మరించుకుంటారు. హనుమంతుడు తన బలం కన్నా శ్రీరాముడు పై భక్తీ ఎక్కువ. ప్రాధాన్యత ఇచ్చాడు. ఆంజనేయుడికి శ్రీరాముడు అంటే ఎంత భక్తి అంటే తన మనసుని మందిరంగా చేసుకుని ఆరాధించాడు.%అ% హనుమంతుడు ఓసారి సీతమ్మ నుదుటిన సింధూరం పెట్టుకోవడం చూసి ఎందుకు అమ్మ అని అడిగాడు. భర్త శ్రీరాముడు దీర్ఘాయుష్ కోసమని బదులిచ్చింది. సీతమ్మ తల్లి వెంటనే హనుమంతుడిని తన ఒళ్లంతా సింధూరం పూసుకోమని చెప్పింది. ఇది రామచంద్రుడు పై ఆంజనేయుడికి ఉన్న భక్తి ఓ సందర్భంలో సీతాదేవి ఇచ్చిన రత్నాల హారంలో ఒక్క పూసను చూసి విసిరేసి సాగాడు. ఎందుకిలా చేశావు అని హనుమాన్ అంటే ఇందులో రాముడు ఉన్నాడేమోనని చూశానని అన్నాడు. తన స్వామి లేని రత్నం స్వర్ణాలు ఎందుకని బదులిచ్చాడు. సీతాదేవి జాడ తెలుసుకోవడం మొదలు రావణాసంహార ఆ తర్వాత అయోధ్యకు తిరిగి వచ్చి పట్టాభిషేకం వరకు రాముడు వెన్నంటే ఉన్నారు. హనుమాన్ రామానుజుని నమ్మిన బంటు అయినా హనుమంతుడిని ఆరాధిస్తే ధైర్యం బలము ఆత్మ శరీరం కలుగుతాయని నమ్మిక. ఆందోళన దూరమవుతాయని కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయని భక్తుల విశ్వాసం. హనుమంతుడిని పవనపుత్ర బజరంగబలి మారుతి అని కూడా అంటారు. అతను చిరంజీవి ఇది భూమిపై శాశ్వతంగా జీవించే అమర జీవులు అంటారు. జయంతి రోజున సుందరకాండ పారాయణం రామలక్ష్మణ చరితం బజరంగ్ బలి పఠనం చేయాలి. శివుని అంశ వాయు పుత్రుడు అర్జునుడికి ప్రియసుకుడు.

**జన్మ వృత్తాంతం**
హనుమంతుడు కేసరి మరియు అంజనలకు జన్మించిన వానరుడు హనుమంతుడిని వాయుదేవుడైన వాయుదేవుని ఖగోళ కుమారుడని అంటారు. తల్లి అంజన్న శాపం కారణంగా భూమిపై జన్మించిన అప్సరస ఆమెకు కొడుకు పుట్టగానే ఈ శాపం నుండి విముక్తి పొందింది. వాల్మీకి రామాయణ ప్రకారం అతను తండ్రి కేసరి ప్రస్తుత కర్ణాటకలో విజయంబనగరం జిల్లాలో హంపి కి సమీపంలో ఉన్న కిస్కింద రాజ్యానికి రాజు బృహస్పతి కుమారుడు అంజన్న బిడ్డను కణాలని శివునికి 12 ఏళ్లపాటు తీవ్రమైన ప్రార్థన చేసిందని చెబుతారు.

### దొరల పాలన అంతం చేసేందుకే

# కాంగ్రెస్‌తో జతకట్టాం : సిపిఐ పార్టీ

**మణుగూరు మే 29( నినాదం న్యూస్) :**
తెలంగాణ రాష్ట్రంలో 10 ఏళ్ల నుండి దొరల పాలన సాగుతుందని ఆ పాలనతో ప్రజలు విసుగెత్తి తిరుగుబాటుకు సిద్ధమయ్యారని అందుకే ఆ పాలనను అంతమొందించేందుకు కాంగ్రెస్ పార్టీ తో జటకట జతకటాల్సి వచ్చింది అని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు అయోధ్య చారి అన్నారు. శుక్రవారం మణుగూరులో పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదేళ్ల బి ఆర్ ఎస్ పార్టీ ఆగడాలు అక్రమాలు ప్రజా వ్యతిరేక చర్యలు పేదవారిపై ఉక్కు పాదం మోపటం లాంటి చర్యలతో మరో తెలంగాణ ఉద్యమం వచ్చే ప్రమాదం ఉండటంతో మీవే కాంగ్రెస్తో జతకట్టి రంగంలోకి దిగాల్సి వచ్చిందని ఆయన స్పష్టం చేశారు. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వంతో చివరి వరకు కలిసి పని చేస్తామని అలాగే ప్రజలకి ఇబ్బందులు కలిగిస్తే సహించేది లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అయినా టిఆర్ఎస్ ప్రభుత్వ అయినా ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజల ఆకాంక్ష కనుగుణంగా పరిపాలన అందిస్తేనే సిపిఐ పార్టీ మద్దతుగా ఉంటుందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రజలకు ఇబ్బంది కలిగించే కార్యక్రమాలు పూనుకుంటే అవసరమైతే కమ్యూనిస్టు పోరాటాలు తప్పవని కాంగ్రెస్ పార్టీకి మర్మగర్భంగా హెచ్చరికలు జారీ చేశారు. వ్యవసాయ సీజన్ వచ్చిన సందర్భంలో సకాలంలో రైతులకు విత్తనాలు పురుగుమందులు పంపిణీ చేసి రైతులు కష్టాలు తీర్చాల్సిన అవసరం కాంగ్రెస్ ప్రభుత్వం పై ఉందని ఆయన స్పష్టం చేశారు. జూన్ నెల ప్రారంభం నుండి రైతులకు సకాలంలో పంట రుణాలు పంపిణీ చేయాలని అలాగే పంట రుణాలపై వడ్డీతోపాటు పంట రుణాలు మాఫీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జూన్ నెలలో ప్రారంభించే స్కూళ్లు కాలేజీలు విషయాల్లో ప్రభుత్వము స్పష్టమైన ఆదేశాలు ఇస్తూ ప్రైవేట్ స్కూల్ ఫీజులు నియంత్రణ కచ్చితంగా పాటించాల్సి ఉందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రభుత్వంలో పని చేస్తున్న



ప్రజాప్రతినిధులు అందరూ ప్రజల అవసరాలను సకాలంలో నెరవేర్చాలని లేదంటే ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరిక జారీ చేశారు. కాగా పినపాక నియోజకవర్గంలో ఉన్న ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యేలు ఒక విషయం గుర్తుంచుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాంతంలో గిరిజనులు గిరిజన నేతలు అందరూ కలిసి గత 40 సంవత్సరాల నుండి అన్నదమ్ముల కలిసి జీవిస్తున్నాము కానీ మీ మిమ్ములను అడ్డం పెట్టుకొని కొంతమంది పార్టీ కార్యకర్తలు దళారులు ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని ఆయన విమర్శించారు. ఇటువంటి దళారులు వ్యవస్థను వెంటనే గుర్తించి ప్రజెంట్ ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యేలు మీ మీ కార్యకర్తలను నియంత్రించాల్సిన అవసరం ఉందని ఆయన హెచ్చరిక జారీ చేశారు. మీ రాజకీయ ద్వార నీ ఇదేవిధంగా ఉంటే కమ్యూనిస్టు పార్టీగా మేమే రంగంలోకి దిగి ఈ అక్రమాలపై భూదందాలపై కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాలు చేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరిక జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సరిరెడ్డి పుల్లారెడ్డి మున్నా లక్ష్మీకుమారి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను ప్రశాంతంగా జరిగేలా చూడాలి

- కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 31 నినాదం న్యూస్:**
జూన్ 9 న నిర్వహించే గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష కు సంబంధించి తీసుకోవలసిన జాగ్రత్తలు, విధి విధానాలపై శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో చీఫ్ సూపరింటెండెంట్ లు, శాఖపరమైన జిల్లా అధికారులు, రూట్ ఆఫీసర్ లు, ఫ్లయింగ్ స్క్వాడ్ లతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ను ఎలాంటి తప్పిదాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలన్నారు. జిల్లాలో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను 13 కేంద్రాల్లో 5468 మంది అభ్యర్థులు హాజరు అవుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. వికారాబాద్ లో 7, తాండూర్ లో 4, పరిగిలో 2 కేంద్రాలలో పరీక్షల నిర్వహణకు అన్ని మౌలిక వసతులతో పాటు ఫర్నిచర్, త్రాగు నీరు, నిరంతర విద్యుత్తు, ఫ్యాన్ లు, టాయిలెట్ లు వుండేలా జాగ్రతలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రంలో అత్యవసరమైన మందులతో పాటు వైద్య సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో మొబైల్, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించకూడదని కలెక్టర్ అధికారులకు సూచించారు. టిఎస్ పిఎస్సి మార్గదర్శకాలకు అనుగుణంగా పరీక్ష నిర్వహించాలని ఆయన సూచించారు. పరీక్ష పత్రాలను స్ట్రాంగ్ రూమ్ నుండి పూర్తి పోలీస్ బందోబస్తు మధ్య, ప్రోటోకాల్ ప్రకారం పరీక్ష కేంద్రాలకు తీసుకురావాలని కలెక్టర్ తెలిపారు. గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షల్లో విధులు నిర్వహించే సిబ్బందికి పూర్తిస్థాయి శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో అనధికార వ్యక్తులు లేకుండా పకడ్బందీ జాగ్రత్తలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, గ్రూప్-1 రీజినల్ కోఆర్డినేటర్ డా.రాజేష్, కలెక్టరేట్ పరిపాలన అధికారి అమరేందర్, కృష్ణ లు ఉన్నారు.

# జిల్లాలో విత్తనాల కొరత లేదు : కలెక్టర్ వి.పి. గౌతమ్

**జిల్లాలో విత్తనాల కొరత లేదు : కలెక్టర్ వి.పి. గౌతమ్**

**ఖమ్మం ప్రతినిధి మే 31(నినాదం న్యూస్):**
.గురువారం కలెక్టరేట్ లో సమావేశ మందిరంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్ తో కలిసి జిల్లా కలెక్టర్ గౌతమ్ విత్తనాలు, వానాకాలం పంట సాగుపై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానాకాలం దగ్గర్లో ఉన్నట్లు, రుతుపవనాలు త్వరలో ప్రవేశించనున్నట్లు తెలిపారు. వచ్చే నెల రోజులు రైతులకు ఎంతో కీలకమని, రైతులు సాగు పనుల్లో నిమగ్నమవుతారని అన్నారు. విత్తన డీలర్లు, డిస్ట్రిబ్యూటర్ లతో వారం క్రిందట సమావేశం నిర్వహించి, విత్తన అమ్మకాలు, రైతులకు సహకారం పై దిశానిర్దేశం చేసినట్లు ఆయన అన్నారు. జిల్లాలో పోలీస్, వ్యవసాయ అధికారులతో టాస్క్ ఫోర్స్ ఏర్పాటుచేసి, ప్రతి విత్తన షాపును తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. అధీకృత విత్తన డీలర్లు రైతులకు, ప్రభుత్వ యంత్రాంగానికి సహకరిస్తామని తెలిపినట్లు ఆయన అన్నారు.పత్తి 2,01,834 ఎకరాల్లో సాగు అంచనా ఉన్నట్లు, ఇందుకై ఎకరాకు 2 ప్యాకెట్ల విత్తనాలు అవసరం కాగా, మొత్తంగా 4 లక్షల ప్యాకెట్లు అవసరం వున్నదని, 5 లక్షల 60 వేల ప్యాకెట్లను ప్రణాళిక చేసినట్లు, ఇప్పటికే జిల్లాకు 4 లక్షల 50 వేల ప్యాకెట్లు అందినట్లు,ఇంకనూ విత్తనాలు రవాణాలో జిల్లాకు వచ్చుటకు ఉన్నట్లు ఆయన అన్నారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని అన్నారు. పచ్చి రొట్టె విత్తనాలు జిల్లాకు 21 వేల 200 క్వింటాళ్ల కేటాయింపు జరగగా, 14 వేల క్వింటాళ్ల విత్తనాలు వచ్చాయని, ఇప్పటికి 11 వేల క్వింటాళ్ల విత్తనాలు అమ్ముడవగా, ఇంకనూ 3 వేల క్వింటాళ్ల విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇంకనూ 7 వేల క్వింటాళ్లు త్వరలో వస్తాయన్నారు. విత్తనాలను ప్రభుత్వం 60 శాతం సబ్సిడీపై రైతులకు అందిస్తున్నదని ఆయన తెలిపారు. రైతులు పాస్ బుక్ తో వస్తే, రెండున్నర ఎకరాలకు ఒక బ్యాగ్ రైతులకు సబ్సిడీపై అందిస్తామన్నారు. షాపులలో సేల్స్




మెన్ పెంచుతామని ఆయన తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విత్తన విక్రయ కేంద్రాల్లో మౌళిక సదుపాయాల కల్పన చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.సమావేశంలో లిపోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూలి గ్రామాల్లో రైతులకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాలో పోలీస్, వ్యవసాయ అధికారులతో 21 టాస్క్ ఫోర్స్ బృందాలు ఏర్పాటుచేసి, తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు. లిలూజ్ విత్తనాలు, లైసెన్స్ లేకుండా అమ్మకాలు, కాలం చెల్లిన విత్తనాల అమ్మకాలు, అధిక ధరలకు అమ్మకాలు దృష్టికి వస్తే సమాచారం ఇవ్వాలన్నారు.లి రైతుల సంక్షేమం కోసం సమిష్టిగా బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, వ్యవసాయ శాస్త్రవేత్త డా. రవి కుమార్, జిల్లా ఉద్యానవన అధికారి వెంకట రమణ, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బిల్డింగ్ పర్మిషన్ లేకుండా నడుపుతున్న గీతాంజలి పాఠశాల పై చర్యలు తీసుకోవాలిలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అక్బర్, సతీష్




**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 31 నినాదం న్యూస్:**
భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు అక్బర్ జిల్లా కార్యదర్శి సతీష్ మాట్లాడుతూ వికారాబాద్ ప్రాంతంలో ఉన్నటువంటి గీతాంజలి హై స్కూల్ బిల్డింగ్ పర్మిషన్స్ లేకుండా పర్మిషన్స్ లేకుండా పాఠశాలను నడుపుతున్నారు అలాగే అడ్మిషన్ వరకు చేసుకుంటూ విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేయడం జరుగుతుంది విద్యార్థులు ఆడుకోవడానికి గ్రౌండ్ సౌకర్యం లేకుండా కరెంటు తీగలు దగ్గర బిల్డింగ్ నడుపుతున్నారు, ఈ బిల్డింగ్ కి ఫైర్ సేఫ్టీ అలాగే బిల్డింగ్ పర్మిషన్ కూడా లేదు అలాగే ప్రగతి వేదిక్ హై స్కూల్స్ కూడా ఇదే విధంగా నడుపుతున్నటువంటి పరిస్థితి ఉంది స్థానికంగా ఉన్నటువంటి ఎంఈఓ ఇష్టానుసారంగా పర్మిషన్స్ ఇస్తున్నారు పలుమార్లు చెప్పిన పట్టించుకోవడం లేదు వెంటనే విద్యాధికారి డిఇఓ గారు స్పందించి ఈ స్కూల్స్ పర్మిషన్స్ రద్దు చేయాలని అలాగే ప్రైవేట్ పాఠశాలలు ఇష్టానుసారంగా అడ్మిషన్స్ పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి ఫీజులు వసూలు చేస్తూ పుస్తకాలు కూడా విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే అమ్ముతున్నటువంటి పరిస్థితి ఉంది వెంటనే ఈ స్కూల్స్ పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ వికారాబాద్ జిల్లా కమిటీ డిమాండ్ చేయడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అక్బర్ జిల్లా కార్యదర్శి సతీష్ జిల్లా కమిటీ సభ్యుడు ముత్యం, అరవింద్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

### ప్రైవేట్ చిట్‌ఫండ్స్, ఫైనాన్స్ కంపెనీలు,

# వెహికిల్ ఫైనాన్స్ వారి ఆగడాలను అరికట్టాలి

**ఖమ్మం ప్రతినిధి మే 31(నినాదం న్యూస్):**
సీపీఐ (ఎం) ఆధ్వర్యంలో ఖమ్మం ఖమ్మం నగరంలో ప్రైవేట్ చిట్‌ఫండ్స్, ఫైనాన్స్ కంపెనీలు, వెహికిల్ ఫైనాన్స్ వారి ఆగడాలను ఖమ్మం నగరంలో ప్రైవేట్ చిట్‌ఫండ్స్, ఫైనాన్స్ కంపెనీలు, వెహికిల్ ఫైనాన్స్ కంపెనీల వారు, వారు యిచ్చిన అప్పులను రికవరీ చేసుకొనుటకు రికవరీ బాయ్స్‌తో లోన్లు తీసుకున్న వారిపై దౌర్జాన్యాలు, బెదిరింపులకు పాల్పడుతున్నారన్నీ సీపీఐ (ఎం) పార్టీ ఆధ్వర్యంలో నగర ఎ.సి.పి రమణమూర్తి ని పార్టీ ప్రతినిధి బృందం కలిసి వినతి పత్రం అందజేశారు. నగరంలో ఫైనాన్స్ కంపెనీలు, వారి ప్రతినిధులు చేస్తున్న దౌర్జన్యం ఆగడాల విషయాల పైన చర్చించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రైవేట్ ఫైనాన్స్, చిట్ ఫండ్స్ వారు, వెహికిల్ ఫైనాన్స్ వారు తామిచ్చిన అప్పులను లీగల్‌గా వసూలు చేసుకుంటే ఎవరికీ ఇబ్బంది వుండదు. కానీ అలా కాకుండా బెదిరింపుల ద్వారా వసూలు చేయాలని ఫైనాన్స్ కంపెనీలు రికవరీ బాయ్స్‌ను వారి ఇళ్ళ మీదకు పంపి గలాటా చేస్తున్నారని ఆరోపించారు. దీని వల్ల మానసిక ఒత్తిడికి గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్న కొన్ని సంఘటనలు కూడా తమ దృష్టికి వచ్చాయన్నారు. అదేవిధంగా ఈ మధ్య కాలంలో రాజస్థాన్‌కు చెందిన ఒక కార్మికుడు ప్రైవేట్ వెహికిల్ ఫైనాన్స్ వద్ద వెహికిల్ కోసం ఫైనాన్స్ తీసుకుని కట్టలేకపోతే రికవరీ కోసం అతని వెంటపడి తరుముతూ పోతున్న సందర్భంలో అతను కాల్వలో పడి మరణించాడని గుర్తు చేశారు. ఇలాంటి ఆగడాలు ప్రైవేట్ చిట్స్, ఫైనాన్స్, వెహికిల్ ఫైనాన్స్ వారి ద్వారా జరగకుండా చూడాలని వారన్నారు. ప్రైవేట్ ఫైనాన్స్ ఆగడాలు ఇలానే కొనసాగితే పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు చేపడుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు



వై. విక్రమ్, జిల్లా కమిటీ సభ్యులు నందిపాటి మనోహర్, యర్రా శ్రీనివాసరావు, ఎం.ఏ. జబ్బార్, ఎస్. నవీన్ రెడ్డి, నాయకులు మీరా సాహెబ్, మండల కార్యదర్శులు భూక్య శ్రీనివాస్, బోడపట్ల సుదర్శన్, బత్తిని ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతి నిరాకరణ

- గ్రూప్ 1 అభ్యర్థులు 1 నుండి టిజిపిఎస్సి వెబ్సైట్‌లో అందుబాటులో హాల్‌టికెట్స్
- కమిషన్ వెబ్సైట్‌లో ప్రాక్టీస్ కొరకు నమూనా ఓఎంఆర్ షీట్లు
- 9న ఉదయం 9 గంటల వరకు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి
- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మే 31 (నినాదం న్యూస్):** జూన్ 9న నిర్వహించనున్న గ్రూప్- 1 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు జూన్ 1 నుండి టిజిపిఎస్సి వెబ్సైట్ నుండి హాల్ టిక్కెట్‌లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. కమిషన్ వెబ్‌సైట్ https://www.tspsc.gov.inహాల్ టికెట్స్ అందుబాటులో ఉంచబడ్డాయని అన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఓ.ఎం.ఆర్ మోడ్‌లో ప్రిలిమినరీ టెస్ట్ (ఆబ్జెక్టివ్ టైప్) జూన్ 9 ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. అభ్యర్థులను ఉదయం 9 గంటల నుంచి పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారని, ఉదయం 10 గంటలకు పరీక్షా కేంద్రం గేట్ మూసివేయబడుతుందన్నారు. ఉదయం 10 గంటల తర్వాత అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించరని ఆయన పేర్కొన్నారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రం నిర్ధారించుకోవడానికి అలాగే చివరి నిమిషంలో ఎలాంటి పొరపాట్లుకు, గందరగోళానికి గురికాకుండా సకాలంలో చేరుకోవడానికి పరీక్షకు ఒక రోజు ముందు పరీక్షా కేంద్రాన్ని పరిశీలించుకోవాలని సూచించారు. పరీక్షకోసం అభ్యర్థులకు ముందుగా ముద్రించిన వివరాలతో కూడిన వ్యక్తిగతీకరించిన ఓ.ఎం.ఆర్ జవాబు పత్రం అభ్యర్థులకు అందించబడుతుందిని తెలిపారు.అభ్యర్థులు పరీక్ష ప్రారంభానికి ముందు ఓ.ఎం.ఆర్ జవాబు పత్రం, ప్రశ్నాపత్రం బుక్‌లెట్‌పై ముద్రించిన సూచనలను పరిశీలించుకోవాలని అన్నారు. బబ్లింగ్ మొదలైన వాటి కోసం సూచనలు, విధానాన్ని అర్థం చేసుకోవడానికి నమూనా ఓ.ఎం.ఆర్ షీట్ కమిషన్ వెబ్‌సైట్ https://www.tspsc.gov.inలో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. అభ్యర్థులు మోడల్ ఓఎంఆర్ జవాబు పత్రాన్ని డౌన్‌లోడ్ చేసుకుని ఓఎంఆర్ జవాబు పత్రంలో ఎలాంటి పొరపాట్లుకు తావు లేకుండా నింపడానికి ,పశ్న పేపర్ బుక్‌లెట్ నంబర్‌కు సంబంధించిన తగిన సర్కిల్‌లను డార్క్ (బబ్లింగ్) చేయడానికి ప్రాక్టీస్ చేయాలని సూచించారు. అభ్యర్థులు పరీక్ష సమయం పూర్తయ్యే వరకు పరీక్ష హాలు నుండి బయటకు వెళ్ళడానికి అవకాశం లేదని, పరీక్ష హాల్ నుండి బయటకు వచ్చే ముందు అభ్యర్థి జవాబు పత్రాన్ని ఇన్విజిలేటర్‌కు అందజేయాలని తెలిపారు.

## విత్తనాలు కొనే ముందు రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

### మండల వ్యవసాయ అధికారి

**పలిమేల,మే 31 (నినాదం న్యూస్):** శుక్రవారం పలిమెల మండలం లోని పంకెన గ్రామంలో విత్తనాల కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలుపై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది దీనిలో భాగంగా వ్యవసాయ విస్తరణ అధికారి పృథ్వీ రాజ్ మాట్లాడుతూ మీ గ్రామంలోగానీ, మీమండలంలోగానీ, మీ జిల్లాలోగానీ లైసెన్స్ డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు తీసుకోవాలి, తీసుకున్న విత్తనాలకు బిల్ తీసుకోవాలి, బిల్లు పైన విత్తన కంపెనీ పేరు, విత్తనరకం, బ్యాచ్ నంబర్, లాట్‌నంబర్, రేట్ ఉండాలి, విత్తన ప్యాకెట్ పైన తయారైన తేది, కాలం ముగిసే తేది చూసుకోవాలి, ఎక్కోవ ధరకు అమ్మే వారి పేరు మీ మండలవ్యవసయ అధికారికి చెప్పాలి,ప్రక్కజిల్లా నుండి పక్కరాష్ట్రాల నుంచి ఎవరైనా తక్కోవ ధరకు, లూజ్ విత్తనాలు ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మడానికి వస్తే వారివద్ద కొనవద్దు వారి సమాచారం అందించగలరు. రశీదు ను పంట కాలం పూర్తి అయ్యే వరకు జాగ్రత్తగా దాచుకోవాలి అని సూచించడం జరిగింది.

## ఉపాధి హామీ కూలీలకు కూల్ డ్రింక్స్ పంపిణీ



**కాటారం, మే 31 (నినాదం న్యూస్):** గారెపల్లి ట్రాక్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం గారెపల్లి అట్టి చెరువులో ఉపాధి హామి పని చేస్తున్న సుమారు 400 వందల మంది కూలీలకు థమ్సప్, స్ప్రైట్ కూల్ డ్రింక్స్ పంపిణీ చేయడం జరిగింది. అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో ఉపాధి హామీ కూలీల దాహం తీర్చే ఉద్దేశంతో కూల్ డ్రింక్స్ పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. త్వరలోనే నూతన అధ్యక్షున్ని ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. ఉపాధి హామి కూలీలు ట్రాక్టర్ అసోసియేషన్ సభ్యులను అభినందించారు.కార్యక్రమంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు అబినవేని ఐలయ్య,ఉపాధ్యక్షులు మాచెర్ల రాజేందర్, పసుల శంకరయ్య, ప్రధానకార్యదర్శి చీమల సత్యం,కోశాధికారి కారెంగళ సమ్మయ్యగౌడ్, ప్రచార కార్యదర్శి పొట్ట రమేష్, సంయుక్త కార్యదర్శి గంట ఎర్రయ్య, సభ్యులు కొట్టే శంకరయ్య, మాచెర్ల సత్యం,చీమల మల్లయ్య, ఉప్ప సంతోష్, కనుకుంట్ల శ్రీనివాస్, రజాక్,తోట సతీష్, బండం కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ విచారణ వేగవంతం చేయాలి

### డాక్టర్ చినుకాని శివ ప్రసాద్, సహస్ర ఫౌండేషన్ చైర్మన్



**చౌటుప్పల్ మే 31(నినాదం న్యూస్):** గత ప్రభుత్వంలో జరిగినటువంటి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం విచారణను ప్రస్తుత గవర్నమెంటు త్వరగా విచారణ జరిపి నిందితులపై చర్యలు తీసుకోవాలని సహస్ర ఫౌండేషన్ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర ఆయుష్ డాక్టర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు చినుకానీ శివప్రసాద్ ఒక ప్రకటనలో తెలపడం జరిగినది. గత ప్రభుత్వం కనుసానల్లో ఫోన్ టాపింగ్ వ్యవ హారం ప్రతిపక్షాలపై అనేకమంది రాజకీయ, ప్రభుత్వ అధికా రులపై జడ్జీల పై ఫౌంటయాపింగ్ చేసినటువంటి నిందితులను త్వరగా విచారణ జరిపి అసలైన నిందితులని విచారించి, ఇటువంటి వ్యవహారాలు ముందు ముందు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా తెలపడం జరుగుతుంది.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచాలి

### ఆర్డీవో సూర్యనారాయణ



**కోదాడ,మే 31(నినాదం న్యూస్):** విద్యా సంవత్సరం జూన్ 12 నుండి ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులు కల్పించాలని కోదాడ ఆర్డిఓ సిహెచ్ సూర్యనారాయణ అన్నారు. శుక్రవారం కోదాడ ఆర్డీవో కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో అమ్మ ఆదర్శ పాఠశాల పనుల నిర్వహణ బడిబాటపై సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. జూన్ 7వరకు అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జూన్ 3 నుండి 19 వరకు జరిగే బడిబాటలో రెవెన్యూ పంచాయతీరాజ్ శిశు సంక్షేమ అంగన్వాడి శాఖలు విద్యాశాఖతో సమన్వయమై భాగస్వాములు కావాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచి ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని, బడి అందరి బాధ్యత అని అమ్మ ఆదర్శ కమిటీలు పాఠశాల బాధ్యతలను నిర్వర్తించాలన్నారు. కోదాడ మండల విద్యాధికారి సలీం షరీఫ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తాసిల్దార్ సాయగౌడ్, ఎంపిడిఓ, కోదాడ పట్టణ సీఐ రాము మెప్మా పిడి,ఏపీఎంలు,ఎంపీఈవోలు అంగన్వాడీ సూపర్వైజర్లు ప్రధానోపాధ్యాయులు,అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్లు పాల్గొన్నారు..

## పంటకు విత్తనాల నిలువలు సరిపడా ఉన్నాయి..

### నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు: నల్గొండ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన.



**నల్గొండ బ్యూరో, మే 31(నినాదం న్యూస్):** నల్గొండ జిల్లాలో ఈ వానాకాలం పంటకు సంబంధించి విత్తన నిలువలు సరిపడా ఉన్నాయని, రైతులు ఆందోళన చెందొద్దని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన అన్నారు.శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యలయంలోని సమావేశ మందిరంలో వ్యవసాయ అధికారులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. జిల్లాలోని అన్ని మండలాలలో సరిపడా విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, ఎటువంటి కొరత లేదని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.జిల్లాలో లైసెన్స్ ఉన్న డీలర్ల వద్ద మాత్రమే ప్యాకేజీలో ఉన్న విత్తనాలు కొనుగోలు చేయాలని, ఒకవేళ లూజ్ విత్తనాలు అమ్ముతున్నట్లుదృష్టికి వస్తే అధికారులకు తెలియజేయాలని కోరారు. ఇందుకోసం హెల్ప్‌లైన్ నెంబర్‌ని ఏర్పాటు చేశామని ఎక్కడైనా నకిలీ విత్తనాలు అమ్ముతున్నట్లు తెలిస్తే హెల్ప్ లైన్ నెంబర్. 7288800023కి ఫోన్ చేసి తెలపాలని కోరారు.నకిలీ విత్తనాలను అరికట్టడానికి, నకిలీ విత్తనాలు అమ్మే వాళ్లపై ఉక్కు పాదం మోపడానికి క్షేత్రస్థాయిలో పోలీసులు, వ్యవసాయ శాఖ అధికారులు, రెవెన్యూ అధికా రులతో కూడిన టీంలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఆథరైజ్డ్ డీలర్ల వద్ద కాకుండా బయట విత్తనాలు కొని రైతులు మోసపోవద్దని కోరారు.ఒకవేళ ఏడీలర్ అయినా రైతులను తప్పుదోవ పట్టించిన, లూజు విత్తనాలు అమ్మిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే తమ టీమ్స్ ద్వారా మిర్యాలగూడ, శాలిగౌరారం మండలాల్లో నకిలీ విత్తనాలు అమ్ముతున్న వారిపై పిడి యాక్ట్ నమోదు చేసి విత్తనాలను సీజ్ చేశామని తెలిపారు. గత ఏడాది కంటే ఈ ఏడాది ఎక్కువ విత్తన నిల్వలు ఉన్నాయన్నారు.. జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అన్ని మండలాలలో 941 అవుట్లెట్లు ఏర్పాటు చేయడం జరిగిందని, విత్తనాలు అవసరమైన రైతులు ఈ ఔట్లెట్ల ద్వారా మాత్రమే కొనాలని తెలిపారు .ప్రభుత్వ ఆధ్వర్యంలో జీలుగా విత్తనాలను 30కిలోలు1116 రూపాయలకు, పిల్లిపెసర 40కిలోలు 1084 రూపాయలు,పత్తి విత్తనాలు 475 గ్రాములు 864 రూపాయల చొప్పున అమ్ముతున్నట్లు ఆమె తెలిపారు.ఈ మీడియా సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూర్ణచంద్రరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్, సమాచార శాఖ సహాయ సంచాలకులు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఉద్యోగి జీవితంలో బాధని, సంతోషాన్ని కలిగించే క్షణం

### ఎంపిడిఓ బి. రవి కుమార్



**కేసముద్రం, మే 31, (నినాదం న్యూస్):** పదవీ విరమణ అనేది ప్రతీఉద్యోగి జీవితంలో తప్పనిసరి అని ఇది సంతోషము, బాధ మిళితమైన ఒక ప్రత్యేక క్షణం అని ఎంపిడిఓ బి. రవికుమార్ అన్నాడు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఉద్యోగి పాశం లక్ష్మయ్య పదవీ విరమణ కార్యక్రమంలో సభాధ్యక్షుడిగా ఎంపిడిఓ బి.రవికుమార్ పాల్గొన్నారు.ఎంపీడీవో బి.రవి కుమార్ మాట్లాడుతూ ఎంతోమంది ఎంపిడిఓలు అధికా రులు వచ్చారు. పోయారు.కానీ లక్ష్మయ్య మాత్రం సబ్‌ఆర్డినేట్‌గా అందరితో యెంతో వినమ్రంగా సౌమ్యంగా అధికారులకు, కార్యాలయానికి, ప్రజలకు అటెండర్‌గా సేవచేశారని కొనియా డారు. ఎంపీపీ చంద్రమోహన్ పాశం లక్ష్మయ్యను ఘనంగా సన్మానించారు. తమ జీవితంలో కొన్ని దశాబ్దాలు పెనవేసుకు పోయిన కార్యాలయాన్ని విడచి పోతున్నదుకు బాధ వున్నప్పటికీ, తన వారితో పూర్తి సమయాన్ని గడపటానికి అవకాశం ఉంటుంది కాబట్టి తన కుటుంబానితో శేషజీవితాన్ని ఆనందంగా, ఆరోగ్యంగా గడపాలని కోరారు.ఈకార్యక్రమం మొత్తం సూపరింటెండెంట్ ప్రసాద్ రావు, కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ప్రసాద్ రావు, ఏపిఎం రాజీర్, ఏపిఓ ప్రదీప్. పంచాయతీ సెక్రటరీలు,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పత్తి విత్తనాలు కొనుగోలులో రైతులు జాగ్రత్త: ఏఈఓ శివకృష్ణ



**కాటారం మే 31 నినాదం న్యూస్):** పత్తివిత్తనాలు కొనుగోలు చేసే రైతులు తగిన జాగ్రత్తలు పాటిం చాలని మహా ముత్తారం మండల వ్యవసాయ అధికారి ఏఈఓ శివకృష్ణ సూచించారు. మహా ముత్తారం మండలంలోని పోలారం గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో రైతులతో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం నుంచి లైసెన్స్ పొందిన దుకాణాల నుంచి మాత్రమే పత్తి విత్తనాలను కొనుగోలు చేయాలని సూచించారు. కొనుగోలు చేసిన వెంటనే బిల్లు తప్పకుండా తీసుకో వాలని చెప్పారు. పత్తిసాగు చేసే రైతులు పంటకు సంబంధించిన చీడల నివార ణకు తమ గ్రామాల్లో అందుబాటులో ఉన్న ఏఇఓ. లను సంప్రదించి సలహాలు, సూచనలు తీసుకోవాలని తెలిపారు. గ్రామాల్లో దుకాణదారులు ఇచ్చే సలహాలు పాటించి, ఇష్టానుసారంగా పురుగుల మందులు, ఎరువులను వినియోగించి పంట నష్టం, తక్కువ దిగుబడి తదితర సమస్యలకు గురికారాదని శివ కృష్ణ సూచించారు. పంటలకు సంబంధించిన సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చి తగిన సలహాలు, సూచనలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని ర్యాలీ

- ర్యాలీ ప్రారంభించిన డా. సాంబశివరావు డిఎంఅండ్‌హెచ్‌ఓ




**వరంగల్ జిల్లా ప్రతినిధి మే 31 (నినాదం న్యూస్) :** ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో హసన్‌పర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ర్యాలీని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ బ్యానర్లు, ప్లకార్డులు, నినాదాలతో తహశీల్దార్ కార్యలయం వరకు నిర్వహించి మానవహారం నిర్వహించారు. అనంతరం ఎన్‌సిడి కాన్ఫరెన్స్ హాల్‌లో డిఎంహెచ్‌ఓ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి శ్రీనివాస హార్ట్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ రామక శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరైనారు.ఈ సందర్బంగా డిఎంహెచ్‌ఓ డాక్టర్ సాంబశివరావు, డాక్టర్ రామక శ్రీనివాసు మాట్లాడుతూ ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని 1987లో ప్రారంభించారని, పొగాకు ఉత్పత్తుల వాడకమూలంగా క్యాన్సర్ బారిన పడే అవకాశం ఉందని, ధూమపానం ఆరోగ్యానికి హానికరమని, పొగాకు ఉత్పత్తులను వాడి ఎక్కడపడితే అక్కడ ఉమ్మివేయడం వలన పర్యావరణానికి ముప్పని అన్నారు. విద్యా శాఖ సహకారంతో జిల్లాలో 72విద్యాసంస్థలతో అవగాహన కార్యక్రమాలు నిర్వ హించి టొబాకో ఫ్రీసంస్థలుగా ప్రకటించడం జరిగినదని, పొగాకు మహమ్మారి, దాని వలన సంభవించే నివారించదగిన మరణాలు, పొగాకు ఉత్పత్తులను వాడడం ద్వారా వచ్చే వ్యాధులపైన ప్రపంచ ఆరోగ్య సంస్థ దృష్టిని కేంద్రీకరించిందన్నారు. మరణాలకు ప్రధాన కారణమని అసంక్రమిత వ్యాధులైన హృదయ సంబంధ వ్యాధులు, క్యాన్సర్, దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధులు, మధుమేహం, 30 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న పెద్దలలో మరణాలకు పొగాకు కారణంగా ఉంటున్నాయి. వైద్య ఆరోగ్యశాఖతో పాటు విద్య శాఖ, పోలీసు, వ్యవసాయ శాఖ వారు అవగాహన కార్యక్రమాలతో పాటు పొగాకు నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలన్నారు. పొగాకు ఉత్పత్తులను వాడబోమని ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఉమా శ్రీ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ మదన్ మోహన్ రావు, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ ఓ డాక్టర్ యాకూబ్ పాషా, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఉమాశ్రీ, డాక్టర్ హిమ బిందు, డాక్టర్ ఇఫ్టూర్ అహ్మద్, డాక్టర్ ప్రభు దాస్, డాక్టర్ అనిల్ రెడ్డి, జిల్లా మాస్ మీడియా అధికారి అశోక్ రెడ్డి, ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్లు, సి హెచ్ ఓ మాధవరెడ్డి, ఎన్ సి డి కోఆర్డినేటర్ రామ్ చందర్, నరేశ్, సూపర్ వైజర్లు, ఆరోగ్యశాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ ఛాంబర్ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి

### గోమాత అన్నదానం ప్రారంభించిన వరంగల్ ఛాంబర్ అధ్యక్షులు బొమ్మినేని



**వరంగల్ జిల్లా ప్రతినిధి మే 31 (నినాదం న్యూస్) :** వరంగల్ వ్యవసాయ మార్కెట్ లోనిశ్రీలక్ష్మి గణపతి సహిత అభయాంజనేయ స్వామి దేవస్థానంలో హనుమాన్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం ఉదయం 8:30 గంటల నుండి వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ నిర్వహించినారు.ఇట్టి కార్య క్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బొమ్మినేని రవీందర్‌రెడ్డి గోమాతకు అన్న ప్రసాద ములు పెట్టి అన్నదాన కార్యక్రమమును ప్రారంభించినారు. కార్యక్రమంలో ఛాంబర్ గౌరవ ప్రధాన కార్యదర్శి మడూరి వేద ప్రకాష్, అన్ని సెక్షన్ల అధ్యక్ష కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, అనేకమంది హనుమాన్ మాలదారులు, రైతు సోదరులు, వ్యాపారులు, మార్కెట్ సిబ్బంది, గుమస్తాలు, వివిధ రకాల హమాలీ కార్మిక సోదరులు, దాదాపు 8000 మంది పాల్గొన్నారు.

## కల్తీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు


### కోదాడ రెవెన్యూ డివిజనల్ అధికారి సూర్యనారాయణ



**కోదాడ,మే 31(నినాదం న్యూస్):** రైతులకు నాణ్యమైన విత్తనాలు అమ్మాలని, కల్తీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ అన్నారు. శుక్రవారం పట్టణంలో టౌన్ సీఐ రాము, తహసీల్దార్ సాయిగౌడ్, వ్యవసాయ అధికారి పాలెంరజనీతో కలిసి విత్తన దుకాణాలను తనిఖీ చేసారు.రైతులకు నాణ్యమైన విత్తనాలు అమ్మాలని, బిల్ రశీదు ఇవ్వాలని, రైతులకు సరిపడ విత్తనాలను అందు బాటులో ఉంచాలని విత్తన డీలర్లులకు ఆర్డీవో ఆదేశించారు. నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కోదాడ టౌన్ సీఐ రాము విత్తన డీలర్లులను హెచ్చరించారు. ఈ తనిఖీలో రైతులు, విత్తన డీలర్లు, అధికారుల పాల్గొన్నారు.

## గద్దె రామారావు సేవలు మరువలేనివి

### అనంతగిరి ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు



**కోదాడ,మే 31(నినాదం న్యూస్):** అనంతగిరి మండలం వాయిల సింగారం గ్రామ మాజీ సర్పంచ్ గద్దె రామారావు గ్రామ అభివృద్ధిలో భాగంగా చేసిన సేవలు మరువలేనివని అనంతగిరి ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం 9వ వర్ధంతి సందర్భంగా ఎంపీపి, ప్రజలు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎంపీపీ మాట్లాడుతూ విద్యుత్ సమస్యతో ఇబ్బందులు పడుతున్న గ్రామానికి మొట్టమొదట విద్యుత్ తీసుకోవచ్చు గ్రామంలో వెలుగులు నింపారని గుర్తు చేశారు. కోదాడ నుండి సింగవరం రోడ్డు వేయటంలో, పేదలకు పట్టా గృహాలు, గ్రామానికి బడిగుడి రావడా నికి ముఖ్య కారణం ఆయననే పేర్కొన్నా రు. కార్యక్రమంలో తెలుగు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు, గద్దె రఘు, మాజీ సర్పంచ్ వెంపటి వెంకటేశ్వరరావు,మిల్లు వెంకటయ్య, తెల్లబల్లి సొసైటీ చైర్మన్ బుర్రా వెంకటేశ్వర్లు ,కొల్లు సుబ్బారావు,నందిగామ శ్రీనివాస్,గుండ్లపల్లి వెంకన్న, గద్దె చినరామా రావు,కొండేటి కోటయ్య, పగిడి రామారావు, బొర్ర యశ్వంత్,బొర్ర నవీన్,జయవరపు నరేందర్,మ రామారావు కుటుంబ సభ్యులు ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు


### కేసముద్రం ఎంఆర్ఓ దామోదర్, ఎస్ఐ వంశీదర్, ఏఓ వెంకన్న



**కేసముద్రము, మే31, (నినాదం న్యూస్):** శుక్రవారం కలెక్టర్ కలెక్టర్, జిల్లా ఎస్పీ,జిల్లా వ్యవ సాయ అధికారి మహబూబాద్ ఆదేశాల మేరకు, కేసముద్రం, ఇనుగుర్తి మండలాల విత్తన, ఎరువుల డీలర్లకు రైతు వేదిక కేసముద్రంలో వానాకాలం 2024 గాను విత్తన సరఫరా మీద అదేవిధంగా విత్తనాలు అమ్మేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మీద మండల టాస్క్‌ఫోర్స్ టీం కేసముద్రం తాహసిల్దార్ మండల వ్యవసాయ అధికారి కేసముద్రం స్టేషన్‌హౌస్ ఆఫీసర్ కేసముద్రం ఆధ్వర్యంలో డీలర్లకు పలు సూచనలు చేశారు.వారు మాట్లా డుతూ డీలర్లు ప్రభుత్వం అనుమతించిన విత్తనాలు మాత్రమే రైతులకు విక్రయించాలని అదేవిధంగా ప్రతికంపెనీకి సంబంధించినటు వంటి విత్తన ప్రిన్సిపుల్ సర్టిఫికెట్స్, రైతుల వారిగా రిజిస్టర్లు మెయింటైన్ చేయాలని, స్టాక్ రిజిస్టర్ అప్డేట్ చేసుకోవాలని, స్టాక్‌బోర్డు విధిగా మెయింటైన్ చేయాలని, రైతులకు విధిగా బిల్లు ఇవ్వాలని వారు సూచించారు. రైతులకు ఎటువంటి విత్తన కొరత లేకుండా చూడాలని సూచించారు. బిజీ త్రీ పత్తివిత్తనాలకు అనుమతి లేనందున అటువంటి విత్తనాలు ఎవరైనా అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.గ్రామాలలో అపరిచితవ్యక్తులు ఎవరైనా నకిలీవిత్తనాలు లేదా అనుమతిలేని విత్తనాలు లేదా లూజు విత్తనాలు ఎవరైనా రైతులకు విక్రయిస్తే వ్యవసాయ శాఖవారికి గాని పోలీస్‌శాఖ వారికిగాని వ్యవసాయ విస్తరణ అధికారులకుగాని తెలిపాలని సూచించారు. కార్యక్రమంలో కేసముద్రం మండల తాసిల్దార్ టీ దామోదర్,స్టేషన్‌హౌస్ ఆఫీసర్ ఎం వంశీధర్, మండల వ్యవసాధికారి వెంకన్న, వ్యవసాయ విస్తరణ అధికారులు డీలర్లు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సహకారంతోనే డిపో అభివృద్ధికి కృషి

### రిటైర్డ్ డిపో మేనేజర్, రాజీవ్ ప్రేమ్ కుమార్



**చింతపల్లి, మే 31 (నినాదం న్యూస్)** డిపో ఉద్యోగులందరి సహకారంతోనే డిపో అభివృద్ధికి కృషిచేయడం జరిగిందని దేవరకొండ ఆర్టిసిడిపో మేనేజర్‌గా పదవీ విరమణ పొందిన రాజీవ్ ప్రేమ్ కుమార్ అన్నారు. దేవరకొండ డిపో మేనేజర్‌గా గత మూడు సంవత్సరాలుగా డిపో అభివృ ద్ధికి ఎంతో కృషి చేసిన ఆయన శుక్రవారం పదవీ విరమణ చేశారు.ఆయనతోపాటు ఇతర ఉద్యోగులు ఎడిసి.వెంకటేశ్వర్లు, డ్రైవర్ కె.శ్రీనివాసులు కూడా పదవీ విరమణ పొందారు. డిపో అసి స్టెంట్ మేనేజర్ పగడాల సైదులు, వెల్ ఫేర్ కమిటీ సభ్యులు పాండురంగాచారి, రాంకోటి, టి ఐ.2, వహీద్, టిఐ3ఆర్ ఎస్‌రావు, డివి.నారాయణ, ఎన్‌వి.నారాయణలతోపాటు ఇతర డిపో ఉద్యోగులు, పదవీ విరమణ పొందిన వారి బంధు మిత్రులు పదవీ విరమణ పొందిన వారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. పదవీ విరమణ పొందిన డిపో మేనేజర్ రాజీవ్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగుల సహకారంతో డిపోను రాష్ట్రంలోనే ఐదవ స్థానంలో నిలిపినట్లు చెప్పారు. డిపోలో పనిచేస్తున్న ఉద్యోగులందరితో స్నేహపూర్వక వాతావరణం లో పనిచేస్తూ డిపో అభివృద్ధికి ఎంతో కృషి చేశానని ఆయన గుర్తు చేశారు. తనకు ఎంతగానో సహకరించిన డిపోలో పని చేస్తున్న వారందరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్టిసి ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# వంద శాతం విద్యార్థుల నమోదు జరగాలి






## కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

**వనపర్తి జిల్లా ప్రతినిధి మే 31(నినాదం న్యూస్)** ఈ విద్యా సంవత్సరంలో ఏఒక్క బడిఈడు పిల్లలు బడి బయట లేకుండా ప్రతిఒక్కరికీ పాఠశాలలో చేర్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం ఐడిఒసిలోని సమావేశ మందిరం లో బడిబాట కార్యక్రమం సన్నద్ధత పై సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రతిఒక్కరూ చదువు కోవాలని, ఎలాంటి భేదభావం లేకుండా చదువుకునే హక్కు ప్రతి ఒక్క పిల్లలకు కల్పిం చడం జరిగిందన్నారు. పేదరికం, నిరక్షరాస్యత, ప్రత్యేక పరిస్థితుల ప్రభావం వల్ల కొంత మంది పిల్లలు పాఠశాలలకు వెళ్లకుండా చదువుకు దూరం అవుతారని, ఎలాంటి వాటిని గుర్తించి పాఠశాలల్లో పేర్లు నమోదు చేయించాలన్నారు. కొంతమంది తల్లిదండ్రులు వారి ఆర్థిక స్థోమత లేకున్నా తమ పిల్లల భవిష్యత్తు బాగుండాలని అప్పులు చేసి ప్రైవేట్ పాఠశాలలకు పంపిస్తున్నా రని ప్రభుత్వ పాఠశా లల్లో జరుగుతున్న నాణ్య మైన విద్యపై వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. బడిబాట కార్యక్రమం జూన్3నుండి 19 వరకు నిర్వహిం చడం జరుగుతుందనీ, షెడ్యూల్ ప్రకారం రోజువారీ కార్యక్రమాలు నిర్వహిస్తూ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడం జరిగిందని దీనికి తోడు ప్రభుత్వ పాఠశాలల్లో నైపుణ్యం ఉన్న ఉపాధ్యా యులు ఉన్నారని అలాంటప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లోనే అధికంగా నమోదు చేయించాలని తెలిపారు. మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించాలని, షెడ్యూల్ ప్రకారం జూన్ 3 నుండి 19 వరకు గ్రామాల్లో సమావేశాలు నిర్వహిస్తూ, విద్యార్థులను గుర్తించి విద్య ప్రాముఖ్యతను వివరిస్తూ వారికి ప్రభుత్వ పాఠశాలల్లో పేర్లు నమోదు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎఫ్ఎల్ఎన్ ప్రోగ్రాం ద్వారా సాధించిన ప్రగతిని గ్రామాల్లో వివరించాలని సూచించారు. ప్రతి గ్రామంలో ఉన్న పంచాయతీ సెక్రటరీ, మహిళా సమాఖ్య సభ్యులు, గ్రామ ప్రజలు, అంగన్వాడీ కార్యకర్తలతో సమన్వయం చేసుకోవాలని ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు శాతం గణనీయంగా ప చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు అందరూ గ్రామంలో అందరితో కలిసిమెలిసి ఉంటూ ఏ ఒక్కవిద్యార్థి బడిబయట ఉండకుండా పాఠశాలల్లో పేర్లు నమోదు చేయించాలని సూచించారు. విద్యార్థి సామర్థ్యాలను గుర్తించి ఉన్నత స్థాయికి ఎదిగేందుకు దిశా నిర్దేశం చేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, జిల్లా అధికారులు, మహిళా సమాఖ్య అధ్యక్షులు, యంఈఒలు, మండల మండల అభివృద్ధి అధికారులు, ఎంపీఓ లు, క్లస్టర్ హెడ్మాస్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి విద్యుత్ శాఖ కార్యాలయంపై ఏసీబీ దాడులు



**వనపర్తి జిల్లా ప్రతినిధి మే 31 (నినాదం న్యూస్):** వనపర్తి జిల్లా కేంద్రంలోని 19000 లంచం తీసుకుంటూ ట్రాన్స్ కోఎస్సీ నాగేంద్రకుమార్,డిఈ నరేంద్ర కుమార్, ఏఈ మధుకర్ఓవ్యక్తి బిల్లులుచెల్లించేందుకు లంచం డిమాండ్ చేసిన విద్యుత్ అదికా రులను ఏసీబీ అధికారులు వారిని అరెస్టు చేశారు.

## సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి కృషి చేయాలి

### ఎంపీపీ నూకల సరళ హనుమంత రెడ్డి




**మిర్యాలగూడ మే 31 (నినాదం న్యూస్):** గ్రామాలలో స్పెషల్ ఆఫీసర్లు అధికారులు సమన్వయంతో పనిచేసి మిర్యాలగూడ మండల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీపీ నూకల సరళ హనుమంత రెడ్డి కోరారు. శుక్రవారంమిర్యాలగూడ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నూకల సరళ హనుమంత్ రెడ్డి అధ్యక్షతన జరిగింది.ఆమె మాట్లాడుతూ గ్రామాలలో మంచినీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాల న్నారు. మండలంలో అంగన్వాడి కేంద్రాలు సక్రమంగా పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో శేషగిరి శర్మ, పంచాయతీరాజ్ డి ఈ ఆదినారాయణ గుప్తా, మండల పరిషత్ పర్యవేక్షకులు అడవి దేవులపల్లి ఇన్చార్జ్ ఎంపీడీవో కర్ణాకర్ రావు, ఎంపీటీసీలు కె.ఇజ్రాయిల్, రజిత, అరుణ,రత్నకుమారి, సుజాత, వెంకట రమణ, వెంకటమ్మ,,పద్మ,,దర్మ, సైదులు, కొ ఆప్షన్ బాషామి య, కార్యాలయ ఎంపీ ఓ వీరారెడ్డి, మండల విద్యాధికారి బాలాజీనాయక్ , సీనియర్ అసిస్టెంట్.భరద్వాజ్, మండల అన్నీ శాఖల అదికారులు, గ్రామపంచాయితీ ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు అందుబాటులో నాణ్యమైన విత్తనాలు

### జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

**వనపర్తి జిల్లా ప్రతినిధి మే 31 (నినాదం న్యూస్):** వర్షాకాలం సాగుకు అవసరమైన నాణ్యమైన పత్తి, వరి విత్తనాలు డీలర్ల దగ్గర అందుబాటులో ఉన్నాయని, రైతులు ఆందోళన చెందనవసరం లేదని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు.శుక్రవారం కొత్తకోట మండలకేం ద్రంలోని మన గ్రోమోర్, ఆత్మకూరు మండల కేంద్రంలోని అగ్రి రైతు సేవకేంద్రం,జై కిసాన్ దుకాణాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. కలెక్టర్ దుకాణాల్లో విత్తనాలు,ఎరువుల నిల్వలు,అమ్ముడు అయిన వాటి రికార్డు లను పరిశీలించారు. ఎక్కువగా ఏ బ్రాండ్ విత్తనాలకు డిమాండ్ ఉంది అని అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో వర్షాకాలం పత్తి సాగుకు సరిపడా నాణ్యమైన పత్తి, వరివిత్తనాలు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. జిల్లాకు 14,350 పత్తి విత్తనాల పాకెట్స్ రాగా, అందులో ఇప్పటివరకు కేవలం 2,512 అమ్ముడయ్యాయని తెలిపారు. విత్తనాలకు సంబంధించి ఎక్కడైనా కొరత ఉంటే కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ హెల్ప్ లైన్ నెంబర్ 08545 233525 కి కాల్ చేయమని సూచించారు.కంట్రోల్‌రూమ్‌లో స్టాక్ పోసిషన్ వివరాలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చూడాలని జిల్లా అధికారులకు సూచించారు.విత్తనాల విషయంలో రైతులను మోసం చేసే ఘటనలు చోటుచేసుకోకుండా మండలాల వారీగా తనిఖీ వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ అధికారులతో బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆయా బృందాలు ఎప్పటికప్పుడు తనిఖీలు చేసి నాసిరకం విత్తనాలు అమ్మే వారిని గుర్తించి చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు. ఎవరైనా నాసిరకం విత్తనాలు అమ్మితే కఠిన చర్య లు తీసుకోవడం జరుగుతుందని తెలి పారు. లేబుల్, పాకింగ్ లేని విత్తనాలు అమ్మకూడదని అన్నారు.ఇకపోతే



ఫర్టిలై జర్స్‌కు సంబంధించి కూడా సరిపడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

**ప్రభుత్వ బడుల్లో మరమ్మతుల పరిశీలన**

ప్రభుత్వ బడుల్లో పిల్లలకు అన్నిరకాల మౌలికవసతులు కల్పించేందుకు అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం కింద మరమ్మత్తు పనులు వేగంగా జరుగుతున్నాయని కలెక్టర్ తెలిపారు.ఆత్మకూరు మండలకేంద్రంలోని వడ్డెగేరి మండలపరిషత్ ప్రాథమికపాఠశాల, జడ్పీ హెచ్ఎస్ ఉర్దూ పాఠశాలను సందర్శించారు.బడుల్లో మరమ్మతు పనులువేగంగా పూర్తిచేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. పనుల నిర్వహణలో ఎక్కడా అలసత్వానికి తావివ్వకూడదని తెలిపారు.తాగునీటి వసతి, వంట గది, మరుగుదొడ్లు సహా అన్ని పక్కాగా ఉండేలా మరమ్మతులకు చర్యలు తీసుకోవాలన్నారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. జిల్లా వ్యవసాయ అధికారి డి చంద్రశేఖర్, కొత్తకోట ఏడిఏ దామోదర్, ఆత్మకూరు తహసీల్దార్ రాజు, ఎం.ఈ.ఓ భాస్కర్, ఎం.పీ.ఓ నర్సింగ్ రావు, ఎం.పీ.డి.ఓ సుజాత, ఏ.ఈ.ఓ మహేశ్వరి, ఇంజనీరింగ్ సిబ్బంది ఉన్నారు .

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం, ఉద్యమకారులకు సన్మానిస్తాం

### వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**వరంగల్ జిల్లా ప్రతినిధి మే 31 (నినాదం న్యూస్):** హన్మకొండ శ్రీరస్తు బంకెట్ హాల్ నయింనగర్‌లో ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు, హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పార్టీలకతీతంగా ఉద్యమకా రులను జూన్ 3న హంటర్‌రోడ్‌లోని డి-కన్వెన్షన్‌హాల్‌లో ఉద్యమకా రులను సన్మానించడం జరుగుతుంది.ప్రొఫెసర్ కూరపాటి వెంకట్‌నారాయణ ఆధ్వర్యంలో ఒకకమిటీ వేసి ఉద్యమకారులను గుర్తిస్తాం. ఎవరిని నిర్లక్ష్యం చేయకుండా కమిటీ సభ్యులు ఉద్యమకారులను గుర్తిస్తుంది. ఒక వేళ పొరపాటున మిస్సయిన ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో ఎన్రోల్ చేయించగలరు. తెలంగాణా ఉద్యమ పోరాటంలో కాంగ్రెస్ వెనక ఉండి ఏవిధంగా పోరాటం చేసిందో మీకు తెలుసు అలాగే యూనివర్సిటీ విద్యార్థులు తెలం గాణా కోసం ముందుండి పోరాటం చేసారు.కాంగ్రెస్ పార్టీ అధి.కారంలోకి వచ్చాక ఉద్యమకారులను ఆదుకుంటామని, ఏదయితే హామీ ఇచ్చామో అ హామీని నెరవేరుస్తాం. అందులో భాగంగానే జూన్ 2 నుండి తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు వరం గల్ పశ్చిమ, శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యం లో హంటర్‌రోడ్‌లోని డి-కన్వెన్షన్‌హాల్‌లో నిర్వహిస్తున్నాం. ఉద్య మకారులను సన్మానించుకుందాం వారిని గౌరవిన్చుకుందాం. రాజకీయ పార్టీలకు అతీతంగా అందరిని ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కాకతీయ ఉత్సాలు నిర్వహిం చడం జరిగిందని, గతంలో కాకతీయ ఉత్సవాలకు రెండు కోట్లు సరిపోవడం లేదు అని కొట్లాడిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఈ పదేళ్ళ బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో ఎవరు కూడా కాకతీయ ఉత్సవాల గురించి మాట్లడనే లేదు. వరంగల్ సెంట్రల్ జైలును కూలగొట్టి వేరే చోటికి తరలించినప్పుడు ఎవరు మాట్లాడలేదు, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, వరంగల్ జోన్ తీసేసి భద్రాద్రి లో కలుపుతుంటే, ఆర్‌టిసి టైర్‌రి ట్రేడింగ్ సంస్థ తరలిం చినప్పుడు ఎవరు మాట్లాడని వీరు మలి దశ ఉద్యమం ప్రారం భిస్తామని కేటిఆర్ మాజీ ఎమ్మెలే వినయ్ భాస్కర్ అనడం విడ్డూరంగా ఉందని,రాష్ట్ర చిహ్నమలో కాకతీయ కళా తోరణం తీసేస్తు న్నారని గగ్గోలు పెడుతున్న నాయకులు మీకు కలతోరణం మీద అంత ప్రేమ ఉంటె మరిగత 10 సంవత్సరాల నుండి కాకతీయ ఉత్సవాలు ఎందుకు నిర్వహించలేదు.ఏ రాజకీయ పార్టీ నాయ కుల పిల్లలు బలి కాలేదు తెలంగాణ ఉద్యమంలో తెలంగాణా వస్తే తమ బతుకులు బాగుపడుతాయన్న ఉద్దేశంతో స్వచ్ఛందంగా ఉద్యమంలో పాల్గొని పోరాటం చేసారు.చరిత్ర చూస్తూ వచ్చింది మీరు ఉద్యమ కారులను ఏవిధంగా ఆదుకున్నారో..? ప్రభుత్వానికి సలహాలు సూచనలు ఇవ్వండి, ఒకరిని ఒకరు గౌరవించుకోండి, వీరు ఇంకా అధికారంలో ఉన్నట్టు ఫీలవుతూ మాట్లడుతున్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ, అబుబాకర్, పుల్లూరి సుధాకర్, బోడా దిన్న, రహీమున్నిసా బేగం, నారాయణ రెడ్డి, దారం జనార్దన్, జై సింగ్ రాథోడ్, సయ్యద్ వలి ఉల్లా ఖాద్రి , మంద వీరస్వామి, చెల్లా రాజేంద్ర ప్రసాద్,గోపాల్ రెడ్డి రిటైర్డ్ ఎన్ జి ఓ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల ప్రారంభానికి ముందే అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

## ఎంపీడీవో దివ్యదర్శన్ రావు

**సుల్తానాబాద్, మే 31 (నినాదం న్యూస్):** ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభానికి ముందే అభి వృద్ధి పనులన్నీ పూర్తి చేయాలని ఎంపీడీవో దివ్య దర్శన్రావు అధికారులకు ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలోమండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఏఏపిసి చైర్మన్ల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ఎంపీడీవో దివ్యదర్శనరావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభానికి ముందే మౌలిక వసతుల కల్పనకై అమ్మ ఆదర్శ కమిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను జూన్ 4 వరకు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. అలాగే జూన్ 3వ తేదీ నుండి 19 వరకు బడిబాట కార్య క్రమం నిర్వహించి పాఠశాలలో కనీసం 10% వి ద్యార్థులను చేర్పించాలని, ప్రభుత్వం నిర్దేశించి న బడిబాట ప్రణాళికను అనుసరిస్తూ విజయ వంతం చేయాలని సూచిం చారు. ఈ కార్యక్ర మంలో మండల నోడల్ అధికారి టి దయాకర్, ప్రభుత్వ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయు డు ఎస్ రత్నాకర్ రెడ్డి, సిఆర్పిఎస్ జిరామ్ తదితరులు పాల్గొన్నారు.





# విత్తన,ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

- నకిలీ విత్తనాలమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
- జిల్లాలో విత్తనాలకు ఎలాంటి కొరతలేదు..
- నకిలీ విత్తనాలను అరికట్టేందుకు రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ శాఖల అధికారులతో సంయుక్త బృందాల ఏర్పాటు
- జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన



**నల్గొండ బ్యూరో, మే 31(నినాదం న్యూస్):** నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఏర్పాటుచేసిన 941 అవుట్లెట్స్ కేంద్రాల ద్వారా రైతులు విత్తనాలను కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన కోరారు.శుక్రవారం ఆమె నల్గొండ పట్టణంలోని మిర్యాలగూడ రోడ్ లో ఉన్న తెలంగాణ ట్రేడర్స్ ఫర్టిలైజర్ దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి అ దుకాణంలో అందుబాటులో ఉన్న వివిధ రకాల విత్తనాలు, అలాగే ఫర్టిలైజర్ నిల్వలు రిజిస్టర్లు ,రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో విత్తనాలకు ఎలాంటి కొరతలేదని, అన్ని రకాల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, సుమారుగా లక్షకు పైగా క్వింటాళ్ల పత్తి విత్తనం జిల్లాలో అందుబాటులో ఉందని, జిల్లా వ్యాప్తంగా 941 ఆథరైజ్డ్ అవుట్లెట్లు ఉన్నాయని ,వీటి ద్వారా ప్యాకేజీ విత్తనాలను కొనాలని,రైతులు ప్యాక్ చేసిన విత్తనాలు మాత్రమే కొనాలని ,లూజ్ విత్తనాలు, సీల్ తీసిన విత్తనాలు కొనవద్దని ఇలాంటి వాటివల్ల దిగుబడి తక్కువగా రావడం, విత్తనం మొలకెత్తుకపోవడం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని చెప్పారు .అలాగే విత్తనాలు కొనే ముందు రైతులు హోలోగ్రామ్ చూసి కొనాలని తెలిపారు. అన్ని రైతు వేదికల ద్వారా రైతులందరికీ వారి వారి వ్యవసాయ భూములకు అనుకూలంగా ఉండే పంటలు వేసుకోవడం, ఎలాంటి విత్తనాలు కొనాలో గత 15 రోజుల నుండి వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పిస్తున్నారని, వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాల మేరకు రైతులు పంటలను సాగు చేస్తే బాగుంటుందని అన్నారు. విత్తనాలు,ఇతర సమస్యలకు సంబంధించి జిల్లాలో హెల్ప్ లైన్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, 728800023 నెంబర్ కి ఫోన్ చేసి వారి సందేహాలను వ్యవసాయ అధికారుల ద్వారా నివృత్తి చేసుకోవడమే కాకుండా, వారి పొలాలకు తగ్గ పంటలను సాగు చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.నకిలి విత్తనాలు అరికట్టడంలో భాగంగా జిల్లాలో పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులతో సంయుక్త బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని ,ఈ స్పెషల్ టీములు ఎక్కడైనా విత్తనాలను పక్కదారి పట్టించడం, లేదా కొరత సృష్టించడానికి ప్రయత్నం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాయని ,ఎక్కడైనా విత్తనాలకు కోరత ఉన్నట్టు తమ దృష్టికి తీసుకొస్తే తక్షణమే రాష్ట్ర స్థాయి అధికారులతో మాట్లాడి తగు విత్తనాలను ఏర్పాటు చేయిస్తామని అని పేర్కొన్నారు .వరి, పత్తి, పచ్చి రొట్టె ఎరువులు అందుబాటులో ఉన్నాయని, ముఖ్యంగా గ్రీన్ మెన్యూర్ కు సంబంధించి అనుకున్న దానికన్నా 1500 బ్యాగులు అధికంగా ఉన్నాయని, అందువల్ల రైతుల ఎవరు ఆందోళన చెందవద్దని, అపోహలు పెట్టుకోవద్దని ఆమె పునరుద్ఘాటించారు.జిల్లా కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టీ .పూర్ణచంద్ర, వ్యవసాయ శాఖ జెడి శ్రవణ్ తదితరులు ఉన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సన్మానం



**వనపర్తి జిల్లా ప్రతినిధి మే 31 (నినాదం న్యూస్):** వనపర్తి జిల్లా లోని తొగుట వీర క్షత్రియ ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు పదవ తరగతి ఇంటర్ ఫలితాల్లో మెరుగైన ఫలితాలు సాధించిన ప్రతిభావంతులకు శుక్రవారం శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో తొగుటవీర క్షత్రియ సంఘం ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులను సన్మానంతో పాటు మెమొంటోలతో పాటు బహుమతులను అందించారు ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల అధ్యక్షులు మాదం శంకరయ్య తొగుటవీర క్షత్రియ సంఘం అధ్యక్షులు మాదం చంద్రశేఖర్ విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివి మెరుగైన ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు ఎంతో పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థాయిలో రాణించి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చు ముందుకు వెళ్లాలని సూచించారు తొగటవీర క్షత్రియ ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం చౌడేశ్వరి దేవి ఆలయంలో విద్యార్థిని విద్యార్థులను సన్మానించుకోవడం ప్రత్యేక అభినందనలు తెలిపారు అలాగే ప్రతి సంవత్సరం పరీక్షల ముందు మెటీరియల్ ను అందించడం ఫలితాలు అనంతరం విద్యార్థులను సన్మానించుకోవడం జరుగుతుందని తెలిపారు కార్యక్రమంలో ఉద్యోగ సంఘం నాయకులు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కోదాడలో నకిలీ వైద్యుడు అరెస్ట్...

- కోదాడలోని హృదయ ఆసుపత్రిలో డాక్టర్‌గా చలామణి
- జిల్లా అధికారి ఫిర్యాదుతో కేసు నమోదు
- కేసు వివరాలు వెల్లడించిన పట్టణ సీఐ టి.రాము

**కోదాడ,మే 31(నినాదం న్యూస్):** కోదాడ పట్టణంలో తప్పుడు ధృవపత్రాలు సృష్టించి గత కొంతకాలంగా వైద్యం చేస్తున్న డాక్టర్ ను ఎట్టకేలకు పోలీసులు పట్టుకున్నారు. ఎంబిబిఎస్ పట్టా ఉందని చెబుతూ అమాయకపు ప్రజలను వైద్యం పేరుతో మోసం చేస్తున్నారు. గత నెలలో జిల్లా వైద్యాధికారి కోటచలం నిర్వహించిన తనిఖీలో ఈ తతంగం బయటపడింది. శుక్రవారం పట్టణ సీఐ రాము తెలిపిన వివరాల ప్రకారం.... కోదాడ పట్టణంలోని శ్రీనివాస నగర్లోని బొమ్మరిల్లు అపార్ట్మెంట్లో నివసిస్తున్న హైదరాబాద్ పట్టణానికి చెందిన వన్నా యశ్వంత్ కుమార్ ఉక్రెయిన్ లో ఎంబిబిఎస్ చదివాడు. తెలంగాణ మెడికల్ కౌన్సిల్ వారు నిర్వహించే ఎగ్జామ్‌లో ఉత్తీర్ణత సాధించిన తర్వాతనే తెలంగాణ రాష్ట్రంలో వైద్య సేవలు చేయాలి.

కానీ సదరు యశ్వంత్ కుమార్ అట్టి ఉత్తీర్ణత పరీక్షను పలుమార్లు రాసిన ఉత్తీర్ణత సాధించలేకపోయారు. ఎలాగైనా తెలంగాణ రాష్ట్రంలో హాస్పటల్ పెట్టి వైద్యం చేయాలని భావించి తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ పొందడానికి మోడల్ తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ను డౌన్లోడ్ చేసుకుని అందులోని వివరాలను మార్చి వాటి స్థానంలో ఎడిట్ చేసి నకిలీ పత్రాలను తయారు చేశాడు. ఈ పత్రాలతో కోదాడలోని హృదయ హస్పటల్ పెట్టి వైద్యం నిర్వహిస్తున్నారు.హాస్పటల్ రిజిస్ట్రేషన్ కొరకునకిలీ సర్టిఫికెట్ పెట్టి సూర్యాపేట డిస్టిక్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ (డిఎంహెచ్వో,) కు దరఖాస్తు చేయగా సదరు జిల్లా అధికారి సర్టిఫికెట్లను తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ వెబ్సైట్ నందు పరిశీలించారు. వెబ్సైట్ నందును పరిశీలించిన క్రమంలో అట్టి రిజిస్ట్రేషన్ నెంబర్ డాక్టర్ జి. యశ్వంత్ కుమార్ ఎంబిబిఎస్, శ్రీ దేవరాజు మెడికల్ కాలేజ్ కోలార్, ఎమ్మెస్ జనరల్ సర్జరీ చల్మండ్ ఆనందరావు ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కరీంనగర్ గా నమోదైనట్లుగా చూపిస్తుంది. యశ్వంత్ కుమార్ నకిలీ పత్రాలు పెట్టినట్లుగా గమనించిన జిల్లా అధికారి డిఎంహెచ్వో కోటాచలం కోదాడ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో యశ్వంత్ కుమార్ పై కేసు నమోదు చేసి, అరెస్టు చేసినట్లుగా సీఐ రాము తెలిపారు.

# బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి..

- హాజరు శాతాన్ని పెంచండి..
- పాఠశాలల్లో పనులన్నీ సత్వరమే పూర్తి చేయాలి
- ముంజంపల్లి, జగ్గయ్యపల్లి పాఠశాలల్లో అభివృద్ధి పనుల పరిశీలన
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, మే 31(నినాదం న్యూస్):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న బడిబాట కార్యక్రమాన్ని గ్రామాల్లో పండుగలా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మానకొండూర్ మండలం ముంజంపల్లి, జగ్గయ్యపల్లి గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో ఏమేం పనులు చేపట్టారు, ఎంతవ్యయం.. పనులు ఎంతవరకు పూర్తయ్యాయని అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పనులు నాణ్యతతో చేపట్టాలని, విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉండేలా చేపట్టాలని అధికారులకు జిల్లా కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బడీడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని పేర్కొన్నారు. హాజరు శాతాన్ని పెంచాలని, ఉపాధ్యాయులు విద్యాశాఖ అధికారులు ప్రత్యేకంగా కృషి చేయాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో చదువు పూర్తయిన తర్వాత చిన్నారులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని పేర్కొన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలలో చేపడుతున్న అభివృద్ధి పనులన్నీ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాలలకు కొత్తరూపు తీసుకు వస్తున్నామని చెప్పారు.తాగునీరు,విద్యుత్ సౌకర్యం, టాయిలెట్స్ నిర్మాణం, గదుల్లో ఫ్లోరింగ్‌తోపాటు పలుపనులు చేయిస్తున్నామని తెలిపారు. జూన్4లోపు ఏఒక్క పనిమిగిలి పోకుండా చూడాలని పేర్కొన్నారు. పనులకు సంబంధించిన ఎంబీ రికార్డులను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో సైతం వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కిచెన్ షెడ్ల నిర్మాణంతోపాటు ఫ్యాన్లు, లైట్లు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. జూన్ 4వ తేదీ లోపు పనులు పూర్తి చేసి పాఠశాలలను అందంగా రెడీ చేయాలని సూచించారు. ఇందుకు అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఈవో జనార్దన్ రావు, ఎంపీడీవో నర్సయ్య, ఎంఈఓ మధుసూదనాచారి, తదితరులు పాల్గొన్నారు.

## 6 రోజులపాటు భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్ రైలు రద్దు



**జమ్మికుంట, మే 31 (నినాదం న్యూస్):** సికింద్రాబాద్ నుండి సిర్పూర్ కాగజ్ నగర్ మధ్య ప్రతిరోజు నడిచే భాగ్యనగర్ ఎక్స్ప్రెస్ రైలు 6రోజుల పాటు రద్దు చేయడం జరిగిందని రైల్వే శాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో జరుగుతున్న ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పనుల్లో భాగంగా ఈనెల 1,2,5,6,8,9 తారీకు లలో భాగ్యనగర్ ఎక్స్ప్రెస్ రైలు ను రద్దు చేసినట్లు వారు తెలిపారు. ఈ ఆరు రోజులు సికింద్రాబాద్ నుండి కాగజ్ నగర్ కు కాగజ్ నగర్ నుండి సికింద్రాబాద్ కు ఈ రైలు బండి నడవదని ప్రయాణికులు ఈ అసౌకర్యాన్ని అర్థం చేసుకొని సహకరించాలని వారు ఒక ప్రకటనలో తెలిపారు.

## మృతుడి కుటుంబానికి పిఎంకె ఫౌండేషన్ ఆర్థిక చేయూత



**జమ్మికుంట, మే 31 (నినాదం న్యూస్):** జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామానికి చెందిన తాటికొండ రాజమొగిలి గురువారం సాయంత్రం అనారోగ్యంతో మృతిచెందారు.మృతుడి కుటుంబానికి శుక్రవారం పిఎంకె ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ పిఎంకె ఫౌండేషన్ నిర్వాహకుల ద్వారా 6000 రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. పిఎంకె ఫౌండేషన్ వ్యవస్థాప కులు పల్లె ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ గ్రామాల్లో నిరుపేద కుటుంబాలు ఎవరైతే ఉంటారో వారికి చేయూతనిచ్చేందుకు తన వంతు సహాయం చేస్తానని పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామంలో గతంలో మాదిరిగానే గ్రామ అభివృద్ధికి దోహదపడుతానని పిఎంకె ఫౌండేషన్ ద్వారా ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు తాను ఎల్లప్పుడు సిద్ధంగా ఉన్నానని భరోసా ఇచ్చారు దీంతోపాటుగా గ్రామస్తుల సహకారం ప్రజల అండదండలతో మరిన్ని సేవలు చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో పిఎంకె ఫౌండేషన్ నిర్వాహకులు పల్లె రవి గౌడ్ గండి రంజిత్ కుమార్ గౌడ్ గిరవేన రాజయ్య యాదవ్ గిరవేన బిక్షపతి యాదవ్ కొల్లూరి మురళి తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి చేయూత



**కరీంనగర్, మే 31(నినాదం న్యూస్):** కరీంనగర్ రూరల్ మండలం చామనపల్లి గ్రామం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుర్ర గంగయ్య సతీమణి స్వర్గీయ శ్రీమతి బుర్ర లక్ష్మి ఇటీవల గుండెపోటుతో మరణించగా దివంగత ఎమ్మెస్సార్ మనవడు టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేనేని రోహిత్‌రావు ఆదేశాల మేరకు వారి కుటుంబానికి క్వింటల్ బియ్యం అందజేసి బుర్ర గంగయ్యకి వారి కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు జగ్గాని కనకయ్య, మండల ప్రధాన కార్యదర్శి బుర్ర స్వామి గౌడ్, కార్యదర్శి జాలపల్లి విష్ణు, రాజా గౌడ్, సంకూరి నరేష్, యూత్ కాంగ్రెస్ నాయకుడు కూనరాజుల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# లైసెన్స్‌డు దుకాణాల్లోనే విత్తనాలు కొనుగోలు చేయాలి

- రైతులు ఒకే విత్తనంపై ఆధారపడవద్దు
- విత్తనాలు, పురుగుమందుల ఏజెన్సీల్లో తనిఖీ
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, మే 31(నినాదం న్యూస్):** రైతులు విభిన్న రకాల కంపెనీల పత్తి విత్తనాలను సాగుకు వాడాలని, ఒకే రకంపై ఆధారపడవద్దని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. శుక్రవారం కరీంనగర్ లోని గాంధీ రోడ్ లో వైష్ణవి, మార్కెట్ రోడ్ లోని రెడ్డి విత్తనాలు, పురుగుమందుల దుకాణాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.పత్తివిత్తనాల విక్రయాలపై దుకాణ యజమానుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఏరకం పత్తి విత్తనాలను రైతులు అధికంగా కొంటున్నారని అడిగి తెలుసుకున్నారు. ఎందుకు ఒకే విధమైన పత్తి విత్తనాన్ని కొనుగోలు చేస్తున్నారని ప్రశ్నించారు.అనంతరం రిజిస్టర్‌లను పరిశీలించారు. ప్రొఫార్మా ప్రకారం రైతుల వివరాలు నమోదు చేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. రెడ్డి ఏజెన్సీలో పత్తి విత్తనాలు కొనుగోలు చేసిన రైతుతో వ్యవసాయ అధికారితో ఫోన్లో మాట్లా డించి వివరాలు తెలుసుకున్నారు. ఆయన చెప్పిన వివరాలు.. దుకాణంలో ఉన్న వివరాలను జిల్లా కలెక్టర్ సరి చూసుకున్నారు. రైతుల వివరాలు పక్కాగా నమోదు చేయాలని సూచించారు. పత్తి విత్తనాల ప్యాకెట్లను స్వయంగా పరిశీలించారు. వాటికి సంబంధించిన ధర, ఎంత వెయిట్, ఉంటుందని వివరాలను కనుక్కున్నారు. అలాగే గోదాముల్లో నిల్వ ఉంచిన పత్తి విత్తనాల బ్యాగులు, వరి విత్తనాల బ్యాగులను పర్యవేక్షిం చారు. కలెక్టర్ మాట్లాడుతూ పత్తి విత్తనాలను నిబంధనలను ప్రకారం విక్రయించాలని సూచించారు. రైతులు ఒకే రకమైన పత్తి విత్తనాన్ని ఎక్కువగా వాడవద్దని, విభిన్న రకాలను పంటల సాగులో వాడాలని పేర్కొన్నారు. విత్తనాలు, పురుగుమందుల కొరత రాకుండా ముందు జాగ్రత్తగా ఎప్పటికప్పుడు వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులు ఇబ్బందులు పడకుండా ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. వ్యాపారులు నిబంధనలను పాటించాలని, లైసెన్సులను గడువు దాటక ముందే రెన్యువల్ చేసుకోవాలని ఆదేశించారు. రైతులు లైసెన్సులు కలిగిన వ్యాపారుల వద్దే విత్తనాలు, పురుగు మందులను కొనుగోలు చేయాలని పేర్కొన్నారు. కొనుగోలు చేసే సమయంలో రసీదులు తప్పకుండా తీసుకుని భద్రపరుచుకోవాలని తెలిపారు. రైతులు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత వ్యాపారులు, వ్యవసాయ అధికారులపై ఉందని చెప్పారు. రైతులు లైసెన్సులు లేని వారి వద్ద విత్తనాలు కొనుగోలు చేసి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బత్తిని శ్రీనివాస్, కరీంనగర్ ఏడిఏ రణధీర్ రెడ్డి, అర్బన్ వ్యవసాయ అధికారి హరిత, తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు ఉత్పత్తులతో క్యాన్సర్ ముప్పు

**పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండి సంపూర్ణ ఆరోగ్యం పొందండి: చాతి వైద్య నిపుణులు డాక్టర్ కిషోర్ కామిశెట్టి**



**జమ్మికుంట, మే 31 (నినాదం న్యూస్):** నిషేధిత పొగాకు ఉత్పత్తులను వాడడం వల్ల క్యాన్సర్ బారిన పడి ప్రాణాలను కోల్పోయే పరిస్థితి ఉందని ప్రజలు నిషేధిత పొగాకు ఉత్పత్తుల కు దూరంగా ఉండి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించాలని ప్రముఖ చాతి వైద్య నిపుణులు డాక్టర్ కిషోర్ కామిశెట్టి ఒక ప్రకటనలో తెలిపారు. జమ్మికుంట పట్టణంలోని సంజీవని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ కిషోర్ కామిశెట్టి మాట్లాడుతూ, ప్రపంచ పొగాకు ఉత్పత్తుల వినియోగ వ్యతిరేక దినోత్సవ సందర్భంగా ప్రజలకు ఆయన పలు సూచనలు చేశారు. నిషేధిత పొగాకు ఉత్పత్తులు అయినటువంటి గుట్కా సిగరెట్ తంబాకు పాన్‌మసాలా జార్ద వంటి పొగాకు ఉత్పత్తులను వాడడం వల్ల క్యాన్సర్ బారిన పడే అవకాశాలు ఉన్నాయని దీని ద్వారా మీ నిండు నూరేళ్ల జీవితం అర్ధాంతరంగా ముగిసిపోయే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఆయన తెలిపారు. మిమ్మల్ని నమ్ముకొని మీపై ఆధారపడే మీ కుటుంబ సభ్యులు నీకేమైనా జరిగితే వారి భవిష్యత్తు ఏమిటో ఆలోచించుకోవాలని ఆయన ఈ సందర్భంగా ప్రజలకు తెలిపారు.గుట్కాతంబాకు సిగరెట్ లాంటి వ్యసనాలకు దూరంగా ఉంటే మీకు ఎలాంటి ఊపిరితిత్తుల సమస్యలుగానీ మరే ఇతరత్రా క్యాన్సర్‌కు సంబంధించిన జబ్బులకు దూరంగా ఉంటారని ఆయన అన్నారు. ప్రభుత్వం నిషేధిత పొగాకు ఉత్పత్తులపై నిషేధం విధించినప్పటికీ ప్రజలు కూడా ఈ వస్తులను వాడకుండా జాగ్రత్త పడాలని ఆయన సూచించారు. ఇలాంటి ఉత్పత్తులను వాడడం వల్ల అసంక్రమిక వ్యాధులైన క్యాన్సర్ రక్తపోటు ఊపిరితిత్తుల వ్యాధులు కార్డియో మస్కులర్ వ్యాధులు డయాబెటిక్ వంటి దీర్ఘకాలిక రోగాల బారిన పడతారని 60 శాతం మరణాలు కూడా వీటి ద్వారానే సంభవిస్తున్నాయని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పొగాకు ఉత్పత్తుల చట్టం కోప్టా యాక్ట్ ప్రకారం నిషేధిత పొగాకు ఉత్పత్తులను వాడకూడదని మంచి నిర్ణయం తీసుకుంటున్నారని ఈ నిర్ణయాన్ని ప్రజలందరూ స్వాగతించాలని ఆయన తెలిపారు. పొగాకు ఉత్పత్తుల కు ఎంత దూరంగా ఉంటే మీకు అంత మంచి భవిష్యత్తు ఉంటుందని ఆయన తెలిపారు.

## అపర అయోధ్యలో అభివృద్ధి పనులను పరిశీలించిన ఈవో

**హనుమాన్ మాల విరమణకు వచ్చే భక్తులకు ఏర్పాట్లు పూర్తి.. పనులను పరిశీలించిన ఈవో కందుల సుధాకర్**



**జమ్మికుంట, మే 31 (నినాదం న్యూస్) :** అపర అయోధ్యగా పేరుగాంచిన ఇల్లంతకుంట లోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీరామ పుష్కరిణి వద్ద ఏర్పాటుచేసిన షవర్లను ఆలయ కార్య నిర్వహణ అధికారి కందుల సుధాకర్ పరిశీలించారు. జూన్ 1న హనుమాన్ జయంతి సందర్భంగా ఇల్లంతకుంటలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ దర్శనానికి వచ్చే హనుమాన్ స్వాములకు, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని ముఖ్యంగా స్వాములకు స్థానాలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా పుష్కరిణి వద్ద షవర్లను ఏర్పాటు చేసి వారికి అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని ఆలయ ఈవో ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణలో కొండగట్టు తర్వాత అత్యధికంగా భక్తులు ఇల్లంతకుంట లోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి వచ్చి దర్శనం చేసుకుని తాము ఎంతో పవిత్రంగా స్వీకరించిన మాలను ఇక్కడ విరమణ చేయడం ఆనవాయితీగా వస్తుందని ఇక్కడకు కూడా సుదూర ప్రాంతాల నుండి హనుమాన్ మాల భక్తులు వచ్చి ఆ స్వామి వారి ప్రాంగణంలో మాల విరమణ చేసుకుంటారని వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయంలో అన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పారమితలో ప్రముఖ విద్యావేత్తలచే ఉపాధ్యాయ శిక్షణ తరగతులు

**పారమిత పాఠశాలల అధినేత డా. ఇనుగంటి ప్రసాదరావు**




**కరీంనగర్, మే 31(నినాదం న్యూస్):** స్థానిక పద్మనగర్ లోని పారమిత విద్యాసంస్థలలో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న ఉపాధ్యాయ వేసవి శిక్షణాతరగతులలో భాగంగా 2024-25 విద్యాసంవత్సరంను పురస్కరించుకుని అనుభవజ్ఞులైన విద్యావేత్తలచే వేసవి శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని పారమిత పాఠశాలల అధినేత డా ఇనుగంటి ప్రసాదరావు తెలిపారు.ముఖ్య అతిథులుగా ప్రముఖ విద్యావేత్తలు ప్రొఫెసర్ డా హరీష్ చౌదరి ప్రొఫెసర్ డా రాజారాం విచ్చేసి ఉపాధ్యాయులకు సలహాలు సూచలు ఇచ్చారు. ప్రొఫెసర్ డా హరీష్ చౌదరి ఐఐటీ ఢిల్లీలో మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగంలో ప్రొఫెసర్‌గా విధులను నిర్వహిస్తున్నారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్, డన్‌లప్ ఇండియా లిమిటెడ్, ఎన్ఐఐటి, ఆర్ఎఏజి సిస్టమ్స్ వంటి కంపెనీలలో తన సేవలను అందించారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, బిహేవియరల్ సైన్సెస్ వంటి రంగాలలో 100కి పైగా శిక్షణా కార్యక్రమాలను నిర్వహించారు. జాతీయ అంతర్జాతీయ జర్నల్స్‌లో పన్నెండు మంది పరిశోధకులకు మార్గనిర్దేశం చేశారు. ఆస్ట్రేలియా, ఫిన్లాండ్, యుకే,యుఎస్ఎ జర్మనీ, ఇటలీలోని పాఠశాలలకు పాఠశాల ప్రధానోపాధ్యాయుల ప్రతినిధి బృందాలకు నాయకత్వం వహించారు. ప్రొఫెసర్ రాజారాం మూడు దశాబ్దాలుగా విద్యారంగంలో విధులు నిర్వహిస్తున్నారు, శిక్షకుడు పరిశోధకుడుగా అతను చురుకైన అభ్యాస పద్ధతులను అన్వేషించారు, నిపుణుల వ్యవస్థలు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, బిహేవియరల్ సైన్సెస్ వంటి రంగాలలో 100కి పైగా శిక్షణా కార్యక్రమాలను నిర్వహించారు. ఎన్ సిఈఆర్టి 1996-2016 విద్యావిదానానికి ఐసీటీ యొక్క వివిధ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడంలో రేడియో టెలివిజన్, ఆడియో వీడియో, వెబ్ మరియు ఇంటరాక్టివ్ మల్టీమీడియా అప్లికేషన్‌లతో చొరవ చూపించారు. ఇట్టి శిక్షణా కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు విద్యార్థులలో దాగి ఉన్న నాయకత్వ లక్షణాలను, ఆత్మ విశ్వాసాన్ని, మూర్తి మత్వ అభివృద్ధిని ఎలా పెంపొందించాలి అనే అంశాలతో పాటు ప్రతి విద్యార్థి యొక్క సామర్థ్యాన్ని సమూలంగా పరీక్షించి తద్వారా వారిలోని నిగూఢ పటిమను వెలికి తీస్తూ విద్యార్థి అన్నీ రంగాల్లో ఏ విధంగా అభివృద్ధి చెందించాలో సూచించారు. సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా విద్యార్థి యొక్క శక్తి సామర్థ్యాలను ఎలా అంచనా వేయాలో దానికి అనుగుణంగా ఉపాధ్యాయుడు తీసుకోవలసిన జాగ్రత్తలతో పాటు ప్రతి తరగతి గదిని ఏ విధంగా పూర్తి స్థాయిలో సద్వినియోగ పరచుకోవాలో తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఛైర్మన్ డా ఇనుగంటి ప్రసాదరావు మాట్లాడుతూ,విద్యావేత్తలు డా హరీష్ చౌదరి డా రాజారాం ఇచ్చిన శిక్షణ విద్యార్థులకు అత్యున్నత మైన విద్యను అందించడానికి ఉపాధ్యాయులకు మార్గ నిర్దేశం చేస్తుందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన విద్యా వేత్తలను పారమిత యాజమాన్యం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల ఛైర్మన్ ఇ. ప్రసాదరావు, పాఠశాలల డైరెక్టర్లు, ప్రధానోపాధ్యాయులు, సమన్వయకర్తలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## లోగోను మార్చినట్లు అమరుల కుటుంబాల జీవితాలను మార్చాలి

**నంది అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్.**



**జమ్మికుంట, మే 31 (నినాదం న్యూస్):** సమైఖ్య ఆంధ్రుల పాలనలో తెలంగాణకు అన్యాయం చేశారని,నీళ్లు,నిధులు నియామకాలుపై సుదీర్ఘ పోరా టం చేసి స్వరాష్ట్ర తెలంగాణ సాధన కోసం ఆంధ్ర పాలకులతో పోరాడి ఆత్మ బలిదానాలు చేసుకొని అసువులు బాసిన తెలంగాణ అమర వీరుల కుటుంబాలకు అండగా నిలిచి వారిని ఆదుకోవాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నానని దళిత రత్న అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ తెలిపారు. తెలం గాణ సాధనలో సుమారు 1200 మంది బలిదానాలు చేసిన ప్పటికీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 ఏళ్లు గడిచిన వారి కుటుంబాలకు ఎలాంటి న్యాయం జరగలేదని ఆరోపించారు. జూన్ 2న జరిగే దశాబ్ది ఉత్సవాల సందర్భంగా తెలంగాణ అధికారిక లోగోను మార్చ డమే కాకుండా తెలంగాణ కోసం ప్రాణాలర్పించి అసువులు బాసిన కుటుంబాలకు అండగా నిలిచి ఒక్కొక్క కుటుంబానికి 20 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా, ఒక పక్క ఇల్లు, అమరులైన కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యో గాన్ని కల్పించి చిత్తశుద్ధిని చాటుకోవాలని కోరారు.తెలంగాణ ఉద్యమంలో వీర పోరాటం చేసి పోలీస్ కేసులు అయి నేటికీ కోర్టులో చుట్టూ తిరుగుతున్న ఉద్యమకారులందరికీ కూడా ప్రభుత్వం ఆదుకుంటూ నెలకు 20వేల పింఛన్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వంలో అమరవీరుల కుటుంబాలకు న్యాయం జరగలేదని కనీసం కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో నైనా అమరవీరుల కుటుంబాలకు న్యాయం జరుగుతుందని వారు ఆశతో ఎదురుచూస్తున్నారని వారికి రేవంత్ రెడ్డి సర్కార్ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంన శుభవార్త చెబుతారని వారంతా ఎదురుచూస్తున్నారని ప్రభాకర్ తెలిపారు.

## బోధనేతర సిబ్బందికి పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలి

**బిఎంఎస్ జిల్లా అధ్యక్షులు పసుల శ్రవణ్**



**కరీంనగర్, మే 31(నినాదం న్యూస్):** ప్రభుత్వ ఆమోదిత ప్రైవేట్ పాఠశాల, కళాశాలలో బోధ నేతర సిబ్బందికి ఈఎస్ఐ, పిఎఫ్ అమలు చేయాలని భారతీయ మజ్దూర్ సంఘ్ జిల్లా అధ్యక్షులు పసుల శ్రవణ్ డిమాండ్ చేశారు. శుక్రవారం కరీంనగర్లోని బిఎంఎస్ కార్యాలయంలో జిల్లా ముఖ్య నేతల సమావేశం జరిగింది. సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, ప్రైవేట్ పాఠశాలల్లో, కళాశాలల్లో పనిచేస్తున్న బోధనేతర సిబ్బందికి ఈఎస్ఐ, పీఎఫ్ లను అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం ఈవిషయంలో ఆలోచన చేయాలని,లేనిపక్షంలో బిఎంఎస్ ఆధ్వర్యంలో తగిన కార్యాచరణ చేపట్టి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో బిఎంఎస్ రాష్ట్ర నాయకులు పప్పుల సురేష్, జిల్లానాయకులు ఎండి సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## లైబ్రేరియన్ భీమారావు సేవలు అభినందనీయం

**ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.రాజశేఖర్.**



**జమ్మికుంట, మే 31 (నినాదం న్యూస్):** జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం లైబ్రేరియన్ భీమ్ రావు సేవలు అభినందనీయమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి రాజశేఖర్ అన్నారు. శుక్రవారం భీమారావు పదవి విరమణ సన్మాన కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రాజశేఖర్ మాట్లాడుతూ భీమారావు 37 సంవత్సరాలు ఉత్తమ గ్రంథ పాలకునిగా సేవలు అందించారని, అంతే కాకుండా ఎంతో మంది విద్యార్థులను మంచి పాఠకులుగా తీర్చిదిద్దిన ఘనత వారికి దక్కిందని కొనియాడారు. వైస్ ప్రిన్సిపల్ ఎడమ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భీమారావు తన 50 సంవత్సరాల వయసులో సెట్ (స్టేట్ ఎలిజిబులిటీ టెస్ట్)ఓపెన్ కేటగిరిలో క్వాలిఫై ఎందరికో మార్గదర్శి అయినారని,ఆయన నిత్య విద్యార్థిఅని అభినందించారు.స్టాఫ్ సెక్రటరీడాక్టర్ఎం. రామ్మోహన్రావు మాట్లాడుతూ భీమరావు లైబ్రేరియన్ విధులు నిర్వర్తించినా ఆ గ్రంథాలయాన్ని ఉత్తమ గ్రంథాలయంగా తీర్చిదిద్ది, విద్యార్థులకు అనునిత్యం పోటీ పరీక్షలకు ఎలా ప్రిపేర్ అవ్వాలో తగిన సూచనలు సలహాలు ఇస్తూ ఉండేవారని అన్నారు. తెలుగు అధ్యాపకులు ఈశ్వరయ్య మాట్లాడుతూ విద్యార్థుల్లో విజ్ఞాన జిజ్ఞాసను సదా పెంపొందించిన సేవా తత్పరుడు భీమారావు గారని అన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు పి.డి సుజాత, డాక్టర్ బి.సువర్ణ, డాక్టర్ వి.స్వరూపరాణి, డాక్టర్ ఎంబడి రవి, డాక్టర్ రవి ప్రకాష్, పి. శ్రీనివాస్ రెడ్డి, ఎల్. రవీందర్, ఎన్. మమత, కె. సుధాకర్, ప్రశాంత్,సాయి,అరుణ్ రాజ్,కిరణ్, శ్రీనివాస్, అలాగే భీమారావు కుటుంబ సభ్యులు ధర్మపత్ని పద్మ, కుమారుడు అనిరుద్, కోడలు ప్రీతి, నాన్ టీచింగ్ స్టాఫ్ తిరుపతి, రఘు, గౌరమ్మ, మహేందర్, బంధువులు, శ్రేయోభిలాషులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కరెంట్ పోలు ఢీకొట్టిన లారీ.. నిలిచిన కరెంట్



**కరీంనగర్, మే 31(నినాదం న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం గొల్లపల్లిలో శుక్రవారం మధ్యాహ్నం లారీ కరెంట్ పోల్‌ను ఢీకొన్న ఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. కరీంనగర్ నుండి హైదరాబాద్‌కు వెళుతున్న లారీ గుండ్లపల్లి వద్ద ఉన్న టోల్ ప్లాజా గేటు నుండి వెళ్ళకుండా మార్గమధ్యంలో దారిని మళ్లించి గొల్లపల్లి మీదుగా గుండ్లపల్లి వెళ్తున్న క్రమంలో గ్రామంలో లారీ అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న కరెంట్ స్తంభానికి ఢీకొట్టడంతో స్తంభం విరిగి రోడ్డుపై పడింది. స్తంభం విరగడంతో గ్రామంలో విద్యుత్ తీగలు షార్ట్ సర్క్యూట్ అయి ఇండ్లలోని టీవీలు,ఫ్రిడ్జిలు కాలిపోవడంతో గ్రామస్తులు భయాందోళనలకు గురయ్యారు. గ్రామస్తులు వెంటనే రోడ్డు పైకి వచ్చి చూడగా కరెంట్ పోలు విరిగిఉంది. ప్రమాదానికి కారణమైన లారిని గ్రామస్తులు అడ్డుకోవడంతో అప్రమత్తమైన లారీ డ్రైవర్ పరారయ్యాడు. లారీ డ్రైవర్ మద్యం మత్తులో డ్రైవింగ్ చేయడం వల్లే ప్రమాదం జరిగిందని గ్రామస్తులు ఆరోపిస్తు న్నారు. కరీంనగర్ నుండి హైదరాబాద్ వెళ్ళే లారీలు టోల్ గేట్ వద్ద డబ్బులు చెల్లించవలసి వస్తుందనే ఉద్దేశంతో నిత్యం వందలాది లారీలు రాత్రి పగలు అనే తేడా లేకుండా గొల్లపల్లి గ్రామంలో నుండే వెళుతున్నాయని దీంతో వాహనాల నుండి వచ్చే పొగతో అనారోగ్యం, శబ్ధంతో నిద్ర కూడా పట్టకుండా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని లారీలు దొంగదారి గుండా వెళుతున్నా టోల్గేట్ నిర్వాహకులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనతోనైనా టోల్ గేట్ నిర్వాహకులు లారీలు గొల్లపల్లి మీదుగా రాకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## మానవత్వం చాటుకున్న వొడితల ప్రణవ్



**జమ్మికుంట, మే 31 (నినాదం న్యూస్):** వీణవంక మండలం లస్మక్క పల్లె గ్రామానికి చెందిన దాసారపు శ్యామ్ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వోడితల ప్రణవ్ బాబు 5000 ఆర్థిక సహాయాన్ని తన అనుచరులతో పంపించారు.ఈ సందర్భంగా ప్రణవ్ ప్రశాంత్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. తాను హైదరాబాదులో ఉండడం వల్ల ప్రశాంత్ అంత్యక్రియలకు హాజరు కాలేకపోతున్నానని ప్రశాంత్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరపు ప్రభుదాస్ మాజీ సర్పంచ్ సుజాత లక్ష్మణ్ మద్దుల ప్రశాంత్ దాసరపు రాకేష్ మర్రి రాజు దోమకొండ రవీందర్ కూర రాజిరెడ్డి మేకల కోమల్ రెడ్డి చంద్రయ్య దాసరపు ఇసాక్ కార్తీక్ ప్రకాష్ అజయ్ వంశీ బాలు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

నినాదం
శనివారం | తెలంగాణ
1 - 6 - 2024
www.ninadam.co.in

# విలక్షణ రాజకీయ నాయకుడు నీలం సంజీవరెడ్డి

నీలం సంజీవరెడ్డి విలక్షణ నాయకులు. భారత దివంగత రాష్ట్రపతి సంజీవరెడ్డి రాజకీయ జీవితం అనేక ఒడిదుడుకులతో కూడుకున్నది. విజయాలు, అపజయాలు, త్యాగాలు, సాహసోపేత నిర్ణయాలు, రాజకీయపు ఎత్తుగడలతో కూడిన రాజకీయ జీవితం ఆయనది. 1940 ల నుండి 1970ల వరకు మూడు దశాబ్దాల రాష్ట్ర, దేశ రాజకీయాలను ప్రభావితం చేసిన ప్రతి ముఖ్య సంఘటనతోను ఆయనకు ప్రత్యేక, ప్రత్యక్ష, సంబంధాలు, ప్రమేయాలు ఉన్నాయి. భారత రాష్ట్రపతిగా ఏకగ్రీవంగా ఎన్నికైన అరుదైన రికార్డు రాష్ట్రపతి సంజీవరెడ్డికే దక్కింది. లోక సభాపతిగా ఎన్నిక కాగానే, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసిన మొదటి లోక్‌సభ సభాపతి, సంజీవరెడ్డి కావడం విశేషం. పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి అధికారపక్ష - ప్రతిపక్షం మధ్య సమన్వయ సాధనకు కృషి చేసి, స్పీకర్ పదవికే వన్నె తెచ్చిన ఆదర్శ నేత నీలం. లోక్‌సభ సభాపతిగా రెండు సార్లు ఎన్నికై, రెండుసార్లూ రాష్ట్రపతిగా పోటీ చేసేందుకై రాజీనామా చేసిన చరిత్ర ఆయనకు ఉంది. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు, ఆంధ్ర ప్రదేశ్ ఏర్పాటు, ఆ తరువాతి రాజకీయ చరిత్రలతో సంజీవరెడ్డి పాత్ర విస్మరించ రానిది. నీలం సంజీవరెడ్డి (మే 19, 1913 - జూన్ 1, 1996) భారత రాష్ట్రపతి గా, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా, లోక్‌సభ సభాపతిగా, ఆంధ్ర రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా, సంయుక్త మద్రాసు రాష్ట్రంలో మంత్రిగా, అఖిల భారత కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడిగా వివిధ పదవులను అలంకరించి, ప్రజల మన్ననలను పొందిన సుదీర్ఘ రాజకీయ అనుభవ శాలి సంజీవ రెడ్డి. అనంతపురం జిల్లా, ఇల్లూరు గ్రామంలో 1913, మే 18 న రైతుబిడ్డగా సంజీవరెడ్డి జన్మించారు. మద్రాసు దివ్యజ్ఞాన సమాజం పాఠశాల లోను, అనంతపురం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలోను చదువుకున్నారు. 1929 లోనే మహాత్మా గాంధీ స్ఫూర్తితో చదువును పక్కనపెట్టి రాజకీయాల్లో చేరి స్వాతంత్ర్య పోరాటం వైపు దృష్టి సారించారు. 1937లో ఆంధ్ర ప్రాంతీయ కాంగ్రెసు కమిటీకి కార్యదర్శిగా ఎన్నికై దాదాపు పదేళ్ళపాటు ఆ పదవిలో కొనసాగారు. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలుకు వెళ్ళారు. 1940, 1945 ల మధ్య ఎక్కువకాలం అతను జైలులో ఉన్నారు. 1946లో మద్రాసు శాసనసభకు, తర్వాత 1947లో రాజ్యాంగ నిర్మాణ సంఘమైన రాజ్యాంగ సభకు ఎన్నికయ్యారు. 1949 నుండి 1951 వరకు మద్రాసు రాష్ట్ర మంత్రివర్గంలో మంత్రిగా పనిచేసారు. 1951 లో ఆంధ్ర ప్రాంత కాంగ్రెసు పార్టీ అధ్యక్ష పదవికి పోటీ చేసేందుకు మంత్రిపదవికి రాజీనామా చేసారు. 1951లో ఆంధ్ర ప్రాంత కాంగ్రెసు అధ్యక్ష పదవికి ఎన్.జి.రంగాతో పోటీ పడ్డారు. ప్రకాశం పంతులు మద్దతు ఉన్నా, రంగాను ఆ ఎన్నికలలో ఓడించారు. ఫలితంగా ఆచార్య రంగా, ప్రకాశం కాంగ్రెసును వదిలి వెళ్ళారు. 1953లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినపుడు సంయుక్త మద్రాసు రాష్ట్ర శాసనసభ సభ్యుల నుండి కొత్త రాష్ట్ర కాంగ్రెసు శాసనసభా పక్ష నాయకుణ్ణి ఎన్నుకునే సమయంలో సంజీవరెడ్డి పోటీలేకుండా ఎన్నికయ్యారు. ముఖ్యమంత్రి పదవి తథ్యమైనా, అప్పటి రాజకీయాల ఫలితంగా తాను తప్పుకుని టంగుటూరి ప్రకాశం పంతులుకు నాయకత్వం అప్పగించి, ఉప ముఖ్యమంత్రి అయ్యారు. మళ్ళీ 1955లో రాజకీయాల ఫలితంగానే ముఖ్యమంత్రి అయ్యే అవకాశాన్ని వదులుకున్నారు. అప్పుడు ప్రభుత్వం ఏర్పాటు చెయ్యడానికి ఎన్.జి.రంగా నాయకత్వం లోని కృషికార్ లోక్ పార్టీ మద్దతు కాంగ్రెసుకు అవసరమైంది. అయితే బెజవాడ గోపాలరెడ్డి ముఖ్యమంత్రి అయితేనే తాము మద్దతు ఇస్తామని రంగా ప్రకటించడంతో తాను తప్పుకుని మళ్ళీ ఉప ముఖ్యమంత్రి అయ్యారు. ఆంధ్ర ప్రదేశ్ అవతరణలో సంజీవరెడ్డిది ప్రముఖపాత్ర. రాష్ట్ర స్థాపనలో ప్రధాన, నిర్ణాయక ఘట్టమైన పెద్దమనుషుల ఒప్పందంలో ఆంధ్ర తరపున అప్పటి ఆంధ్ర ముఖ్యమంత్రి, బెజవాడ గోపాలరెడ్డితో పాటు ఉప ముఖ్యమంత్రిగా ఉన్న సంజీవరెడ్డి కూడా పాల్గొని ఒప్పందంపై సంతకం చేశారు. ఆంధ్ర ప్రదేశ్ అవతరించాక, కాంగ్రెసు శాసనసభాపక్ష నాయకుడిగా బెజవాడ గోపాలరెడ్డిని ఓడించి, తాను ముఖ్యమంత్రి అయ్యారు. అల్లూరి సత్యనారాయణ రాజును రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్ష పదవి పోటికి నిలబెట్టి, రంగాను ఓడించారు. 1960లో అఖిల భారత కాంగ్రెసు అధ్యక్ష పదవికి తాను ఎన్నికవడంతో ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసారు. అలా కాంగ్రెసు అధ్యక్షుడిగా రెండేళ్ళు పనిచేసి, మళ్ళీ 1962లో ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి అయ్యారు. రవాణా సంస్థల జాతీయాకరణ వివాదంలో సుప్రీం కోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని తప్పు పట్టడంతో 1964 ఫిబ్రవరి 29 న పదవికి రాజీనామా చేసారు. తర్వాత కేంద్ర రాజకీయాలలో క్రియాశీలక పాత్ర పోషించారు. 1964 జూన్ 9 న లాల్ బహదూర్ శాస్త్రి ప్రభుత్వంలో ఉక్కు, గనుల శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. తర్వాత రాజ్యసభకు ఎన్నికయ్యారు. 1967లో ఇందిరా గాంధీ ప్రభుత్వంలో కూడా కొద్దికాలం మంత్రిగా చేసారు. 1967లో నాలుగవ లోక్‌సభకు హిందూపురం నియోజక వర్గం నుండి ఎన్నికై, లోక్‌సభకు సభాపతిగా కూడా ఎన్నికయ్యారు. సభాపతి నిష్పాక్షికంగా ఉండాలనే ఉద్దేశంతో ఎన్నిక కాగానే, కాంగ్రెసు సభ్యత్వానికి రాజీనామా చేసాడు. కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు 1969 జూలై 10న బెంగళూరులో సమావేశం అయి, పార్టీ అధ్యక్షుడు నిజలింగప్ప, ప్రధాని ఇందిర సహా పార్టీలోని పెద్దలు కె. కామరాజ్, మొరార్జీ దేశాయి తదితరుల చర్చల అనంతరం 1969 జూలై 19 న సభాపతి పదవికి రాజీనామా చేసి, రాష్ట్రపతి పదవికి ఇందిరా గాంధీకి ఇష్టం లేకున్నా, కాంగ్రెస్ సీనియర్ నేతల నిర్ణయం మేరకు, ఇందిర నామినేషన్ దాఖలు లు వెంట రాగా, పోటీ చేసారు. "అంతరాత్మ ప్రబోధం" అనే ఇందిర నినాదంతో, కాంగ్రెసు అంతర్గత రాజకీయాల ఫలితంగా మరో తెలుగు వారు - వి.వి.గిరి - చేతిలో కొద్ది తేడాతో ఓడి పోయారు. 1969 ఆగస్టులో జరిగిన రాష్ట్రపతి ఎన్నికల్లో మొత్తంగా 8,36,337 ఓట్లు నమోదు కాగా, స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగిన వి.వి. గిరికి 4,20,077 ఓట్లు రాగా, కాంగ్రెస్ అభ్యర్థి నీలం సంజీవరెడ్డికి 4,05,427 ఓట్లు వచ్చాయి. రెండో ప్రాధాన్యత ఓట్లతో వి.వి. గిరి రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. తర్వాత పరిణామాలతో 1969 చివర్లో కాంగ్రెస్ పార్టీ రెండుగా చీలిపోయింది. 1975 లో జయప్రకాశ్ నారాయణ్ హైదరాబాదులో జరిపిన పర్యటనతో రాజకీయాల్లో తిరిగి క్రియాశీల రాజకీయాల్లో పాలు పంచుకున్నారు. 1977లో ఎమర్జెన్సీ తరువాత, జనతాపార్టీ ప్రభంజనం... కాంగ్రెసును అధికారం నుండి దూరం చేసి నపుడు, తెలుగు ప్రజలు మాత్రం కాంగ్రెసు వైపే ఉన్నారు, పట్టం కట్టారు. 42 స్థానాలకుగాను, 41ని కాంగ్రెసు గెలుచుకుంది. జనతాపార్టీ గెలిచిన ఒక్క స్థానమూ మాత్రం సంజీవరెడ్డిదే కావడం గమనార్హం. అలా మళ్ళీ లోక్‌సభ సభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 1977లో రాష్ట్రపతిగా ఉన్న ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ మరణించడంతో నీలం సంజీవరెడ్డిని ఎన్నుకునేందుకు నాటి జనతా పార్టీ నిర్ణయం తీసుకాగా, విపక్షంలో ఉన్న ఇందిరా గాంధీ కూడా సంజీవ రెడ్డికి మద్దతివ్వడంతో సంజీవరెడ్డి ఏకగ్రీవంగా రాష్ట్రపతి పదవికి ఎన్నికయ్యారు. 1982 లో రాష్ట్రపతి పదవి నిర్వహణ పూర్తయ్యాక, రాజకీయాల నుండి శాశ్వతంగా దూరమై, బెంగుళూరులో స్థిరపడగా ,1996 జూన్ 1 న నీలం సంజీవరెడ్డి మరణించారు. **రామ కిష్టయ్య సంగన భట్ల. 9440595494**

## ధూమపానం జీవితాన్ని హరించి వేస్తుంది


### - ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన

### - వంగర వైద్యులు డాక్టర్ రుబీనా



**భీమదేవరపల్లి మే 31 (నినాదం న్యూస్) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, వంగర పోలీసుల ఆధ్వర్యంలో పొగాకు వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జీవితంలో ఎప్పుడు పొగాకు, ఇతర పొగాకు ఉత్పత్తులు వాడమని, పర్యావరణాన్ని పొగాకు ఉత్పత్తుల వినియోగము నుండి రక్షించుటకు ప్రయత్నిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. వైద్యాధికారులు మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తుల వల్ల కలిగే నష్టాలను పిల్లలకు విద్యార్థి దశ నుండే తెలియజేయాలని అన్నారు. ధూమపానం మనిషి జీవితాన్ని హరించి వేస్తుందని పొగ తాగిన చాలా మంది అనారోగ్యం బారినపడి క్యాన్సర్ తదితర రోగాలతో మృత్యువాత పడుతున్నారన్నారు. గుట్కా మనిషిని పీల్చి పిప్పిచేస్తుందని, గుట్కా తినడం మానవాళికి జరిగే నష్టం ఎక్కువ అని వివరించారు. పొగాకులోని విష పదార్థాలు మనిషి తల వెంట్రుకల నుంచి కాలిగోళ్ళ వరకు అన్ని అవయవాలలో విపరీత ప్రభావం చూపించి మనిషిని చంపేస్తుందన్నారు. నేరుగా పీల్చే పొగ కంటే పొగాకు పీల్చిన వారి ఊపిరితిత్తులలోకి చొచ్చుకు పోయి ఎక్కువ హని కలిస్తాయని తెలిపారు. దగ్గు, శ్వాసకోశ సంబంధ ఇన్ఫెక్షన్లు, ఆస్తామా, ఊపిరితిత్తుల పనితీరు దెబ్బతింటుందని అన్నారు. తరుచు ఇన్ఫెక్షన్లు, అనేక రకాల క్యాన్సర్లకు పొగాకు ఉత్పత్తుల కారణమవుతాయని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా. రూబినా, డా. రహమన్, ఎస్ఐ వెంకటేశ్వర్లు, పోలీసు సిబ్బంది, వైద్య సిబ్బంది కెవిఎన్ స్వామి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# అపర శ్రీ శుకుడు రాజన్న శాస్త్రి





కోటి రతనాల వీణ తెలంగాణ లోని కరీంనగర్ జిల్లా గోదావరి తీరం శ్రీలక్ష్మీనర సింహ దివ్య పుణ్యక్షేత్రం. ధర్మపురిలో వేద పురాణ జ్యోతిష, సంగీత, సాహిత్య కళా రంగాలకు చెందిన పండితులు, విద్వాంసులు, ఆధ్యాత్మిక వేత్తలు జన్మించి ఆఖండ కీర్తి ప్రతిష్టలు గడించారు. జీవితాంతం భాగవత చింతన తోనే గడుపుతూ 5 దశాబ్దాలుగా పలు వేదికలపై అద్భుత ప్రవచనాలు చేసిన మహానుభావుడు, కర్మ యోగి గుండి రాజన్న శాస్త్రి. ఆబాల గోపాలాన్ని పరవశింపజేసే శాస్త్రి ప్రవచనాలకు దేశవిదేశీయులు సైతం అభిమానులయ్యారు. అపరశుక, వాల్మీకి, వ్యాసునిగా ప్రసిద్ధిగాంచిన ఆయన పాలరాతి విగ్రహాన్ని ధర్మపురిలో నెలకొల్పారంటే శాస్త్రి గొప్పతనం అర్థం చేసుకోవచ్చు. జీవిత విశేషాలు గుండి లక్ష్మీనరసింహ ఘనాపాటీ, లక్ష్మీ నర్సమ్మ దంపతులకు 9,12.1898లో జన్మించిన శాస్త్రి గుండి పాపయ్యశర్మకు దత్త పుత్రుడయ్యాడు. ఉర్దూ మాద్యమంలో ప్రాథమిక విద్య, సంస్కృతాంధ్ర భాషల్లో పాండిత్యం వొఝుల హన్మంతయ్య సిద్ధాంతి వద్ద లీలావతి గణితం, లౌకిక విద్యలు, తండ్రి వద్ద వేదాధ్యయనం మంథెన గట్టు కృష్ణమూర్తి వద్ద వేదాంగాలు, ఉపనిషత్తులు, ప్రస్తాన త్రయం, శాస్త్రాధ్యయనం, ఇతిహాస పురాణాదులలో శిక్షణ పొందారు. భార్య పేరు గుండమ్మ, ఆయనకు నలుగురు కుమారులు ఒక కుమార్తె కలిగారు. భాగవత, శ్రీవైష్ణవ సంప్రదాయానికనుగుణంగా ముకుందుడు, రఘురాముడు, అచ్యుతుడు, గోవిందుడు, హరిప్రియ అని నామకరణాలు చేశారు. మూర్తీభవించిన భాగవతంగా పేరొందిన నవయో గీంద్ర భిక్షుగీత, ఉద్ధవ బోధనలు, రుక్మిణీ కల్యాణం గోపికాగీతాలు, కుంతి, భీష్మ, ధృవ, ప్రహ్లాద, గజేంద్ర బ్రహ్మస్తవరములు, ఇతిహాసాలు, మృదుమధురంగా ప్రవచించేవారు. ఇప్పటికీ ఆయనను అందరూ అవతార పురుషుడుగా, దైవాంశ సంభూతుడుగా, వ్యాసుడే భువిపైకి రాజన్న పేరుతో వచ్చాడని భావిస్తారు. ఆయన కులమతాలకతీతంగా కలిసిపోవడం, ధర్మపురిలో వారసంత నిర్వహణకు ప్రేరణ, బాలబాలికలను చేరదీసి సంస్కృతం మాట్లాడించడం, వితంతువులకు విద్య అవసరమని భావించి వారిని చదివించడం లాంటి కార్యక్రమాలు నిర్వహించారు. భూస్వాములు, దొరలు వస్తే వారిని తన ప్రవచనాలతో దాతలుగా మార్చేవారు. భాగవతంలో 18వేల శ్లోకాలు కంఠతా చదువుతూ అర్థతాత్పర్యాదులను వివరించ గలిగే అసాధారణ ధారణ శక్తి కలవారు. శాస్త్రి పాలరాతి విగ్ర హాన్ని గోదావరి నది వద్ద శ్రీరామ ఆలయ సమీపంలో తాడూరి బాలకృష్ణ మహోపాధ్యాయుడు తన సొంత స్థలంలో ఆవిష్క రింప జేశారు. గుంటూరు వాసులు సంగా వెంకటనారాయ శర్మ ఆదిలక్ష్మీ దంపతులు, పెద్దపల్లి, కరీంనగర్ లో జరిగిన ప్రవచనాల్లో శాస్త్రి ప్రవచనాలను 2005లో శాస్త్రి కుమారుడు రామచంద్రుడు టేపులను సీడీలు, క్యాసెట్లుగా రూపొందించారు. ఇందులో ఉప్పుల రాధాకృష్ణ కృషి చాలా ఉంది. పలుమార్లు కాశీలో కూడా ప్రవచనం చేసిన శాస్త్రిచే కరీంనగర్ వీరాంజనేయ స్వామి దేవాలయంలో మంగళంపల్లి మురహరిశర్మ భాగవత సప్తాహం చేయించారు. శాస్త్రి ప్రవచనాలను 50 మంది లబ్ద ప్రతిష్టులు, శాస్త్రి బంధువులు రాసిన అభిప్రా యాలు, వ్యాసాలతో మనుమడు విష్ణుప్రసాద్ సతీమణి డాక్టర్ వారిజా రాణి సంపాదకురాలిగా, మరో మనుమడు గుండి విష్ణుప్రసాద్ ప్రేరణతో ఎం. శేషాచలం అండ్ కంపని "ఎమెస్కో" ఓ పుస్తకం ప్రచురించింది. ఇంకా ఎందరిదో కృషి ఫలితంగా ఈ మహనీయుని చరిత్ర వెలుగు చూసింది. 30 మే 1975లో 82వ యేట శాస్త్రి బ్రహ్మలీనులైనారు.

**శాస్త్రి ప్రతిభకు నిదర్శనాలు...** 1968లో జర్మనీ యువతి శాస్త్రిని సత్కరించి ప్రవచనాలను ఇంగ్లీషులో తర్జుమా చేయించుకొని సంస్కృతం నేర్చుకొంది. ఇంగ్లాండ్ ఎంపీ హ్యూస్ బ్రిటీష్ ప్రభుత్వ ప్రతినిధిగా వచ్చి ప్రవచానాన్ని విని భారత దేశ ధార్మిక ప్రవృత్తి గొప్పదని కొనియాడారు. ధర్మపురి సంస్కృతాంధ్ర కళాశాలకు శంకుస్థాపన చేయగా వేలాది ఉభయ భాషా పండితులకు కల్పతరువై విరాజిల్లుతోంది. ప్రాక్పశ్చిమ ఉత్తర దక్షిణ యాత్రలను సంపూర్ణంగా కాలినడకన పూర్తి చేశారు. జిల్లాకు ఒకప్పటి ముస్లిం కలెక్టర్‌కు ఉర్దూ పారశీక భాషల్లో భాగవత శ్లోకాలు అర్థతాత్పర్యాదులతో వివరించారు.

**మాజీ ప్రధాని పీవీ నరసింహారావు,...** దివంగత మాజీ ముఖ్యమంత్రులు బూర్గుల రామృష్ణారావు, మర్రి చెన్నారెడ్డి, దామోదరం సంజీవయ్య, కెవీ కేశవులు, కవిసామ్రాట్ విశ్వనాథ, జువ్వాడి గౌతంరావు, జువాడి చొక్కారావు, తెన్నేటి విశ్వనాథం, కాసుగంటి నారాయణరావు, దివాకర్ల వెంకటావధాని, జువ్వాడి రత్నాకర్ రావు, కప్పగంతుల లక్ష్మణశాస్త్రి, వానమమాలై వరదాచార్యులు, మల్లాది, మార్కండేయశాస్త్రి, వేమూరి లక్ష్మీ నరహరి శాస్త్ర, వంటివారు ఆయన పురాణానికి శ్రోతలుగా పలు సందర్భాలలో శాస్త్రి స్వగృహానికి ఎతెంచి పురాణ శ్రవణం చేసి, పలు సందేహాలు నివృత్తి చేసుకున్నా రంటే గొప్పతనం కాక మరేమిటి. కరపాత్ర స్వామీజీ, శృంగేరీ, కంచి, కామకోటీ, పుష్పగిరి పీఠాధిపుతులు, మధ్వ పీఠాధిపతులు, తలపాక మహారాజు, త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ పెద్ద జీయర్ స్వామి వంటి వారు ధర్మపురిని సందర్శించినపుడు శాస్త్రి ప్రవచనాలు విని అభినందించి సన్మానించారు. కరీంనగర్ కాంగ్రెస్ కురు వృద్ధులు మాజీ ఎంపీ, మాజీ మంత్రి జువ్వాడి చొక్కారావు ఇల్లు కట్టిస్తానన్నా, కాసుగంటి నారాయణరావు కొండగట్టు పై 200 ఎకరాల భూమిని రాసిస్తానన్నా, మానకొండూర్ సర్పంచ్ సదాశివరావు తన భూమినంతా దానం చేస్తానన్నా, నాయకులు రాష్ట్రపతి పురస్కార మిప్పిస్తా మన్నా సున్నితంగా తిరస్కరించిన ఉదాత్తుడు రాజన్న శాస్త్రి.

**రామ కిష్టయ్య సంగన భట్ల. 9440595494**



## మార్కెట్

### ఫోన్ పే నుంచి ఇక నుంచి సెక్యూర్డ్ రుణాలు





ప్రస్తుతం ప్రతి ఒక్కరూ డిజిటల్ పేమెంట్స్ వైపు మొగ్గు చూపుతున్నారు. డిజిటల్ పేమెంట్స్ యాప్స్ వచ్చాక పేమెంట్స్ తేలికయ్యాయి. మన వద్ద నగదు లేకున్నా ఆన్ లైన్ లో చెల్లింపులు చేసేయొచ్చు. ఈ యాప్స్ సాయంతో ఆర్థిక లావాదేవీలు మాత్రమే కాదు.. తక్షణ అవసరాలు తీర్చుకునేందుకు రుణాలు కూడా పొందొచ్చు. మీరు ఫోన్ పే వాడుతున్నారా.. అయితే ప్రస్తుతం ఫోన్ పే నుంచి ఎమర్జెన్సీ వచ్చినప్పుడు నిమిషాల్లో లోన్ పొందొచ్చు. ఫోన్ పే తన యూజర్ల కోసం ఈ కొత్త సర్వీసులు అందుబాటులోకి తెచ్చింది.

ఇప్పటి వరకూ వ్యక్తిగత రుణాలు మాత్రమే అందించిన ఫోన్ పే ద్వారా మ్యూచువల్ ఫండ్స్ మీద, బంగారం రునాలు, బైక్ రుణాలు, కార్ల లోన్లు, ఇల్లు, ఎడ్యుకేషన్ లోన్లు తీసుకోవచ్చు. అంతే కాదు ఆస్తి తనఖా పెట్టి రుణం పొందొచ్చు. ఇందుకోసం బ్యాంకులు, ఎన్బీఎఫ్సీలు, ఫిన్ టెక్ కంపెనీలతో భాగస్వామ్య ఒప్పందాలు కుదుర్చుకున్నది ఫోన్ పే. టాటా క్యాపిటల్, ఎల్ అండ్ టీ ఫైనాన్స్, హీరో ఫిన్ కార్ప్, ముత్తూట్ ఫిన్ కార్ప్, డీఎంఐ హౌసింగ్ ఫైనాన్స్, హెూం ఫస్ట్ ఫైనాన్స్, రూపే, వోల్ట్ మనీ, గ్రేడ్ రైట్ వంటి సంస్థలతో ఫోన్ పే ఒప్పందాలు చేసుకున్నది. నిబంధనలకు అనుగుణంగా ఆన్‌లైన్‌లో నిమిషాల వ్యవధిలో రూ.5 లక్షల వరకూ రుణాలు తేలిగ్గా పొందవచ్చు.

## ఎగ్జిట్ పోల్స్ వైపు ఇన్వెస్టర్ల చూపు..

### స్వల్ప లాభాలతో ముగిసిన మార్కెట్లు..!



దేశీయ స్టాక్ మార్కెట్లలో వరుసగా ఐదు సెషన్ల నష్టాలకు శుక్రవారం బ్రేక్ పడింది. శనివారం ఎగ్జిట్ పోల్స్, వచ్చే మంగళవారం సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడనున్న నేపథ్యంలో శుక్రవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి స్వల్పంగా పుంజుకున్నాయి. బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 76 పాయింట్ల లబ్ధితో 73,961 పాయింట్లు, ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 42 పాయింట్లు పుంజుకుని 22,531 పాయింట్ల వద్ద ముగిశాయి. ఫైనాన్సియల్ షేర్ల కొనుగోళ్లు ఇండెక్సులకు కలిసి వచ్చింది. చివర్లో ఇన్వెస్టర్లు అమ్మకాలకు దిగడంతో స్టాక్స్ స్వల్ప లాభాలతో ముగిశాయి నెల రోజులకు పైగా సాగిన సార్వత్రిక ఎన్నికల పర్వం శనివారంతో ముగియనున్నది. జూన్ నాలుగో తేదీన ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి. ఈ నేపథ్యంలో ప్రజల నాడిని శనివారం సాయంత్రం వార్తా సంస్థలు వెల్లడించే ఎగ్జిట్ పోల్స్ కోసం ఇన్వెస్టర్లు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్-30లో టాటా స్టీల్, బజాజ్ ఫైనాన్స్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ స్టాక్స్ లబ్ధి పొందగా, నెస్లే ఇండియా, టీసీఎస్, మారుతి సుజుకి, ఇన్ఫోసిస్, యాక్సిస్ బ్యాంకు స్టాక్స్ నష్టాలతో ముగిశాయి.



## జీవితకాల గరిష్టం నుంచి తగ్గిన ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు..!

దేశీయ ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు దిగి వచ్చాయి. ఈ నెల 24తో ముగిసిన వారానికి రెండు బిలియన్ డాలర్లు తగ్గి 646.67 బిలియన్ డాలర్లకు పడిపోయాయని శుక్రవారం విడుదల చేసిన నివేదికలో ఆర్బీఐ వెల్లడించింది. అంతకుముందు ఈనెల 17తో ముగిసిన వారానికి ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు 4.54 బిలియన్ డాలర్లు వృద్ధి చెంది 648.7 బిలియన్ డాలర్లకు చేరాయి. ఫారిన్ కరెన్సీ అసెట్స్ (ఎఫ్సీఏస్) 1.51 బిలియన్ల డాలర్లు తగ్గి 567.5 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. బంగారం రిజర్వ్ నిల్వలు 482 మిలియన్ డాలర్లు పతనమై 56.71 బిలియన్ డాలర్లు, ఎస్డీఆర్స్ 33 మిలియన్ డాలర్లు తగ్గిపోయి 18.12 బిలియన్ డాలర్లకు పరిమితం అయ్యాయి. అంతర్జాతయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) లో రిజర్వ్ నిల్వలు మిలియన్ డాలర్లు తగ్గి 4.33 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి.

## మెరుగు పడిన ద్రవ్యలోటు..




గత ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యలోటు రూ.16.54 లక్షల కోట్లకు పడిపోయింది. బడ్జెట్ అంచనా ద్రవ్యలోటు రూ.17.86 లక్షల కోట్లుగా అంచనా వేశారు. దీంతో బడ్జెట్ టార్గెట్‌కు వ్యత్యాసం 95.3 శాతానికి చేరుకున్నది. అంటే గత ఆర్థిక సంవత్సరంలో సవరించిన బడ్జెట్ అంచనాల ప్రకారం ద్రవ్యలోటు 5.8 శాతం నుంచి 5.6 శాతానికి దిగి వచ్చింది. గత ఆర్థిక సంవత్సరంలో పన్ను వసూళ్లు అంచనా కంటే ఎక్కువగా రూ.23.27 లక్షల కోట్లకు చేరుకున్నాయని కంప్ట్రోలర్ అకౌంట్స్ జనరల్ (కాగ్) శుక్రవారం విడుదల చేసిన నివేదికలో తెలిపారు. గత ఆర్థిక సంవత్సర లక్ష్యాల్లో 100.1 శాతం అని పేర్కొన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో మొత్తం ఖర్చులు రూ.44.43 లక్షల కోట్లు (అంచనా వ్యయంలో 99 శాతం) అని వెల్లడించారు. %మౌలిక వసతుల ప్రాజెక్టులపై రూ.9.49 లక్షల కోట్ల మేరకు కేంద్ర ప్రభుత్వం ఖర్చు చేసింది. ఈ ఏడాది ఏప్రిల్ వరకూ ద్రవ్యలోటు రూ.2.1 లక్షల కోట్లు (పూర్తి సంవత్సర లక్ష్యంలో 12.5 శాతం) గా నిలిచింది. ఈ ఏడాది ఫిబ్రవరి ఒకటో తేదీన తాత్కాలిక బడ్జెట్‌ను ప్రవేశ పెడుతూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2023-24 ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యలోటు అంచనాలను 5.9 శాతం నుంచి 5.8 శాతానికి తగ్గించినట్లు తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యలోటు 5.1 శాతానికి, 2025-26 ఆర్థిక సంవత్సరంలో 4.5 శాతం దిగువకు తీసుకు రావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు కేంద్ర మంత్రి చెప్పారు.

# ఇంగ్లండ్ నుంచి 100 టన్నుల బంగారం తరలించిన ఆర్బీఐ..

ఇంగ్లండ్ నుంచి ఆర్బీఐ సుమారు 100 టన్నుల అంటే లక్ష కిలోల బంగారాన్ని స్వదేశానికి తరలించింది. 1991 తర్వాత భారీ మొత్తంలో బంగారం తరలించడం ఇదే మొదటిసారి. 1991లో ఆర్థిక సంక్షోభం వల్ల భారత్ భారీగా బంగారం నిల్వలు తాకట్టు పెట్టింది. రవాణా, నిల్వ సర్దుబాట్లలో భాగంగానే ఆర్బీఐ భారీగా బంగారాన్ని తీసుకొచ్చింది. కొన్నేండ్లుగా భారతీయ రిజర్వు బ్యాంక్ (ఆర్బీఐ) భారీగా బంగారం కొనుగోలు చేస్తున్నది. అలా కొనుగోలు చేసిన బంగారం ఎక్కడ నిల్వ చేయాలన్న విషయమై సమీక్షిస్తూ నిర్ణయాలు తీసుకుంటున్నది ఆర్బీఐ. ముంబైలోని మింట్ రోడ్డుతోపాటు నాగ్‌పూర్‌లోని తన పాత కార్యాలయంలో బంగారం నిల్వ చేస్తుంది. విదేశాల్లో బంగారం నిల్వలు గణనీయంగా పెరగడంతో కొంత మొత్తం స్వదేశానికి తరలించాలని ఆర్బీఐ నిర్ణయించింది. ఆర్బీఐతోపాటు పలు దేశాల కేంద్రీయ బ్యాంకులు తమ బంగారాన్ని బ్యాంకు ఆఫ్ ఇంగ్లండ్‌లో నిల్వ చేస్తుంటాయి. గత మార్చి నెలాఖరు నాటికి ఆర్బీఐ వద్ద 822.1 టన్నుల బంగారం ఉంటే, అందులో 413.8 టన్నులు ఇతర దేశాల్లో నిల్వ చేసింది. ఇటీవల వరుసగా బంగారం కొనుగోళ్లు జరిపిన ఆర్బీఐ.. గతేడాది 27.5 టన్నుల పుత్తడిని కొత్త నిల్వల్లో చేర్చింది. ఈ ఏడాది బంగారం కొనుగోళ్లు పెంచిన సెంట్రల్ బ్యాంక్.. గత జనవరి-ఏప్రిల్ మధ్యకాలంలో 2023 లో కొన్న బంగారానికంటే ఒకటిన్నర రెట్లు కొనుగోలు చేసింది.



# బీభత్సవం సృష్టించిన లారీ..

- మద్యం మత్తులో డ్రైవర్ వీరంగం
- ఇద్దరి పరిస్థితి విషమం.. ఇద్దరికి తీవ్ర గాయాలు ..
- ఐదు బైకులు.. గప్ చుప్ బండి ధ్వంసం...





**సుల్తానాబాద్, మే 31 (నినాదం న్యూస్):** మద్యం మత్తులో లారీ డ్రైవర్ వీరంగం సృష్టించిన ఘటన సుల్తానాబాద్ పట్టణంలో జరిగింది. ఈ సంఘటనలో నలుగురికి గాయాలు కాగా ఇ ద్దరి పరిస్థితి విషమంగా మారింది. వివరాల్లోకి వెళితే కరీంనగర్ నుండి పెద్దపల్లి వైపు ఇసుకలోడుకు వెళుతున్న లారీ సుల్తానాబాద్ సమీపానికి చేరుకోగానే స్థానిక తెలంగాణ చౌరస్తా వద్ద అదుపుతప్పి డ్రైవర్ లారీని పాము వలె మెలికలు తిప్పుతూ స్థానిక పూసల రోడ్డు చౌరస్తా వరకు చేరుకోవడంతో అటుగా వెళుతున్న ఫ్యామిలీకి ఢీకొట్టి, లారీ లెఫ్ట్ నుండి రైటూకు తి రిగి రైటు వైపు మరో ద్విచక్ర వాహనదారుడు చొప్పదండికి చెందిన వినయ్ కుమార్‌ను ఢీకొనడం అనంతరం గప్చుప్ బండిని ఢీకొంటూ డివైడర్ ఎక్కి తిరిగి ఎడమవైపుకు చేరుకొని మరో నాలుగు ద్విచక్ర వాహనాలను ఢీకొంటూ పక్కనే ఉన్న సంగీత మొబైల్ షాప్ ముందు గల వేప చె ట్టుకు ఢీకొని ఆగిపోయింది. డ్రైవర్ మద్యం మ త్తులో ఉండి లారీని ఇష్టం వచ్చిన రీతిన డ్రైవిం గ్ చేస్తూ రోడ్డుపై వెళ్లడంతో పూసల రోడ్డు వైపు నుండి వెళుతున్న నసీమా,దిలీస్,హుస్సేన్ లకు ఢీకొనడంతో హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అలాగే కుడి వైపున వెళుతున్న చొ ప్పదండి గ్రామానికి చెందిన వినయ్ కుమార్‌కు సల్పగాయాలు అయ్యాయి. హుస్సేన్‌కు సైతం గాయాలు కావడంతో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లో ప్రాథమిక చికిత్స నిర్వహించిన అనంతరం మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ ఆసుపత్రికి త రలించారు.

సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐ శ్రావణ్ కుమార్ ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించి చెట్టు కు ఢీకొన్న లారీని క్రేన్ సహాయంతో తొలగించా రు.ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు.

## పోడు రైతులను అడ్డుకున్న
# అటవీశాఖ అధికారులు
## దానాపూర్ గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (నినాదం న్యూస్):** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఆసిఫాబాద్ మండలం దానాపూర్ గ్రామంలో శుక్రవారం రోజున పోడు రైతులను అటవీశాఖ అధికారులు అడ్డుకోవడంతో, దానాపూర్ గ్రామంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దశాబ్దాలుగా సాగుచేసుకుని జీవిస్తున్న తమను అటవీ అధికారులు అటవీ భూములంటూ అందులోకి వెళ్ళకుండా అడ్డుకోవడం సమంజసం కాదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తాతల కాలం నుండి ఈ భూములను దున్నుకొని వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నామని దానాపూర్ పోడు రైతులు తెలిపారు. ప్రస్తుతం జూన్‌లో విత్తనాలు వెతుక్కోవడానికి భూమిని సాగు చేసుకుంటుంటే, ఈ సమయంలో అటవీశాఖ అధికారులు అడ్డుకోవడం సమంజసం కాదని పోడు రైతులు అన్నారు. పోడు రైతులు అటవీశాఖ అధికారుల మధ్యన తీవ్ర వాగ్వాదం జరగడంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెల కొన్నాయి. అటవీశాఖ అధికారులు దౌర్జన్యంగా తమ భూములలోకి తమను పోకుండా అడ్డుకుం టున్నారని, అమాయక పోడు రైతులపై కేసులు నమోదు చేస్తామని బెదిరిస్తున్నారని అన్నారు. అటవీ శాఖ అధికారుల తీరు పట్ల ఆందోళన నిరసనను దానాపూర్ పోడు రైతులు నిరసన తెలిపారు. మా జీవనాధారమైన ఈ భూములలో తమను పోకుంటా అడ్డుకోవడం సరైన పద్ధతి కాదని, తమకు జీవనాధారం చూపెట్టాలని వారు డిమాండ్ చేశారు.

## నర్సరీ మొక్కల సంరక్షణపై
# శ్రద్ధ వహించాలి
### కాంగ్రెస్ నాయకులు గోస్కుల సదయ్య



**సుల్తానాబాద్, మే 31 (నినాదం న్యూస్):** నర్సరీలోని ప్రతి మొక్క సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కాంగ్రెస్ నాయకుడు గోస్కుల సదయ్య సిబ్బందికి సూచించారు.ఈ మేరకు శుక్రవారం సుల్తానాబాద్ మండలం కదంబపూర్ గ్రామంలో గల డంపింగ్ యార్డ్, పల్లె ప్రకృతి వనం, నర్సరీని సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న వర్షాకాలం నేపథ్యంలో హరితహారం పకడ్బందీగా నిర్వహించేం దుకు నర్సరీలోని ప్రతి మొక్క సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు.అలాగే నర్సరీలో పెంచుతున్న మొక్కలను పరిశీలించి ప్రస్తుతం వేసవి కాలం మొక్కలకు ప్రతిరోజు నీరుపోసి సంరక్షిం చాలని సిబ్బందికి సూచించారు.

# బాక్సింగ్‌లో రాణించాలి




**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (నినాదం న్యూస్):** స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ, కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మే 1 నుండి 31 వరకు బాక్సింగ్ వేసవి శిక్షణ శిబిరం ముగిసింది. అని కుమ్రాం భీమ్ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వేముర్ల .మధు తెలిపారు. బాక్సింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వేమూర్ల.మధు మాట్లాడుతూ జిల్లాలోని వివిధ స్కూల్‌లో చదువుతున్న విద్యార్థులకు బాక్సింగ్‌లో రాణించాడానికి ఈవేసవి శిబిరం ఏర్పాటుచేసి 50 మంది విద్యార్థులకు ఉచితంగా బాక్సింగ్ మెలుకువలు నేర్పించారని తెలిపారు. శిబిరంలో ఉన్నవిద్యార్థులకు బాక్సింగ్‌ను నేర్పించన శిక్షకులుగాగా సాయి, వంశీ,నివాస్ , వినయ్, శివ ఇతర సీనియర్ బాక్సర్లు పాల్గొన్నారు. విద్యార్థులకు బాక్సింగ్ సమయంలో కుమ్రామ్ భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బాక్సింగ్ ఛైర్మెన్ శివ నాయర్, బాక్సింగ్‌కి సంబంధించిన వస్తువులు ,జ్యూస్ ఇంకా స్నాక్స్ అందచేసారు. ఈ కార్యక్రమంలో కుమ్రము భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ సెక్రటరీ మదురై.శేకర్ మాస్టర్, ట్రెసరర్ రమాకాంత్ యాదవ్ , స్థానిక కౌన్సిలర్ లలిత్, కంబాల. జయేందర్, జాయింట్ సెక్రటరీ భలరామ్, జభేఉద్దీన్‌లు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి
### మంథని ఇన్చార్జ్ సీనియర్ సివిల్ జడ్జి బి.శ్రీనివాసులు



**మంథని మే 31 (నినాదం న్యూస్):** మంథని కోర్టులో జూన్ 8న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను విజయవం తం చేయాలని మంథని ఇంచార్జ్ సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం మంథని కోర్టులో న్యాయ వాదులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంకు న్యాయ వాదులు,క్షక్షి దారులు సహకరిం చాలని కోరారు. రాజీ చేసుకోదగ్గ సివిల్,క్రిమినల్ కేసులతో పాటు,క్షణికా వేశంలో చేసిన చిన్న నేరాలు, బ్యాంకుల ఋణాలకు సంబందించిన కేసులు, చెక్ బౌన్సు కేసులు, మోటారు వాహనాల ప్రమాద బీమా కేసుల పరిష్కారం కోసం లోక్ అదాలత్ ఉపయో గించుకోలని కోరారు. సమావేశంలో ఇన్చార్జి జూనియర్ సివిల్ జడ్జి వెంకటేష్ ధృవ,బార్ అసోషియేషన్ అధ్యక్షులు కె.వి.ఎల్.ఎన్. హరిబాబు,ఉపాధ్యక్షులు కె.రఘోత్తం రెడ్డి తో పాటు న్యాయ వాదులు,కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# వాహన పన్నును చెల్లించాలి
### జిల్లా రవాణా అధికారి పి. రంగారావు

**పెద్దపల్లి, మే 31( నినాదం న్యూస్):** జిల్లాలోని వాహనదారులంతా సకాలంలో పన్ను చెల్లించాలని జిల్లా రవాణా అధికారి పి.రంగారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వాణిజ్య, వాణిజ్యేతర వాహనదారులు పన్నులు సకాలంలో చెల్లించకుంటే తర్వాత ఇబ్బందులు పడే పరిస్థితి ఉంటుందన్నారు. తనిఖీలలో భాగంగా పట్టు బడితే చెల్లించా ల్సిన వాహన పన్నుపై అపరాధ రుసుము మొదటి నెల 50శాతం, రెండవ నెల 100 శాతం, మూడవ నెల 200 శాతం అదనంగా వసూలు చేస్తామని డీటీవో పేర్కొన్నారు.

# బడిబాటను విజయవంతం చేయాలి
### జిల్లా విద్యాశాఖ అధికారి పార్సి అశోక్






**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (నినాదం న్యూస్ )** శుక్రవారం రోజున జిల్లా పరిషత్ సెకండరి పాఠశాల బాలికలు ,ఆసిఫాబాద్ నందు జిల్లాలోని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించినారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి పార్సి అశోక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. బడి బాట విజయవంతం కావడానికి ఇప్పటికే కార్యచరణను రూపొందించినట్లు తెలియజేశారు. జిల్లాలోని స్వయం సహాయక సంఘాల సభ్యులు, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, ఏపీఎం, లేబర్ ఆఫీసర్, స్టేషన్ హౌస్ ఆఫీసర్ అంగన్వాడీ కార్యకర్తలు అందరి బాగస్వామ్యముతో బడిబాట లక్ష్యాలు సాదించాలని కొరారు.ప్రతిరోజు ఉదయం 7 నుంచి 11 గంటల వరకు, జూన్ 11 వరకు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించాలని అదేవిధంగా జూన్ 13 నుంచి 19 వరకు ఉదయం 7గంటల నుంచి 9 గంటల వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం పాఠశాలను యధావిధిగా నడపాలని కోరారు.3న గ్రామ సమాఖ్య సంఘ సభ్యులతో సమావేశమై కార్యక్రమాల అమలు తీరును పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సమీక్షించాలని సూచించారు. 4న ఇంటింటి సర్వే చేపట్టి విలేజ్ రిజిస్టర్ పిల్లల వివరాలను నమోదు చేయాలని తెలిపారు.5 నుండి 10వరకు ప్రత్యేకంగా రూపొందించిన ప్రచార కార్యక్రమాల్లో భాగంగా ర్యాలీలు, ఇంటింటి సందర్శన ప్రభుత్వ పథంలో కల్పిస్తున్న విద్యా బోధన సౌకర్యాలను వివరించాలని తెలిపారు. కరపత్రాలను ముద్రించాలని తెలిపారు. తల్లిదండ్రు లతో, పోషకులతో మాట్లాడి బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలని ,డ్రాప్ అవుట్లు కాకుండా చూడాలని తెలిపారు.11వ తేదీన ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి బడిబాట ఫలితాలపై సమీక్షించాలని తెలిపారు.

12వ తేదీన పాఠశాల సంసిద్ధత దినా న్ని ఘనంగా నిర్వహించాలని తెలిపారు అమ్మ ఆదర్శక పాఠశాల కమిటీ పనుల ప్రారంభోత్సవాలు చేయాలని తెలిపారు .విద్యా ర్థులకు యూనిఫాములు, ఉచిత పాఠ్యపుస్తకాలు ,నోట్ బుకులు పంచాలని తెలిపారు.13న ఫౌండేషన్ లిటరసి రోజు సందర్భంగా పాట ఆడియో ప్రదర్శించాలని తెలిపారు. క్విజ్,అటల పోటీలు నిర్వహించాలని కోరారు. 14న ప్రాథమిక విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసాన్ని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని పేర్కొన్నారు.హైస్కూల్ విద్యార్థులకు బాలసభ నిర్వహించాలని పేర్కొన్నారు. 15న సమగ్రత విద్యా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించి పాఠశా లల్లో చేర్చాలని పేర్కొన్నారు .18న తరగతిగదిలో డి డిజిటలైజేషన్‌పై అవగాహన చెట్ల పెంపక దినోత్సవం నిర్వహించాలని తెలిపారు .19న క్రీడా దినోత్సవం నిర్వహించి వివిధ పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రదానం చేయాలని కోరారు.బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పాఠశాల ప్రధానోపాధ్యాయాలతో పాటు ప్రతి ఉపాధ్యాయులు పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ కటకం మధుకర్ మరియు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు .

# ధరణి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తాం....



**మంథని మే 31( నినాదం న్యూస్):** ధరణి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని మంథని ఆర్డీవో హనుమ నాయక్ అన్నారు. శుక్రవారం మండలం లోని తహశీల్దార్ కార్యాలయం ను ఆకస్మిక తనిఖీ చేసి ధరణి పై సమీక్ష నిర్వహించినారు. ఇప్పటి వరకు మండలంలో 32 దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించినట్టు తహసీల్దార్ సుమన్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ధరణి నందు చేసిన మార్పులలో భాగంగా ఆర్డీవో అనుసందానం చేసిన వివిధ మాడ్యుల్ ల దరఖాస్తులను పరిశీలించారు. కుల,నివాస, ఆదాయ దృవీకరణ పత్రాలు ఎప్పటికప్పుడు జారీ చేయాలనీ, అక్రమ మైనింగ్ పై నిఘా పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమం లో తహశీల్దార్ సుమన్, సిబ్బంది భవానీ ప్రసాద్, శ్రీధర్, మదన్ మోహన్ తో పాటు తదితరులు ఉన్నారు.

# మరో మూడు రోజులే..

- 4న పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు..
- గెలుపుపై మళ్లీ చర్చలు

**పెద్దపల్లి ప్రతినిధి, మే 31(నినాదం న్యూస్):**పార్లమెంట్ ఎన్నికల ఫలితాల వెల్లడికి సమయం దగ్గర పడుతోంది. మరో మూడు రోజులే మిగిలి ఉండడంతో ప్రధాన పార్టీ నాయకులు ఫలితాల కోసం ఆసక్తి ఎదురు చూస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ మే 13న ముగిసింది. అభ్యర్థుల భవితవ్యం ఈవీఎంలలో నిక్షిప్తమయి ఉండగా ఫలితాల కోసం 21 రోజులు నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది. పోలింగ్ ముగి శాక ఎక్కడ అనుకూలం, ఎక్కడ ప్రతికూలం అంటూ ప్రధాన పార్టీలు లెక్కలు వేసుకున్నాయి. ఎన్నికల ప్రచారంలో ప్రధాన పార్టీలు అభ్యర్థులతో పాటు నాయకులు, కార్యకర్తలు 15-20 రోజులపాటు ప్రచారంలో మునిగితేలగా ఫలితాల వెల్లడికి 21 రోజుల సమయం దొరకడంతో ప్రచార బడలిక నుంచి ఉప శమనం పొందారు. ఇక ఫలితాల మరో మూడు రోజులే గడువు ఉండడంతో గెలుపు ఎవరిని వరిస్తుందనే అంచనాల్లో ప్రధాన పార్టీలు మళ్లీ చర్చించుకుంటున్నాయి. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో ఉన్న 7 అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో మొత్తం 15,96, 430 మంది ఓటర్లు ఉండగా, 10,83, 453 మంది(67.87 శాతం)తమ ఓటుహక్కు వినియోగించు కున్నా రు.పెద్దపల్లి పోరులో 42మంది అభ్యర్థులు నిలిచినా ప్రధాన పోటీ కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థుల మధ్య నెలకొన్నది. గెలుపుపై ప్రధాన పార్టీల నాయకులు ఎవరికీ వారే ధీమా వ్యక్తం చేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు వచ్చిన మెజారిటీని పరిగణలోకి తీసుకుని విజయం తమదేనని ఆపార్టీ నాయకులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

# బోధిధర్మ ఆయుర్వేద వైద్య పీఠంలో నిత్య అగ్నిహోత్రం ప్రారంభం



**మిర్యాలగూడ, మే 31,(నినాదం న్యూస్):** మిర్యాలగూడ పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని కాంక్షిస్తూ బోధిధర్మ ఆయుర్వేద వైద్యపీఠంలో పండిట్ శ్రీనివాస్ గురూజీ ఆధ్వర్యంలో నిత్య అగ్నిహోత్ర హోమ గుండాన్ని శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా పండిట్ శ్రీనివాస్ గురూజీ మాట్లాడుతూ పూర్వకాలంలో గ్రామా లకు గ్రామాలు విషతుల్యాలతో నిండి గ్రామ ప్రజలందరూ జబ్బునపడే వారని, ఆనాటి సిద్ధ వైద్యులు గ్రామ మధ్యలో హోమగుండం నిర్మించి వనమూలికలతో అగ్నిహోత్రం రగిలించే వారని వాటిని నుండి వెలువడే వాయువులు విషతుల్యమైన వాయువులను నిర్మూలించేవని గ్రామంలో ప్రజలు సంపూర్ణ ఆరోగ్యవం తులు గా మారేవారని తెలిపారు.మిర్యాలగూడ పట్టణంలో కూడా పరిశ్రమలు, వాహనాల నుండి వెలువడే కాలుష్యం వలన ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని అన్నారు. పట్టణ ప్రజలను సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దే ఆకాం క్షతో ప్రాచీన గ్రంథాలను అనుసరించి 108 ఆవు పిడకలు, స్వచ్ఛమైన ఆవు నెయ్యితో నిత్య అగ్నిహోత్రాన్ని ప్రారంభిం చామని అన్నారు. లోక కళ్యాణార్థం చేపట్టిన ఈ యజ్ఞక్రతువును ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు చేగొండి మురళి యాదవ్ పాల్గొని మాట్లాడుతూ సామాజిక సేవాదృక్పథంతో పండిట్ శ్రీనివాస్ గురూజీ చేపట్టిన ఈ యజ్ఞక్రతువు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాధవి,శ్రీజ, రాము, లింగ, విజయ్, మనోజ్, వాణి, రవి, జయ, కోటేశ్వరి, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో పొగ తాగుట నిషేధం




**కరీంనగర్, మే 31(నినాదం న్యూస్):** ప్రపంచ పొగాకు, పొగాకు ఉత్పత్తుల వినియోగ వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో డాక్టర్. జి.సుజాత జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కరీంనగర్ అవగాహన ర్యాలీ జెండా ఊపి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నుండి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మనదేశంలో పొగాకు ఉత్పత్తులైన సిగరెట్, పాన్ మసాలా, జర్దా, గుట్కా, తంబాకు, కర్ర మొదలగు వాటి వలన రోజుకు 3500 చనిపోతున్నారని పొగాకు ఉత్పత్తుల వలన అసంక్రమిక వ్యాధులైన క్యాన్సర్, రక్తపోటు, ఊపిరితిత్తుల వ్యాధులు, కార్డియో మస్కులర్ వ్యాధులు, డయాబెటిక్ వంటి దీర్ఘకాలిక రోగాలకు 60 శాతం మరణాలు సంభవిస్తున్నాయి.మన రాష్ట్రంలో పొగాకు ఉత్పత్తుల ఉత్పత్తి అమ్మకం నిషేధ చట్టం కోప్టా యాక్ట్ 2003 ప్రకారం బహిరంగ ప్రదేశాల లో పొగ తాగుట నేరమని 18 సంవత్సరాల లోపు పిల్లలకు పొగాకు ఉత్పత్తుల అమ్మకం నిషేధమని తెలిపారు మన కరీంనగర్ జిల్లాలో పొగాకు ఉత్పత్తుల వినియోగం వలనవచ్చే వ్యాధుల గురించి అవగాహన కార్యక్రమాలు 128 విద్యా సంస్థల యందు 148 గ్రామాల యందు నిర్వహించడంతోపాటు, రైల్వే స్టేషన్ బస్టాండ్, పాఠశాల నందు పొగాకు వ్యతిరేక హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశామన్నారు.ఈ అవగాహన ర్యాలీలో డాక్టర్. కే.వి. రవీందర్ రెడ్డి జిల్లా టీ. బి అధికారి, డాక్టర్ సనా జవేరియా పి.ఓ.ఎం. సిహెచ్,డాక్టర్ శిల్ప ఫ్లోరోసిస్ కన్సల్టెంట్ ఆర్.ఎల్. కాంతారావు ఎస్.ఓ, సిహెచ్ రంగారెడ్డి,డెమో. డిపిసి కోఆర్డినేటర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. డాక్టర్ సుజాత జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కరీంనగర్ తెలియజేశారు.

# మున్సిపాలిటీలో అంతర్గత ఫిర్యాదుల కమిటీ అధ్యక్షురాలిగా కళ్యాణి
### మున్సిపల్ కమిషనర్ యూసుఫ్



**మిర్యాలగూడ, మే 31:(నినాదం న్యూస్)** రాష్ట్ర మున్సిపల్ పరిపాలన కమిషనర్ అండ్ డైరెక్టర్ డి . దివ్య ఆదేశాలమేరకు మున్సిపల్ కార్యాలయంలో మహిళల వేధింపుల నివారణకు అంతర్గత ఫిర్యాదుల కమిటీని ఏర్పాటు చేశామని స్థానిక మున్సిపల్ కమిషనర్ ఎండి.యూసుఫ్ తెలిపారు. శుక్రవారం కమిటీకి నియామక పత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 29న ఈ మేరకు సిఎండీఏ జారి చేసిన ఉత్తర్వు ప్రకారం కార్యాలయంలో పని చేస్తున్న సీనియర్ మహిళా ఉద్యోగి రెవెన్యూ ఆఫీసర్ టీ.కళ్యాణి అధ్యక్షతన, సామాజిక కార్యకలాపాల్లో అనుభవమున్న ఇద్దరు వార్డు ఆఫీసర్లు వై.రాధా, పి.సరిత మహిళలను, మహిళల కోసం పని చేసే ప్రభుత్వేతర స్వచ్ఛంధ సంస్థల నుండి పులి పద్మావతి ను కమిటీలో నియమించామని పేర్కొన్నారు. ఈ మేరకు మిర్యాలగూడ మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన కమిటీ పని చేసే ప్రాంతంలోనే మహిళా ఉద్యోగులపై లైంగిక, ఇతర వేధింపులకు పాల్పడిన వారిపై ఫిర్యాదుల నమోదు చేసి యాక్ట్ 2013 ప్రకారం పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అకౌంటెంట్ డి. కళ్యాణి ఉన్నారు.

# యాదగిరి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



**కేసముద్రం మే 31 ( నినాదం న్యూస్):** కోమటి పల్లి గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చిర్రగాని యాకమూర్తి తండ్రి చిర్రగాని యాదగిరి ఇటీవలే మృతి చెందిగా శుక్రవారం మానుకోట మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ యాదిగిరి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మాజీ ఎమ్మెల్యే వెంట కేసముద్రం మండల జడ్పిటిసి శ్రీనాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్, మాజీ సర్పంచ్ నీలం యాకయ్య, బీఅర్ఎస్ నాయకులు, గ్రామ పార్టీ నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దళారీ దొంగల భూముల్ని

# బాధితులకు పంచుతాం

- ఆర్ఎఫ్‌సిఎల్ బాధితులకు అండగా నిలుస్తాం
- దళారుల భూములను పంచుతాం
- ఎమ్మెల్యే ముక్కాన్ సింగ్ సహకరించాలి
- దళిత హక్కుల పోరాట సమితి






**గోదావరి ఖని మే 31 (నినాదం):** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని ఆర్ఎఫ్ సిఎల్ (రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్) కర్మాగారంలో ఉద్యోగాల కోసం నిరుద్యోగులైన యువకుల నుంచి ఉద్యోగాలు ఇప్పిస్తామని పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేసి భారీ కుంభకోణానికి తెర లేపింది మాజీ ఎమ్మెల్యే తన అనుచరులేనని, నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడారని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి కందుకూరి రాజారత్నం, రాష్ట్ర సమితి సభ్యులు మద్దెల దినేష్, నగర కార్యదర్శి ఎర్రల రాజయ్య లు ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగుల్లో అలజడి మొదలై, ఆత్మహత్యలు చేసుకునే స్థాయికి సమస్య వెళ్లిందని వారు పేర్కొన్నారు. దాదాపు ఏడాది క్రితం ఆర్ఎఫ్సీఎల్ బాధితుల్లో ముగ్గురు ఆత్మహత్యకు పాల్పడగా, అందులో హరీష్ అనే యువకుడు మృత్యువాత పడడం బాధాకరమని, ఉద్యోగాలు కావాలని ఆర్ఎఫ్సీఎల్ ఈ ప్రాంతంలో ప్రారంభం కావడంతో ఉద్యోగాల పేరుతో కొంత మంది అప్పుడున్న ప్రభుత్వంలో అధికారపార్టీ పేరు చెప్పుకొని బ్రోకర్లు, దళారులు మాజి ఎమ్మెల్యే అండ చూసుకొని విచ్చల విడిగా వసూళ్లకు పాల్పడ్డారని వారు ఆరోపించారు. అఖిల పక్ష రాజకీయ కమిటీ ప్రకటించిన ప్రకారమే దాదాపు 73 మంది బ్రోకర్లు, పైరవీకారులు కలిసి సుమారు 700 మంది నుంచి డబ్బులు వసూలు చేసారని , ఇందులో కొంత మందికి డబ్బులు చెల్లించినట్లు కూడా అఖిల పక్ష రాజకీయ కమిటీ ప్రకటించిందని, ఎంత మందికి ఇచ్చారు, ఎంత ఇచ్చారు? ఎందుకు 40% ఇవ్వడం, వంద శాతం ఎందుకు ఇవ్వలేదని వారు ప్రశ్నించారు. ఆర్ఎఫ్సిఎల్ ఉద్యోగాల కుంభ కోణంలో బాధితుల నుంచి వసూలు చేసిన పైరవీకారులందర్నీ స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ చొరువ తీసుకొని బాధితులకు అండగా నిలవాలని వారన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో, రాష్ట్రంలో అతి పెద్ద ఉద్యోగాల మాఫియా కుంభ కోణంగా భారిగా ప్రచారం జరిగిందని వారు తెలిపారు. బాధితులేమో ఉద్యగాల కోసం ఇండ్లు, భూములు, నగలు అమ్మి దళారుల చేతుల్లో పెడితే ఉద్యోగాలు ఇవ్వకుండా అట్టి డబ్బులతో భూములు, జాగలు కొని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ విలాసవంతంగా జీవిస్తున్నారని వారు ఆరోపించారు. బాధితులేమో వారి కుటుంబాలతో రోడ్డున పడ్డారని, ఇంకొందరేమో దళారుల మూలంగా ఆత్మ హత్యలకు పాల్పడ్డారని వారు అవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగాలు వస్తాయని కష్టపడి రూపాయి రూపాయి దాచుకొని ఉన్నవి అమ్ముకొని తాకట్టు పెట్టి అర్ఎఫ్సిఎల్ ఉద్యోగ మాఫియా వాళ్ళ చేతుల్లో డబ్బులు పెడితే వాళ్లేమో ఎకరాలకు ఎకరాలు భూములు, బిల్డింగ్లు కొని విలాసవంతమైన భవనాలు కట్టుకొని దర్జాగా ఉంటున్నారని, బాధితుల డబ్బులతో గోదావరి నది తీరాన దాదాపు 18 ఎకరాల భూమిని కొనుగోలు చేసి చదును చేసి, దానిని 15 కోట్లకు అమ్ముకునే ప్రయత్నం చేస్తున్నారని వారు ఆరోపించారు. అర్ఎఫ్సిఎల్ బాధితులకు గోదావరి నదీతీరాన ఉన్న దళారుల భూమిలో త్వరలో భూ పోరాటం చేసి అర్ఎఫ్సిఎల్ బాధితులకు, అర్హులైన నిరుపేదలకు కోసం దళిత హక్కుల పోరాట సమితి పక్షాన భూములు పంచుతామని వారు హెచ్చరించారు. ఆర్ఎఫ్సిఎల్ బాధితులకు డిహెచ్పిఎస్ అండగా ఉంటుందని వారు పేర్కొన్నారు. ఇట్టి విషయం లో స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ భాదితుల పక్షాన ఉండి వారికి న్యాయం చేయాలని వారు కోరారు.

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా విశిష్ట సేవలు అందించిన డాక్టర్ కొండలరావు అభినందనీయులు

### జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన

**నల్గొండ బ్యూరో, మే 31(నినాదం న్యూస్)** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా విశిష్ట సేవలు అందించి అందరి మన్నలను పొందిన డాక్టర్ కొండలరావు అభినందనీయులని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన అన్నారు.నల్గొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా సేవలందించి శుక్రవారం పదవి విరమ ణ పొందిన సందర్భంగా స్థానిక ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన డాక్టర్ కొండలరావు పదవి విరమణ సన్మాన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై డాక్టర్ కొండలరావును శాలువా,పుష్ప గుచ్ఛం, జ్ఞాపికలతో సన్మానిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్ కొండలరావు సేవలు మరువలేనివని అన్నారు. ఉద్యోగ పదవీ విరమణ అనంతరం కొండలరావు దంపతులు సంతోషంగా జీవితం గడపాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా అధికారులు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది హాజరై పదవి విరమణ పొందిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొండలరావు ను శాలువాలు, పూలమాలలు, బొకేలతో ఘనంగా సన్మానించారు. .



# ప్రత్యేక కక్ష... ఒక్కడికే శిక్ష

## సబ్ రిజిస్టర్ రాజేష్ తప్పేంటి?



**హన్మకొండ ప్రతినిధి మే 31(నినాదం):** వరంగల్ పోర్ట్ ఇన్చార్జి రిజిస్టర్‌గా పనిచేసిన రాజేష్ చేసిన తప్పేమిటని సర్వత్ర సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఇన్చార్జి సబ్ రిజిస్టర్ రాజేష్ చేసినటు వంటి విధంగానే జిల్లాలో ఉండబడిన అందరు సబ్ రిజిస్టర్లు చేసినప్పటికీ ఒక రాజేష్ కే శిక్ష ఎందుకన్న అనుమానాలు అనుమానాలు జోరుగా విన్పిస్తున్నాయి. రాజేష్ పై అధికారులకు ఎందుకు ఈ కక్ష అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.రాజేష్ కంటే ముందు అక్కడ పనిచేసిన సబ్ రిజిస్టర్ అదే గ్రామంలో గల అదే భూమిలో కొన్నింటిని రిజిస్ట్రేషన్ చేశాడని అందుకు ఆయనపై తీసుకున్న చర్యలు ఏమిటని ప్రజలు నిలదీస్తున్నారు. జిల్లాలో ఉన్న అందరూ రాజేష్ మాదిరిగానే రిజిస్ట్రేషన్ చేసినట్లుగా కొంతమంది చెప్తుండగా, రాజేష్ ఒక్కడికే ఈ రకమైన శిక్ష ఎందుకు విధించారని ప్రజల్లో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎంతో మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు,రైతులు కొందరి దగ్గర భూములను కొనుగోలు చేసి వ్యవసాయ భూములను వాణిజ్య భూములుగా మార్చుకొని రిజిస్ట్రేషన్ చేసుకుంటున్న విషయం తెలిసిందే. ఐతే జిల్లాలో ఉన్న కొందరు సబ్ రిజిస్టర్ లపై ప్రేమను చూపించి రాజేష్ పైనే అధికారులు ఎందుకు కఠినంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. జిల్లాలో రోజువారిగా రిజిస్టర్ అవుతున్న రిజిస్ట్రేషన్లలో సగం కంటే ఎక్కువగా ఇలాంటివే ఉన్నాయని ప్రచారం సాగుతుంది. ఈ తరహాలో రిజిస్ట్రేషన్ లు జరువుతున్నాయని అధికారులకు తెలిసినా ఎందుకు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. జిల్లాలో వేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణాలలో ఇలాంటి వ్యవహారాలు ఎక్కువగా జరుగుతున్నాయన్న ప్రచారం జరుగుతుంది. వరంగల్ తో పాటుగా నర్సంపేట, జనగామ, మహబూబాద్, ములుగు, భూపాలపల్లి పట్టణాలలో ఇలాంటి రిజిస్ట్రేషన్లు జరుగుతున్నట్లు ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. వీరిపై జిల్లా అధికారుల నిఘా, పర్యవేక్షణ లేకపోవడం వల్ల సబ్ రిజిస్ట్రార్లు ఆడింది ఆట పాడింది పాట అన్నచందంగా తయారైందని విమర్శలు ఉన్నాయి. ప్రతి రెండు మూడు నెలలకు ఓసారి జిల్లా కేంద్రంలో ఉండబడిన అధికారులు ఆయా సబ్ రిజిస్ట్రార్లను పరిశీలించి తనిఖీలు చేసి చర్యలు తీసుకోవడంలో అలసత్వాన్ని ప్రదర్శించడం వల్లనే ఇలాంటి తప్పిదాలు జరుగుతున్నట్లుగా జోరుగా ప్రచారం సాగుతుంది. రియల్ ఎస్టేట్ వ్యాపారులు తమ లాభాలను ఆశించి సంబంధిత వ్యవసాయ భూములను తక్కువ ధరలకు కొని వాణిజ్య భూములుగా మార్చుకొని ఎక్కువ ధరలకు అమ్ముకోవడం వల్ల సామాన్యులు ఆ భూములను కొనలేకపోతున్నారన్న విమర్శలు నెలకొన్నాయి. ఈ క్రమంలో ఎల్ఆర్ఎస్, లేఅవుట్ చేయబడిన ఫ్లాట్లలో సగటు సామాన్యుడు ఆ భూములను కొనే పరిస్థితి లేకుండా పోతుందన్న అనుమానాలు ఉన్నాయి. దానివల్ల జిల్లాలో ఉండబడిన సామాన్యులు కనీసం ఇంటిని కొనుగోలు చేసే శక్తి లేకుండా పోతున్నారని వాపోతున్నారు. కొందరు స్థానికంగా ఉన్న తాసిల్దార్లతో కుమ్మక్కై రిజిస్టర్ల వద్ద ఇంటి స్థలాలుగా మార్చుకొని రిజిస్ట్రేషన్ చేయిస్తున్నారని ప్రజలు భావిస్తున్నారు. ఇలాంటి వాటిపై చర్యలు తీసుకోకుండా అధికారులు కొందరిపై కక్ష కట్టటం ఏమిటని అంటున్నారు. **ఆ సర్కులర్లో ఏముంది...** గత నాలుగు సంవత్సరాల క్రితం అప్పటి ప్రభుత్వం స్టాంప్స్ రిజిస్ట్రేషన్ శాఖ కమిషనర్ పంపిన సర్కులర్‌లో ఏముంది. ఆ సర్కులర్‌లో ఉన్నావాటికి విరుద్ధంగా సబ్ రిజిస్ట్రార్‌లు వ్యహారాలు నడుపుతున్న పై అధికారులు ఎందుకు ముందుకు రాలేదు. ఆ ఆదేశాల వల్ల ఎవరికి లాభం జరుగుతుందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వ్యవసాయ భూమి ఇంటి స్థలంగా మారిన తర్వాత అట్టి భూమిని ఆ వ్యక్తి అమ్ముకుంటే ప్రభుత్వానికి, రిజిస్ట్రేషన్ శాఖకు వచ్చే నష్టం ఏమిటన్న ప్రశ్నలను స్థానికులు అడుగుతున్నారు. జిల్లాలో కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు, రైతులు తమ భూములను నిరుపేదలకు అందాలన్న ఉద్దేశంతో ముందుకు వస్తే జీఓలతో, సర్కిలర్లతో వారికి భూమి దక్కకుండా చేస్తున్నారని ప్రజలు ఘాటుగా విమర్శిస్తున్నారు. అప్పటి తెలంగాణ ప్రభుత్వం రిజిస్ట్రేషన్ల శాఖ 2019, 2020లో సర్కులర్ ను జారీ చేసింది. ఆ సర్కులర్ ఆధారంగా జిల్లాలో ఉండబడిన వాణిజ్య భూములను ఇంటి స్థలాలుగా రిజిస్ట్రేషన్ చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి నష్టం జరగకుండా చూస్తున్నారని అంటున్నారు. అలాంటి సమయంలో సంబంధిత శాఖకు చెందిన జిల్లా స్థాయి అధికారులు సబ్ రిజిస్టర్ల మెడపై కత్తి పెట్టడం ఏమిటని నిలదీస్తున్నారు. ఈ క్రమంలో జిల్లాలో ఉండబడిన సబ్ రిజిస్టర్లు చేస్తున్న నిర్వాకాలను దృష్టిలో ఉంచుకొని చర్యలు తీసుకోవాలన్న సూచనపై స్థాయి అధికారులకు ప్రజలు సూచిస్తున్నారు.

## అధికారిక చిహ్నం నుంచి చార్మినార్ తొలగింపై పునరాలోచించాలి

### ఎస్ ఎం గౌసన్ మాజీ ఉపసర్పంచ్

**కోడంగల్ మే 31 నినాదం న్యూస్:**తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర చిహ్నాలు మార్చడానికి తీసుకున్న నిర్ణయంలో ఛార్మినార్ ను తొలగించడం సరికాదని కోడంగల్ మాజీ ఉపసర్పంచ్ ఎస్ ఎం గౌసన్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈవిషయం పై తెలంగాణ ప్రభుత్వం పునరాలోచించాలి సూచించారు. అధికారిక లోగో నుంచి ఛార్మినార్ ను తొలగించడం పట్ల తెలంగాణ ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని ఆయన అన్నారు.ప్రభుత్వ రాజముద్ర (అధికారిక లోగో)లో షాహీదాన్ తెలంగాణ తోపాటు ఛార్మినార్‌ను ఉంచాలని ఆయన డిమాండ్ చేశారు.

## నిర్లక్ష్యం... వేళ్లూనుకుంది




ఈ చిత్రంలో కనిపించేది మంథని పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం. ఇక్కడ పనిచేసే అధికారులు, సిబ్బంది. నిర్లక్ష్యానికి భవనంపై పెరుగుతున్న రావి చెట్టు నిదర్శనంగా నిలుస్తుంది. కోట్లు వెచ్చించి నిర్మించిన భవనం పై చెట్టు ఇలా పెరుగుతూపోతే మరికొంత కాలానికి గోడ దెబ్బ తినడం ఖాయం. ఇప్పటికైనా అధికారులు అలసత్వం వీడుతారో చూడాలి మరి.



కొట్టె రవీందర్, పెద్దపల్లి ప్రతినిధి, నినాదం న్యూస్

## తమిళంలో బిజీగా నటి కీర్తి సురేశ్



సౌత్ ఇండియా స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్ గురించి ప్రత్యేకంగా సినీ ప్రేమికులకు పరిచయం చేయాల్సిన అవసరం లేదు. నేను శైలజతో తెలుగు ఇండస్ట్రీలోకికి ఎంట్రీ ఇచ్చి అనతికాలం లోనే స్టార్ హీరోయిన్‌గా పేరు తెచ్చుకుంది. ఇక గత ఏడాది దసరా సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న ఈ భామ ప్రస్తుతం తెలుగు సినిమాలకు బ్రేక్ ఇచ్చేసి వరుసగా తమిళంతో పాటు బాలీవుడ్ సినిమాలు చేస్తుంది. ఇప్పటికే హిందీ నటుడు వరుణ్ ధావన్‌తో ఒక సినిమా చేస్తున్న ఈ భామ తాజాగా 'రఘు తాతా' అంటూ ప్రేక్షకుల ముందుకు వస్తుంది. ఈ సినిమాకు సుమన్‌కుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీ నుంచి రీసెంట్‌గా టీజర్ విడుదల చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇదిలావుంటే తాజాగా మూవీ విడుదల తేదీని అనౌన్స్ చేశారు మేకర్స్. ఈ సినిమాను స్వాతంత్య్ర దినోత్సవం కానుకగా ఆగష్టు 15న విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. అయితే అదే రోజు తెలుగులో అల్లు అర్జున్ పుష్ప విడుదల కానుంది. దీంతో ఆగష్ట్ 15న రెండు పెద్ద సినిమాలు పోటీ పడనున్నట్లు తెలుస్తుంది. ఇక రఘు తాతా టీజర్ చూస్తే.. నేషనల్ క్యాడెట్ కార్ప్స్‌లో క్యాడెట్ శిక్షణ పొందుతున్న కీర్తి సురేష్ పాత్రతో టీజర్ ప్రారంభమవుతుంది. అయితే ఔలఅ మాస్టర్ హిందీలో శిక్షణ ఇస్తుండగా.. నాకు హిందీ రాదు తమి ళంలో చెప్పండి సార్ అంటూ కీర్తి సురేష్ చెబుతుంది. దీంతో ఈ చిత్రం తమిళ ప్రజలపై హిందీని రుద్దడం చుట్టూ తిరుగుతున్నట్లు తెలుస్తుంది. ఒక సన్నివేశంలో హిందీ పరీక్ష రాస్తేనే ఉద్యోగంలో ప్రమోషన్ వస్తుంది అంటే దానిని కీర్తి సురేష్ తిరస్కరించడం చూడవచ్చు. 'సలార్' తో సక్సెస్ అందుకున్న హోంబలే ఫిల్మ్స్ బ్యానర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా.. ఎంఎస్ భాస్కర్, రవీంద్ర విజయ్, దేవదర్శిని, రాజీవ్ తదితరులు ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. షాన్ రోల్డన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నాడు.

## పవన్ కాల్‌షీట్ల కోసం ఎదురుచూపు

### హరిహరవీరమల్లు షూటింగ్ పూర్తికి కసరత్తు




టాలీవుడ్ స్టార్ యాక్టర్ పవన్ కల్యాణ్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలు లైన్‌లో పెట్టాడని తెలిసిందే. పవన్ కల్యాణ్ టైటిల్ రోల్ పోషిస్తున్న సినిమాల్లో ఒకటి హరిహర వీరమల్లు . పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి క్రిష్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇస్మార్ట్ బ్యూటీ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. కాగా ఈ చిత్రం బ్లాక్ బస్టర్ హిట్ పక్కా అని ఇప్పటికే నిర్మాత ఏఎం రత్నం చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇటీవలే ఏపీ ఎన్నికల షెడ్యూల్ ముగియడంతో పవన్ కల్యాణ్ ఎప్పుడెప్పుడు షూటింగ్ అప్‌డేట్ ఇస్తాడా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు అభిమానులు. వారి కోసం నెట్టింట ఇంట్రెస్టింగ్ న్యూస్ హల్ చల్ చేస్తోంది. తాజా టాక్ ప్రకారం ఈ మూవీ షూటింగ్‌ను జూన్ 15 నుంచి షురూ చేయాలని ప్లాన్ చేస్తున్నారు. పవన్ కల్యాణ్ షూటింగ్ మొదలైన వారం తర్వాత చిత్రీకరణలో పాల్గొనబోతున్నాడని సమాచారం. ఈ సినిమాను సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో రిలీజ్ చేసేందుకు రెడీ అవుతున్నారు మేకర్స్. ఈ చిత్రంలో బాలీవుడ్ యాక్టర్లు అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి ఈ మూవీకి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఇప్పటికే లాంఛ్ చేసిన హరిహరవీరమల్లు పోస్టర్లు, గ్లింప్స్ వీడియోలు సినిమాపై అంచనాలు అమాంతం పెంచుతున్నాయి. ఈ మూవీ రెండు పార్టులుగా రానుండగా.. ఏఎం రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఏ దయాకర్ రావు నిర్మిస్తున్నారు. కొన్ని రోజుల క్రితం హరిహరవీరమల్లు అండ్ టీంపై వచ్చే హై ఆక్టేన్ యాక్షన్ సీన్లను ఇప్పటికే రామోజీఫిలింసిటీలో చిత్రీకరించారు. పవన్ కల్యాణ్ మరోవైపు ఓజీ, ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాల్లో కూడా నటిస్తున్నాడు.

నినాదం సినిమా

## కోట కోచింగ్‌లపై మరో సీరిస్




ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్ వేదికగా వచ్చిన వెబ్ సిరీస్‌లలో ప్రేక్షకుల మనసు గెలుచుకున్న సిరీస్ 'కోట ఫ్యాక్టరీ'. ఉన్నత చదువులు, ఉద్యోగాల కోచింగ్‌కు ప్రసిద్ధిగాంచిన రాజస్థాన్ కోటాలో ఉన్న విద్యార్థుల జీవితాల ఆధారంగా వచ్చిన ఈ వెబ్ సిరీస్ విడుదలైన నాటి నుంచే మంచి టాక్ తెచ్చుకుంది. ఇప్పటికే ఈ సిరీస్ నుంచి రెండు సీజన్‌లు విడుదల కాగా తాజాగా మూడో సీజన్ అనౌన్స్‌మెంట్ ఇచ్చింది నెట్‌ఫ్లిక్స్. 'కోట ఫ్యాక్టరీ' 3వ సీజన్ 20 జూన్ నుంచి స్ట్రీమింగ్ కానున్నట్లు వెల్లడించింది. ఇక పంచాయత్ వెబ్ సిరీస్ ఫేమ్ జితేంద్ర కుమార్ ఇందులో టీచర్‌గా నటించగా.. వైభవ్(మయూర్ మోర్) లీడ్ రోల్‌లో నటించాడు. ఐఐటీలో సీటు కోసం కోటా లో వైభవ్(మయూర్ మోర్) పడిన ఇబ్బందులను ఆధారంగా ఈ వెబ్ సిరీస్ వచ్చింది. సౌరభ్ కన్నా రూపొందించిన ఈ వెబ్ సిరీస్‌కు రాఘవ్ సుబ్బు దర్శకత్వం వహించారు. అహ్సాస్ చన్నా, మయూర్ మోర్, రేవతి పి÷-లళై తదితరులు ఇందులో కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# కథాకథనం లోపించిన ..గ్యాంగ్ ఆఫ్ గోదావరి



కొన్ని నెలలుగా మూతపడిన థియేటర్ల తలుపులు మళ్లీ తెరచుకునేలా ఈ వారం మూడు సినిమాలు ప్రేక్షకుల ముందుకొచ్చాయి. అందులో గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి ఒకటి. ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నుంచి రావడం... విష్వక్‌సేన్ కథానాయకుడిగా నటించిన సినిమా కావడంతో విడుదలకి ముందే సినిమా ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించింది. రచయిత కృష్ణచైతన్య దర్శకత్వం వహించడంతోపాటు... ప్రచార చిత్రాలూ ప్రేక్షకుల్ని ప్రత్యేకంగా ఆకర్షించాయి. ఎదగడం మన హక్కు అని నమ్మిన ఓ యువకుడు లంకల రత్నాకర్ (విష్వక్ సేన్). తండ్రి చెప్పిన ఆ మాటని చిన్నప్పుడే బాగా ఒంటబట్టించుకుంటాడు. తనలోని మనిషిని పక్కనపెట్టి, ఎదుటివాళ్లని వాడుకోవడమే పనిగా పెట్టుకుంటాడు. చిన్నచిన్న దొంగతనాలు చేసే రత్నాకర్ ... స్థానిక ఎమ్మెల్యే దొరసామి (గోపరాజు రమణ)కి కుడిభుజంగా మారతాడు. దొరసామి, నానాజీల మధ్య నడుస్తున్న రాజకీయ వైరంలోకీ తలదూర్చుతాడు. ఆ రాజకీయం అతన్ని ఎక్కడిదాకా తీసుకెళ్లింది? అతను కోరుకున్నట్టు ఎదిగాడా, లేదా? లంకల్లోని పగ అతన్ని ఎలా వెంటాడింది? బుజ్జి(నేహాశెట్టి), రత్నమాల (అంజలి)లతో రత్నాకర్‌కు ఉన్న సంబంధం ఏమిటి? తదితర విషయాలు ..ఇందులో ఉన్నాయి. గోదావరి నేపథ్యంలో సినిమా అనగానే పచ్చటి పల్లెసీమలు, ప్రశాంతమైన వాతావరణమే గుర్తొస్తుంది. ఇప్పటివరకు మన సినిమాల్లో ఎక్కువగా చూపించింది అదే. కృష్ణచైతన్య మాత్రం కాస్త భిన్నంగా ఎరుపెక్కిన గోదావరిని ఈ సినిమాలో చూపించారు.

అక్కడి రాజకీయాలు, ఆధిపత్య పోరు, లంక గ్రామాల్లోని పగ, ప్రతీకారాలతో ఓ యువకుడి ప్రయాణాన్ని ముడిపెడుతూ కథని మలిచారు. అక్కడక్కడా రంగస్థలం ఛాయలు కనిపించే ఈ కథ పరిధి గోదావరి అంతా విస్తృతంగానే వుంటుంది. ప్రతీ పాత్రకీ దానిదైన ఓ ప్రయాణంతో స్క్రిప్ట్‌ని రాసుకున్నాడు దర్శకుడు. కానీ విష్వక్‌సేన్, అంజలి పాత్రలు మినహా మిగతా ఏ పాత్రలూ ప్రభావం చూపించవు. గాఢత, భావోద్వేగాలే ఇలాంటి కథలకు బలం. కానీ ఇందులో చాలా సన్నివేశాలు మరీ ఎక్కువ నాటకీయతతో సాగడం.. ప్రతినాయకుడి పాత్రల్లో బలం లేకపోవడం.. కథానాయిక నేహాశెట్టి పాత్ర కూడా పెద్దగా ప్రభావం చూపించేలా లేకపోవడంతో ఆశించిన భావోద్వేగాలు పండలేదు. రాజకీయ క్రీడలో భాగంగా కథానాయకుడు వేసే ఎత్తులు పైఎత్తులు చాలానే ఉంటాయి. వాటిని మరింత ఉత్కంఠభరితంగా తెరకెక్కిస్తే బాగుండేది. ఇంత గాఢమైన కథని, నేపథ్యాన్ని ఆవిష్కరిస్తున్నపుడు ప్రతినాయకుల్ని మరీ అంత బలహీనంగా చూపించడం కథకు ఏమాత్రం అతకలేదు. లంక గ్రామాల్లో కత్తి పట్టే సంప్రదాయంతో సన్నివేశాల్ని మొదలుపెట్టిన దర్శకుడు వేగంగానే కథా ప్రపంచంలోకి తీసుకెళ్లారు. కథానాయకుడిని మాస్‌గా ఆవిష్కరించిన తీరు, పోరాటాలు, అంజలి పాత్ర ప్రయాణం ప్రథమార్ధానికి ఆకర్షణగా నిలుస్తాయి.

కథానాయకుడి పాత్రలో మాస్ కోణం, అతని వ్యక్తిత్వం వరకూ సమస్యలేమీ లేకపోయినా... ఆ పాత్ర ఎదుగుదల చూపెట్టిన తీరే మరీ సినిమాటిక్‌గా అనిపిస్తుంది. ఓ ఎమ్మెల్యేని కిడ్నాప్ చేయడం, మరో ఎమ్మెల్యేని చంపి నదిలోకి విసిరేయడం వంటి సన్నివేశాలే అందుకు ఉదాహరణ. ద్వితీయార్థం సినిమాలో నదిలో సాగే ఓ సన్నివేశం బాగుంది. చివర్లో తండ్రీ, కూతుళ్ల బంధం నేపథ్యంలో భావోద్వేగాల్ని పండించే ప్రయత్నం చేసినా అదేమీ ప్రభావం చూపించలేదు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741